VISALAANDHRA, VIJAYAWADA PHONE : No 376

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

700751

25-12-60

ఉచితం
వ్యాపారస్తులకు మాత్రమే కానుకల [illegible]
క్యాలండరు & పస్తువులు
[illegible] కిలోజోన్ మరియు జైకటార్
[illegible] తయారుచేయువారు
వెస్టరన్ ఇండియా కెమికల్స్, బొంబాయి-2

విశాలాంధ్ర

స్థాపితము 1920 రెడ్డి అండ్ కో (రిజిష్టర్డ్) గోపాలపురం తూ.గో. జిల్లా
మావద్ద శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
మేహపాడ బాలి సవాయిమేహము [illegible]
గ్యారంటీ చికిత్స
కట్లాగు సలహా ఉచితము.

సంపుటి 10] విజయవాడ • 25 డిసెంబరు 1960 ఆదివారం • [సంచిక 268

సికింద్రాబాద్ బ్రాంచి 3560 కింగ్స్‌వే

నిరాయుధీకరణ సమస్య పరిష్కారానికై ఐరాస ప్రత్యేక సమావేశం

రాజ్యాధినేతలతో జరపాలని సోవియట్ రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో ప్రకటన

కాంగోలో ఐరాస వైఫల్యానికి హామర్‌షెల్డ్ అప్రతిష్ఠాకర పాత్ర కారణమని విమర్శ

మాస్కో, డిసెంబరు 22

నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించేందుకై రాజ్యాధిపతులు పాల్గొనే ప్రత్యేక ఐరాస సమావేశం జరగాలన్న సోవియట్ ప్రతిపాదనను విదేశాంగమంత్రి గ్రోమికో నేడు సుప్రీంసోవియట్ సమావేశంలో ప్రసంగిస్తూ పునరుద్ఘాటించారు. ఐరాస కార్యదర్శి హామర్‌షెల్ట్ అనుసరించిన అప్రతిష్ఠాకర విధానమే ప్రస్తుత కాంగో సంక్షోభానికి మూలమని కూడా గ్రోమికో నిశితంగా ఖండించారు.

కెన్నెడీ పదవీ స్వీకారం చేసిన వెంటనే అమెరికా, సోవియట్ దేశాల మధ్య సంబంధాలను రూజ్‌వెల్ట్ కాలంలోవలె అభివృద్ధి చేయడానికి సోవియట్ సిద్ధంగా ఉందనీ, ఈ ప్రకటన చేయడానికి అధికారికంగా తనకు అనుమతి యివ్వబడిందని గ్రోమికో కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు.

విదేశాంగ వ్యవహారాలపై సుప్రీం సోవియట్‌లో దీర్ఘోపన్యాసమిస్తూ వివిధ రాజ్యాధిపతులతో ఐరాస ప్రత్యేక సమావేశం జరపడం నిరాయుధీకరణకు చాలా ప్రయోజనకరమని సోవియట్ ప్రభుత్వం [illegible] రారు.

యుద్ధాన్ని శాశ్వతంగా పారద్రోలవచ్చు

మానవ జీవితంనుండి యుద్ధాన్ని శాశ్వతంగా పారద్రోలడానికి తగు పరిస్థితులు నేడు ఏర్పడ్డాయనీ, ఈ లక్ష్య సాధన కోసమే సోవియట్ ప్రభుత్వం తన విధానాలను రూపొందించు[illegible]ందని అన్నారు.

కేవల మాస్కోలో జరిగిన 81 [illegible]నిస్టుపార్టీలు చేసిన తీర్మానం [illegible] నిర్ణయాలను గ్రోమికో పునరుద్ఘా[illegible] [illegible] కూలిపోవచున్న సామ్రాజ్య విరుద్ధంగా శాంతిశక్తుల విజయం [illegible] అన్నారు.

[illegible] ఐరాస కార్యదర్శి హామర్ [illegible] [illegible] గురించి [illegible]డుతూ, కాంగోలో [illegible] యాయులు అను [illegible] విధానాలు కలుగు పరి[illegible]న్ని బలపర్చే చర్యలు [illegible] ఖండించారు.

[illegible] ఫ్రెంచి దురాగతా[illegible] గ్రోమికో తీవ్రంగా ఖండిం[illegible] [illegible] ఆవాళ్య సేకరణ ప్రతిపాదన ఒక విషాదభూరిత ప్రహసనమాత్రమేననీ, అల్జీరియా భవితవ్యాన్ని అల్జీరియా ప్రజలే నిర్ణయించుకోగలరని అన్నారు.

[illegible] విధానానికి వ్యతిరేకంగా [illegible]డుతున్న ప్రజల పక్షానే సోవి[illegible] సానుభూతి ఎప్పుడూ ఉంటుం[illegible] అన్నారు.

[illegible] తమ ప్రసంగంలో ఇంకా [illegible]రు:

[illegible] ప్రధాని కృశ్చేవ్ అమె[illegible] [illegible]వడం వలన ఉభయ [illegible] సత్సంబంధాలకు అవ[illegible] [illegible]ది. స్నేహం [illegible]వృద్ధి చేసుకోవాలని ఒకవైపు [illegible] [illegible] యు-2 విమానాన్ని సోవి[illegible] పైకి పంపి సోవియట్ సార్వ[illegible] అధికారాన్ని విద్రోహకరంగా [illegible]రచింది. యు-2 విమానాన్ని [illegible] అమెరికా గూఢచారి చర్యలకు ఉపయోగిస్తే అమెరికా [illegible] చెప్పుకోలేదు సరికదా ఆ విధంగా చేయడానికి తమకు హక్కున్నదని వాదించింది. అమెరికాతో సత్సంబంధాలు నెలకొల్పడానికి ఈ వైఖరి అడ్డంకిగా తయారైంది. పారిస్ శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నం చేసింది; అంతర్జాతీయ సమస్యల పరిష్కారాన్ని అసాధ్యం చేసింది.

ఇంతేకాక పశ్చిమజర్మనీలో కూడా [illegible] గొడుగులకింద అమెరికా సైనిక స్థావరాలను నెలకొల్పారు. ఫ్రాన్స్‌లో, ఇటలీలో, హాలండులలో ఒక్కొక్క [illegible] సైనిక కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్రిటన్‌లో ఇతర దేశాల్లో ఏర్పరచుకున్నారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలు ఈ విధంగా ప్రపంచ ఉద్రిక్తతను మరింత ఎక్కువ చేయడానికి అనుగుణంగా యత్నించుచున్న విషయం సోవియట్ గమనించక పోలేదు. అందుకు ఏమిచేయాలో నిర్ణయించుకోకుండానూ లేదు. సోవియట్ రష్యా ఆత్మరక్షణకు తగు బలం కల్గి ఉంది. సోవియట్ తన సరిహద్దులకు ఎంతమాత్రం భంగం కలుగకుండా చూసుకోగలదు. తన దేశాన్ని గాక తన మిత్రదేశాల సరిహద్దులను రక్షించడానికి కూడా సోవియట్‌కు తగు బలం ఉంది.

శాంతియుత సహజీవనం

[illegible] సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య సహజీవనం సాధ్యమని లెనిన్ చెప్పిన సిద్ధాంతాన్ని ప్రపంచంలో అన్నిచోట్లా [illegible] అధిక సంఖ్యలో ప్రజలు బలపరుస్తున్నారు.

సామ్రాజ్య వ్యతిరేకశక్తులు, ప్రపంచ సోషలిస్టు విధానం - ఈనాడు మానవ సమాజ చారిత్రక పరిణామంలో ప్రధాన లక్షణాలుగా, రీతులుగా ఉన్నాయి.

శాంతికి శత్రువులైనవారు చేసే కుట్రలన్నింటినీ సోవియట్ యూనియన్-జాతీయ విముక్తి ఉద్యమం కలిసి భగ్నం చేయగలవు.

దురాక్రమణదారుల తోకను అడ్డు కొట్టడానికి సోషలిస్టు శిబిరం ఆర్థిక సైనికబలం నానాటికీ సమర్థవంతమవుతుంది.

ఒక్కొక్క సంవత్సరం గడచినకొద్దీ సామ్రాజ్యవాద విధానం బలహీనపడిపోతున్నది. సామ్రాజ్యవాదం మెట్టుమెట్టుగా దిగజారక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నది.

దురాక్రమణదారులు ప్రపంచం మీద యుద్ధాన్ని రుద్దడానికి చేస్తున్న యత్నాలను అడ్డుకోగల్గిన సమయం ఆసన్నమైంది.

ఐరాసలో చైనా తన సముచిత స్థానాన్ని తాను సంపాదించగల్గేరోజు సమీపంలోనే ఉన్నదని ఐరాస గత సర్వసభ్యసమావేశం రుజువు చేసింది.

ఆఫ్రికా ఖండంలో విదేశ సైనిక కేంద్రాలను ఎత్తివేయాలనీ, అణ్వస్త్ర ప్రయోగాలను ఆఫ్రికాలో జరపరాదనీ, రాకెట్ అణు ఆయుధాల వేదికగా చేయరాదనీ ఘనా అధ్యక్షుడు నుక్రుమా చేసిన ప్రతిపాదనను సోవియట్ బలపరుస్తుందని గ్రోమికో తెలియజేశారు.

చట్టబద్ధ ప్రధాన మంత్రి లుముంబా

కాంగో సమస్యను గూర్చి మాట్లాడుతూ గ్రోమికో యిలా అన్నారు:

"చట్టబద్ధంగా ఎన్నికైన కాంగో ప్రధానమంత్రి లుముంబాను విదేశీయులకు అమ్ముడుపోయిన పాంతకులు అరెస్టు చేశారు. ప్రజలు ఎన్నుకున్న కాంగో పార్లమెంటును సమావేశం కాకుండా చేశారు. లుముంబాను ఈ పాంతకులు అనేక చిత్రహింసలకు, ఘోరకృత్యాలకు గురిచేస్తున్నారు. లుముంబా జీవితం ప్రమాదంలో చిక్కుకున్నది. పార్లమెంటు సమావేశం కాకుండా అడ్డుకోవడం, చట్టబద్ధమైన ప్రధానమంత్రిని, ఆయన అనుచరులను జైలులో పెట్టడం, వారిపై అనేక నిర్బంధాలు విధించడం ఇవన్నీ వలసాధిపతులకు విజయంగా ఎవరైనా భావించగలరా? లేదు. అలా భావించలేము.

"కాంగో పరిణామాలన్నీ ఐరాస, కార్యదర్శి హామర్‌షెల్డ్, కాంగోలోని ఆయన ప్రతినిధులూ వలసవాదుల చర్యలను చక్కగా బహిర్గతం చేశాయి. కాంగోలోని ఐరాస ప్రతినిధులూ, కార్యదర్శి హామర్‌షెల్డ్ ఉదాసీనత, వారి ప్రత్యక్ష అండదండలవల్లనే వలసాధిపతులు తిరిగి కాంగోలో కాలూన గలుగుతున్నారు.

"ప్రధాని లుముంబా కోరికపైన కాంగోలో ప్రవేశించిన హామర్‌షెల్డ్ ప్రతినిధులు కాంగో ప్రజలకు ద్రోహి, యైన షోంబేకు మర్యాద చూపుతూ [illegible] అంటూ, లుముంబాను ప్రధానమంత్రి పదవినుండి తొలగించ ప్రయత్నించారు. చివరకు కాంగో ప్రధాని లుముంబాను మొబుటూ ముఠా చేతులలో బంధీగా చేయడానికి తోడ్పడ్డారు"

కాంబోడియాయువరాజు నరోదం సిహనౌక్‌తో మావో-సే-టుంగ్ కరచాలనం

దక్షిణమండల రంజీ ట్రాఫీ

ఆంధ్ర - కేరళపోటీ

గుంటూరు, డిసెంబరు 24

ఇక్కడ జరుగుతున్న దక్షిణమండల రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో కేరళ జట్టుతో ఆడుతున్న ఆంధ్రజట్టు మొదటి ఇన్నింగ్సులో, భోజన సమయమయ్యేసరికి 4 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది.

లావోస్ పరిస్థితి

హెర్టర్‌తో చాగ్లా సంభాషణలు

వాషింగ్టన్, డిసెంబరు 28

అమెరికాలోని భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు అమెరికా విదేశాంగ మంత్రి హెర్టర్‌ను కలుసుకొని లావోస్ పరిస్థితిని చర్చించారు.

జాగ్రత్త వహించకపోతే లావోస్ మరో కొరియాయుద్ధంగా పరిణమించవచ్చునని తాను అధికారులకు చెప్పినట్లు చాగ్లా పత్రికలవారితో చెప్పారు.

తాను చెప్పిన విషయాలను హెర్టర్ సావధానంగా విన్నారని శ్రీ చాగ్లా అన్నారు.

ఎక్‌స్ట్రా డిపార్ట్‌మెంటల్ తంతి - తపాలా పనివారి భత్యాల పెంపుదల

లక్షా ఇరవైఐదువేల ఉద్యోగులకు వర్తించే ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ఒక లక్షా ఇరవై అయిదువేలమంది తంతి - తపాలాశాఖ ఉద్యోగుల భత్యాలు, పనిపరిస్థితులను గురించి దర్యాప్తు జరిపిన సంఘం చేసిన సిఫారసులలోని అత్యధిక సంఖ్యమీద తీసుకొన్న నిర్ణయాలను నేడు భారతప్రభుత్వం ప్రకటించింది.

ఈ సిఫారసులు, వాటి నిర్ణయాలు [illegible] సంబంధించి వున్నాయి.

ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ సిబ్బందు[illegible]

ఈ ఎక్‌స్ట్రా డిపార్టుమెంటు ఉద్యోగుల జీతాలన్నీ మొత్తంమీద పెరుగుతాయి. ఇంతవరకూ నిర్ణయింపబడని కనీసభత్యాలను ఇప్పుడు నిర్ణయించడం జరుగుతుంది.

ఇతరత్రా వృత్తులను చేసుకొనేవారిని కొంతకాలంపాటు తంతి - తపాలా పనిని చేయించడానికి ఉపయోగించినప్పుడు వారిని ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ పనివారు అని పిలుస్తారు. ఇలాంటివారిని తపాలాపని తక్కువగా వుండే గ్రామీణప్రాంతాలలో నియోగిస్తున్నారు. వీరికి ఏదో కొంత భత్యం మాత్రం ఇస్తారు

ప్రభుత్వం చేసిన నిర్ణయాలు 1959 జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు. వీటిని అమలు పరచడంవల్ల ఏటా రూ. 50 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది

బ్రాంచి పోస్టుమాస్టర్లు

ఎక్‌స్ట్రా డిపార్టుమెంటు ఉద్యోగులుగా పనిచేసే బ్రాంచి పోస్టుమాస్టర్లకు ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం [illegible] తో కూడిన మొత్తం [illegible]భత్యం రూ. 25/- నుండి రూ 47/- దాకు వుంటుంది. ఈ పోస్టుమాస్టర్ల భత్యాన్ని [illegible] [illegible] పని భారాన్ని [illegible]

సబ్ - పోస్టు మాస్టర్ల భత్యం రూ 52/- నుండి రూ 72/- దాకు వుంటుంది.

స్టాంపువెండర్లు

ఇక స్టాంపువెండర్ల విషయంలో వారు అమ్మే స్టాంపులమీద కమిషన్ ఇచ్చే పద్ధతిని గురించి పరిశీలించాలని నిర్ణయించారు. వీరి భత్యంమాత్రం [illegible] నుండి రూ. 32/- నుండి రూ. 47/- వరకు వుంటుంది.

ఇతర తరగతులు

ఈ ఎక్‌స్ట్రా డిపార్టుమెంటు పనివారిలో ఇతరతరగతులకు చెందిన వారిలో ఏ తరగతివారికి ఇంతవరకూ కనీసభత్యం అంటూ నిర్ణయించలేదో వారికి ఇప్పుడు ఆ కనీస భత్యాన్ని నిర్ణయించారు. వీరికి ఇకనుండి కనీస భత్యంగా రూ. 20/- ఇస్తారు. ఇది మొత్తం రూ. 20/- నుండి రూ. 42/- దాకు వుంటుంది అయితే యీ కనీసభత్యం అనేది రోజూ రెండు గంటలకంటే తక్కువపనిచేసేవారికి మాత్రమే వర్తిస్తుంది.

రన్నర్లు, ప్యాకర్లు, బట్వాడా బంట్రోతులు, డెలివరీఏజంట్లు, [illegible] మున్నగువారి విషయంలో రెండు గంటల పని కాలానికి కనీసభత్యం రూ 24/- వుంటుంది.

వయోపరిమితిదాటిన మెస్సెంజర్లు పొందే భత్యాన్నే అదే పనిచేసే కాలమెస్సెంజర్లకు [illegible] ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం.

అద్వై భత్యం

ఒకసర్కిల్ అధిపతి కొన్ని ప్రత్యేక సందర్భాలలో గ్రామీణ ఎక్‌స్ట్రా డిపార్టుమెంటు ఏజంటు పోస్టాఫీసులకేసే నెలకు రూ 8, పట్టణపోస్టాఫీసులకేసే నెలకు రూ 5/- చొప్పున ప్రత్యేక భత్యం ఇవ్వవచ్చును.

బ్రాంచి ఆఫీసు పని గంటలు మామూలుగా 3-4 గంటలకు మించవు, పోస్టు [illegible] గ్రాం ఆఫీసులు [illegible] 5 గంటలు పని చేయవచ్చునని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఎక్‌స్ట్రా డిపార్టుమెంటులో పనిచేసే స్వీపర్లు, [illegible], కూలీలు మున్నగువారిని [illegible] వారి స్థానంలో [illegible] ఉద్యోగులను నియమించాలన్న [illegible]

ఉత్తరవియత్నాం, రష్యాల ఆర్థిక ఒప్పందం

మాస్కో, డిసెంబరు 28

ఉత్తర వియత్నాం ప్రజారిపబ్లిక్‌కు సోవియట్ అందించే సాంకేతిక, ఆర్థిక సహాయం విషయమై ఉభయదేశాల మధ్య నేడిక్కడ ఒక ఒప్పందం కుదిరిందని "టాస్" ప్రకటించింది.

ఈ ఒప్పందం ప్రకారం సోవియట్ యూనియన్ 1961-'65 ఉత్తర వియత్నాం పంచవర్ష ప్రణాళికకు సహాయం చేస్తుంది.

స్టాన్లీవిల్లీ బ్యాంకులనుండి 40 కోట్ల ఫ్రాంకుల స్వాధీనం

కాంగోలో లుముంబా అనుకూల అధికారుల చర్య

స్టాన్లీవిల్లీ డిసెంబరు 28

బ్యాంకులనుండి 40కోట్లఫ్రాంకుల డబ్బును స్టాన్లీవిల్లీలోని లుముంబా అధికారులు నిన్న స్వాధీనం చేసుకున్నట్లు ఐరాసకు అందిన సమాచారంవల్ల తెలియవచ్చింది.

అధికార్ల వద్ద నిధులు కొరవడ్డాయనీ, అందువల్ల వారు సైనికులకు జీతభత్యాలు చెల్లించడానికి డబ్బుకోసం ఎదురు చూస్తున్నారనీ తెలియవచ్చింది.

కల్నల్ మొబుటూ దుండగులు [illegible] ప్రమాదాన్ని [illegible] [illegible] ఉద్యోగులకు చెల్లించడానికి అధికారులకు అవసరం అవసరమైంది. అధికారులు స్వాధీనం చేసుకున్న డబ్బు ఏ బ్యాంకులలోనిదో [illegible] స్టాన్లీవిల్లీలోని అయిదు బ్యాంకులనూ యూరోపియన్లే నడుపుతున్నారు.

నేపాల్‌లో మరో ఇద్దరు ప్రముఖుల విడుదల

ఖాట్మండూ, డిసెంబరు 23

నేపాల్ రాజు నిరంకుశ చర్యల ఫలితంగా ఇటీవల అరెస్టయిన వారిలో కొయిరాలా ప్రభుత్వంలోని మరో ఇద్దరు సభ్యులు నేడు విడుదలైనారు.

వారిలో ఒకరు శ్రీమతి ద్వారకా దేవి ఠాకురాణి ఒకరు. ఈమె కొయిరాలా మంత్రివర్గంలో ఉపమంత్రిగా పనిచేశారు. ఈమె ఇంటికి వెళ్ళిపోవచ్చుని, దేశంలో శాంతిభద్రతల సమస్యలో [illegible] [illegible] పోలీసులు ఆమెకు [illegible]. విడుదలైన మరొకరు ఎస్. ఎస్. డి. [illegible]. కొయిరాల మంత్రివర్గంలో ఈయన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.

ఇజ్రాయిల్‌కు నాజర్ హెచ్చరిక

కైరో, డిసెంబరు 23

ఇజ్రాయిల్ గనుక అణుబాంబును తయారుచేసినట్లయితే అరబ్ రిపబ్లిక్ కూడా ఎంత ఖర్చయినాసరే అణుబాంబును సంపాదిస్తుందని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడొక బహిరంగసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

1956 లో పోర్టుసయీద్ నుండి ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణ సేనలను తరిమివేసిన సంవత్సరంలో [illegible] [illegible] నాజర్ పైవిధంగా ప్రసంగించారు.

ఇజ్రాయిల్ అణుబాంబు నిర్మించుకుంటున్నట్లు తమకు [illegible] తెలిసిందనీ, [illegible] [illegible] నాజర్ [illegible] [illegible] [illegible]

నాగార్జున సాగర్‌వద్ద :

రెండు లారీలు ఢీకొని 15మందికిగాయాలు

ఆస్పత్రిలో ఒక లోడింగ్ కార్మికుని మృతి

విజయపురి, డిసెంబరు 22

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో దాక్ [illegible] క్యాంపుకొండమీద నిన్న సాయంత్రం రెండు లారీలు గుద్దుకొని 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మహమ్మద్ హుస్సేన్ అనే లోడింగ్ కార్మికుడు (కర్నూలు జిల్లా, నందికొట్కూరు తాలూకా, [illegible] (గ్రామం) ఆస్పత్రిలో చనిపోయాడు.

రోడ్డుమీద దుమ్ము దట్టంగా అలముకొని వున్నందువల్ల ఎదురుగా వస్తున్న రెండులారీలనూ [illegible] లేదు. అవి రెండూ తీరా దగ్గరకు వచ్చేవరకూ డ్రైవర్లు చూడలేకపోయారు. అఖరి క్షణంలో ఆపలేకపోయారు. రాళ్ళతో నిండివున్న ఈ రెండు లారీలూ అమాంతంగా గుద్దుకుని, తుక్కైపోయాయి.

గాయపడినవారిని ఆస్పత్రికి చేర్చారు. రాత్రి ఆస్పత్రిలో మహమ్మద్ హుస్సేన్ చనిపోయాడు. ఇంకా ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. [illegible] ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. [illegible] (గుంటూరుతాలూకా, [illegible] గ్రామం) అనే కార్మికునికి తలమీద బలమైన దెబ్బ తగిలింది. ప్రమాదకరంగా వుంది

[illegible] మేస్త్రీ [illegible] [illegible] రెండు కార్మికు[illegible] [illegible] వస్త్రాలు పోయాయి [illegible] పోయింది. [illegible] చీలి [illegible] [illegible] గాయాలు తగిలాయి.

కేంద్ర మంత్రుల క్రమశిక్షణా రాహిత్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

గత శనివారంనాడు లోక్‌సభలో రాజ్యాంగ(తొమ్మిదవ సవరణ) బిల్లుపై ఓటింగు జరిగిన సందర్భంలో ఇద్దరు మంత్రులు ఓటుచేయక క్రమశిక్షణా రహితంగా వ్యవహరించిన విషయం [illegible] కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చర్చనీయాంశమైనదని తెలుస్తున్నది.

ఆ సమయంలో [illegible] శాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్, పరిశ్రమల [illegible] శ్రీ మనూభాయిషా [illegible]లలో ఓటు చేయలేకపోయారో సభా నాయకుడు శ్రీ నెహ్రూ వివరించారు.

"ఓటింగు జరుగబోయే ముందు శ్రీ సేన్‌తో సహా కొందరు పశ్చిమ బెంగాల్ సభ్యులు తనవద్దకు వచ్చి ఓటు వేయడంలో, తటస్థంగా వుండటానికి ఏదో ఒకటి చేయడానికి వీలుగా తమకు అనుమతి కావాలని కోరారనీ, పశ్చిమ బెంగాల్ సభ్యులకు అనుకూలంగా ఓటుచేయగా శ్రీ సేన్ తటస్థంగా వుండిపోయారని శ్రీ నెహ్రూ చెప్పారు. తన అనుమతిని శ్రీ సేన్ ముందుగానే పొందివుండటంవల్ల ఇది క్రమశిక్షణారాహిత్యం [illegible] కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇక శ్రీ మనూభాయిషా విషయంలో ఓటింగు జరిగే సమయంలో ఆయన ఎందుకు హాజరుకాలేదో వివరించవలసిందిగా పార్టీ 'విప్' శ్రీ సత్యనారాయణసిన్హా [illegible], అందుకు [illegible] [illegible] [illegible] శ్రీ నెహ్రూ తెలిపారు. ఢిల్లీలో వుండగా ముందు పార్లమెంటు [illegible] [illegible] శ్రీ మనూభాయి షా [illegible] తన వివాదాన్ని [illegible] అన్నారు.

ప్రభుత్వరంగంలో ఉత్పత్తి పెంచేందుకు కార్మికుల సంసిద్ధత

ప్రాగా కార్మికసంఘ వార్షికోత్సవసభలో శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రసంగం: ప్రభుత్వం తగు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి

హైద్రాబాదు, డిసెంబరు 23

ప్రాగా పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ స్థాపనదినోత్సవం యూనియన్ అధ్యక్షులూ, ఆంధ్ర కార్మిక నాయకులూ అయిన శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిన్న జరిగింది. సభకు ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ బి. వెంకటరత్నం ప్రారంభించారు. ప్రభుత్వరంగంలో నెలకొన్న ఈ పరిశ్రమలో ఉత్పత్తి పెంచడానికి కార్మికులు హృదయపూర్వకంగా పని చేయడానికి సిద్ధంగా వున్నారనీ, మేనేజిమెంటు కూడా కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో లోపం చేయరాదనీ శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రాగా పరికరాల కార్పొరేషన్ పైన రాష్ట్రఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ అబ్బాస్ అధ్యక్షతన నియమించినకమిటీ సిఫార్సులకై కార్మికులు ఆతురతతో ఎదురు చూస్తున్నారు. హైదరాబాదులో ధరలు విపరీతంగా పెరిగిపోయాయనే విషయాన్ని దృష్టిలో వుంచుకొని, ఆలస్యం లేకుండా మేనేజిమెంటు కార్మికుల పరిమితమైన కోర్కెలను నెరవేర్చాలని కోరుతున్నాను."

ప్రభుత్వరంగంలోని వివిధ పరిశ్రమల్లో ఇస్తున్న జీతాలు, అక్కడ వాటికి వస్తున్న లాభాలు, ప్రాగా పరికరాల ఫ్యాక్టరీలో జీతాలు లాభాలతో పోల్చి చూపుతూ దేశంలో మరే పరిశ్రమలోనూ, ప్రాగా పరికరాల ఫ్యాక్టరీలో వున్నంత తక్కువ జీతాలు లేవని శ్రీ సత్యనారాయణ రెడ్డి నిరూపించారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి ఇలా అన్నారు:

"దేశంలోని కార్మికుల కందరికన్నా ప్రాగా ఫ్యాక్టరీ కార్మికుల కిచ్చే కరువుభత్యం తక్కువ. 1958-59 లో ఈ ఫ్యాక్టరీ 49 లక్షల రూపాయలు లాభం గడించింది. ఫ్యాక్టరీలో కార్మికులకు కరువుభత్యంగా 24 రూపాయలు, అదనపు కరువుభత్యంగా మరొక ఆరురూపాయలు ఇస్తున్నారు. కాని ప్రతిసంవత్సరం నష్టంపై నడుస్తున్న హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలోఅందరికన్నా ఎక్కువ జీతం తీసుకొనే కార్మికునికి ఇచ్చేకరువుభత్యం 63 రూపాయలు. హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో ఇస్తున్న కరువు భత్యం 50 రూపాయలు - ఈ ఫ్యాక్టరీ కూడా నష్టంపైన నడుస్తున్నదే. ఇక హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో కూడ నెలకు 50 రూపాయల కరువు భత్యం చెల్లిస్తున్నారు."

ప్రభుత్వ రంగంలో నెలకొన్న ఈ పరిశ్రమను విస్తరింప జేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకెంతో ముదావహమన్నారు శ్రీ సత్యనారాయణరెడ్డి.

"పోలెండు ప్రభుత్వం ఇస్తున్న 14 కోట్ల ఋణంనుండి ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టి ఈ ఫ్యాక్టరీకి పోలెండునుండి అదనపు యంత్రాలు తెప్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై పోలెండు ప్రభుత్వంతో సంప్రదింపులు సాగుతున్నవని రూఢిగా తెలుస్తున్నది. ఈ ఫ్యాక్టరీ విస్తరణకు, ప్రభుత్వంచేసే కృషికి కార్మికులు హృదయపూర్వకంగా తోడ్పడుతారు."

ఉత్పత్తిని పెంచడానికై కార్మికులు చేస్తున్న కృషినిగురించి ప్రస్తావిస్తూ శ్రీ సత్యనారాయణరెడ్డి ఇలాఅన్నారు:

"అదనపుకార్మికుల నియామకానికై ఒక్క నయాపైసాకూడా వెచ్చించకుండా కార్మికులు లివర్ వెయిట్ల ఉత్పత్తిని నెలకు రెండువేలనుండి 7749 కి పెంచారు. ఇదేవిధంగా రెమ్మర్ విభాగంలో కూడా ఉత్పత్తి కట్టింపయింది. కార్మికులు ఇంకా ఉత్పత్తి పెంచడానికి సంసిద్ధంగా వున్నారు. అయితే, ముడిసరకుల నమూనాలు సరఫరా చేయడంలో జరుగుతున్న జాగువల్ల ఒక్కొక్కసారి అధికారులు సాంకేతికవిషయాల్లో ఇచ్చే సూచనలు సరియైనవి కానందువల్ల, ఉత్పత్తి ఇంకా బాగా పెరగలేదు."

యూనియన్, మేనేజిమెంటూ ఉభయులూ క్రమశిక్షణా నిబంధనావళిని ఆమోదించి, ఇబ్బందులు తొలగించుకోవడానికి ఉభయులకూ ఆమోదయోగ్యమయిన పద్ధతిని రూపొందించుకోవాలని శ్రీసత్యనారాయణరెడ్డి సూచించారు.

జనరల్ మేనేజరు ప్రసంగం

ప్రాగా పరికరాల ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ బి. వెంకటరత్నం సభను ప్రారంభిస్తూ ఫ్యాక్టరీ చరిత్రను వివరించారు.

నేడు ప్రాగాపరికరాల కార్పొరేషన దృఢమైన పునాదులపై నెలకొన్నదనీ, వాటాలవిలువ 50 రూపాయలనుండి 35రూపాయలకుతగ్గించడం ద్వారానూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలిచ్చిన ఆర్థిక సహాయంవల్లానూ, పాత బాకీలన్నీ తీర్చివేసిందన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"1958-59 లో ఈ ఫ్యాక్టరీ 5 లక్షలు లాభం సంపాదించింది. 59-60లో కూడా లాభం ఆర్జించింది.

"ఫ్యాక్టరీ విస్తరణకు 2½ కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి కేంద్రం నిర్ణయించింది. ఈవిషయంలో సాంకేతిక సహాయానికై బ్రిటిష్, అమెరికా, జపాన్ కంపెనీలతో భారత ప్రభుత్వం ఒడంబడికలు చేసుకొన్నది.

"ఒక కొత్తయంత్రపరికరాల ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రాలను ఇవ్వడానికి పోలెండు అంగీకరించింది. ఆ విషయమై సంప్రదింపులు జరుగుతున్నవి. ఈ విస్తరణ పూర్తిఅయితే ఇది కూడా హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీఅంత పెద్దదవుతుంది.

"1960-61 లో ఫ్యాక్టరీ ఉత్పత్తి విలువ 60 లక్షల రూపాయల నుండి కోటి రూపాయలకు హెచ్చుతుంది. రైల్వే డూప్లికేటర్లు, సున్నితమైన పరికరాలు, ఇతరవిధములైన యంత్ర పరికరాలు ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతాయి."

"యూనియన్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి కార్మికుల శ్రేయస్సుకై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. మేనేజిమెంటు దృక్పథాన్నీ, వాదననూ వివరించినప్పుడు దాన్ని కూడా ఆయన సద్భావంతో స్వీకరిస్తున్నారు. కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్య సహకారమున్నప్పుడు శ్రామికుల,కార్మికుల తలసరి ఉత్పత్తి పెరుగుతుంది. కార్మికుల నెవ్వరినీ రిట్రెంచ్ చేయకుండా, వారి వేతనాలను తగ్గించకుండా ఎక్కువ ఉత్పత్తి చేయడానికి వీలు కలుగుతుంది."

యూనియన్ కార్యదర్శి స్వాగత వచనాలు

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. పార్థసారథి జనరల్ మేనేజరుకు, అతిథులకు స్వాగతం చెప్పుతూ యూనియన్ చరిత్రను స్థూలంగా పేర్కొన్నారు.

"యూనియన్ 1959 డిసెంబరు 18 వ స్థాపించబడింది. ఫ్యాక్టరీలోని ఉద్యోగులు నూటికి 95 మందికిపైగా యూనియన్‌లో నేడున్నారు. వీరి సంఖ్య 1442.

ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలలో యూనియన్ ప్రముఖ కార్యకర్తలకు తరిఫీదు నిచ్చింది. ఇందుకై పాఠశాలలు నిర్వహించాము."

రసాయనిక ఉద్యోగుల, కేంద్ర ప్రభుత్వోద్యోగుల పోరాటాల సందర్భంలో యూనియన్ సానుభూతి సూచకంగా కార్మిక ప్రదర్శనలు జరిపింది."

యూనియన్ స్థాపన దినోత్సవాలు జయప్రదంగా సాగాలని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, ప్రణాళికా మంత్రి శ్రీ నందా, పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మొదలగువారు సందేశాలు పంపించారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్ష పదవి

దేశ్‌ముఖ్ - శ్రీ మాలి ఉత్తర ప్రత్యుత్తరాలు

లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 23

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్ష పదవీకాలంపై ఆ సంఘ అధ్యక్షుడైన శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, కేంద్ర విద్యామంత్రి డా॥ కె. యల్. శ్రీమాలిల మధ్య నడచిన ఉత్తరప్రత్యుత్తరాలను నేడు లోక్‌సభకు సమర్పించారు.

ఇందులో యీ అధ్యక్షుని జీతనాతాలకు సంబంధించి కీ॥ శే॥ మౌలానా అబుల్‌కలామ్‌ఆజాద్, శ్రీ దేశ్‌ముఖ్‌ల మధ్య నడచిన ఉత్తరప్రత్యుత్తరాలను కూడా సభవారిముందుంచారు.

ఈ వారము ఆరంభంలో లోక్‌సభలో యీ అధ్యక్షపదవీకాలానికి సంబంధించిన ఒక అత్యవసరప్రశ్న రాగా డా॥ శ్రీమాలి సమాధానమిస్తూ, అందుకు సంబంధించిన సమాచారాన్ని సభవారికి అందింపగలనని చెప్పారు. దానిని పురస్కరించుకొనే ఈ పత్రాలను నేడు సభవారిముందుంచారు.

పార్లమెంటు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 23

పార్లమెంటు ఉభయసభల శీతాకాలపు సమావేశాలు నేటితో వాయిదా పడ్డాయి.

ఈ సమావేశంలో నెహ్రూ-నూన్ ఒప్పందాన్ని ధృవపరచడం, కాల్వనీటి ఒప్పందాన్ని ధృవపరచడం ముఖ్యాంశాలని సాధారణంగా సభ్యులందరూ భావించారు.

అయితే యీ రెండు విషయాలపై జరిగిన చర్చలు చాలా తీవ్రవిమర్శలతో నిండివున్నాయి. ఈ ఒడంబడికలను ఆమోదించాలనే సభ్యులందరూ సాధారణంగా అభిప్రాయ పడ్డారుగాని పాకిస్తాన్‌ను సంతృప్తి పరచడానికి కేంద్ర ప్రభుత్వం అనవసరమైన ఆదుర్దాను ప్రకటించినదని విమర్శించారు.

రాజకీయంగా చూచినపుడు డిఫెన్స్ చట్టాన్ని 1961 నుండి మరొక మూడేండ్లపాటు పొడిగించాలన్న బిల్లును ఆమోదించడం ఒక ముఖ్యాంశంగా పరిగణిస్తున్నారు.

ఈ సమావేశంలో 26 అధికార బిల్లులను పార్లమెంటు ఆమోదించింది. ఇందులో వ్యాపార సంస్థల మీద అజమాయిషీ మరింత గట్టిగా వుండాలనేది ఒకటి. ఈ బిల్లులో రాజకీయ పక్షాలకు కంపెనీలు విరాళాలు ఇవ్వవచ్చుననే అంశంపై అతి తీవ్రమైన వాగ్వివాదం జరిగింది. దానిమీదట అట్టి విరాళాలు 25 వేలకుగాని, లేదా నికరలాభంలో 5 శాతానికిగాని మించరాదని ప్రభుత్వమే ఒక సవరణ ప్రతిపాదించింది. అయినప్పటికీ ఇది ప్రతిపక్షాలనేమీ సంతృప్తిపరచలేదు. అసలు వ్యాపార సంస్థలు రాజకీయపార్టీలకు విరాళాలు ఇవ్వడాన్ని పూర్తిగా నిషేధించాలని వారు వాదించారు.

ఉభయసభలలోనూ విదేశీ వ్యవహారాలపై చర్చలు జరిగినపుడు సభ్యులు హెచ్చుగా కాంగో, నేపాల్, భారత-చైనా సరిహద్దు సమస్యలపై దృష్టిని కేంద్రీకరించారు.

కాంగోలో పరిస్థితి మారిన ప్రతి సందర్భంలోనూ, ఆ సమస్య లోక్‌సభలో తలెత్తింది.

తిరిగి వచ్చే ఫిబ్రవరి 13 వ తేదీన పార్లమెంటు బడ్జెటు సమావేశం ఆరంభమవుతుందని భావిస్తున్నారు.



ఐరాస సాధారణ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గంలోని రాజ్యసభ సభ్యులు శ్రీ యం. హెచ్. సామ్యూల్ (ఆంధ్ర) గారికి ఐరాస ప్రధాన కార్యస్థానంలోని ఆంధ్రుల సన్మానం.

కూర్చున్నవారు ఎడమనుంచి కుడికి :- శ్రీ యం. హెచ్. సామ్యూల్, యం. పి., డాక్టరు పి. జి. కృష్ణయ్య (కృష్ణయ్య వార్తాసంస్థ మేనేజింగ్ ఎడిటర్), నిల్చున్నవారు ఎడమనుంచి కుడికి :- ఐరాస సెక్రెటేరియట్ లోని ఉద్యోగులు శ్రీయుతులు వి. జె. రాం. (ఆర్థిక-సాంఘిక శాఖ), ఇ. యస్. రెడ్డి (రాజకీయ శాఖ), జి. వి. సుబ్బారావు (ఆర్థిక సర్వేశాఖ)

మనో వికాసానికి మార్గం చూపండి

విశ్వ భారతి నిర్వాహకులకు డా జకీర్ హుస్సేన్ విజ్ఞప్తి

శాంతినికేతన్, డిసెంబరు 23

"విద్యాబోధలో సృజనాత్మకమైన కృషిద్వారా మానవమనో వికాసనానికి దోహదంచేసి విశ్వభారతి ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శి కాగలదని నేను ఆశిస్తున్నాను" అని బీహారు గవర్నరు డా॥జకీర్‌హుస్సేన్, విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్‌టాగూర్ స్థాపించిన విశ్వభారతి స్నాతకోపన్యాసంలో ఉద్ఘాటించారు.

డా॥ జకీర్ హుస్సేన్ ఇంకా ఇలా అన్నారు:

"నేడు దేశంలోబహుళంగా ఉన్నత విద్య వ్యాపించడంతో పనికిరాని పరీక్షలూ, నోట్సులూ, సులభంగా పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే పద్ధతులూ, బట్టీపెట్టడాలు మొదలగునవన్నీ ప్రాచుర్యానికి వచ్చాయి. వీటి మధ్య మనోవికాసానికిగాని, విద్యాబోధలో సృజనాత్మకమైన ప్రయోగాలకు గాని అవకాశం లేకుండాపోయింది" అన్నారు డా. హుస్సేన్.

విశ్వభారతి ఏ ఉన్నత సౌందర్యోపాసనతోనో, లేక ఏ జ్ఞానవిచార సంజనిత అహమహమికతోనో సంతృప్తిపడి వూరుకుంటే రవీంద్రుడు ఈ విశ్వవిద్యాలయాన్ని గురించి కన్న కలలు నిజమయినట్లు కాదుసుమా అని డా॥ హుస్సేన్ హెచ్చరించారు.

కాబట్టి విశ్వభారతి తమ సభ్యుల మేధశ్శక్తిని పెంచడమేకాక, వారి సాంస్కృతిక సాంఘిక దృష్టినికూడా విశాలవంతం చేయడానికి కృషిచేయాలని అన్నారు.

పశ్చిమబెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు ప్రసంగిస్తూ, విశ్వభారతిలో అభ్యసిస్తున్న విద్యార్థులూ, విద్యార్థినులూ గురుదేవుని సందేశాన్ని దేశం నలుమూలలకూ గొనిపోవాలన్నారు.

రవీంద్రుని జయంత్యోత్సవాలకై ఆర్థిక సహాయం

రవీంద్రుని శతజయంత్యుత్సవాలను విశ్వభారతి సముచితరీతిలో జరపడానికి తగినంత డబ్బు లేదనీ, అందుకై యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ ప్రత్యేకంగా ఆర్థిక సహాయం చేయాలనీ విశ్వభారతి ఉపాధ్యక్షుడు శ్రీ యస్.ఆర్. దాస్ విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సహాయానికై తాము లోగడ పంపుకొన్న విజ్ఞప్తికి యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ ఇంతవరకూ సమాధాన మివ్వకపోవడం శోచనీయమన్నారు.

విశ్వవిద్యాలయ ప్రచురణ శాఖ 'గీతాంజలి' ని చౌకగా ముద్రించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నదన్నారు.

గురుదేవుని ఇతర రచనలను, ఇంతవరకూ అముద్రితంగావున్న రచనలను ప్రచురించడానికికూడా విశ్వభారతిలో ఏర్పాట్లు జరుగుతున్నవన్నారు.

పారిశ్రామిక రంగంలో భారత దేశం సాధించిన అభివృద్ధి

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ షా ప్రసంగం

బొంబాయి, డిసెంబరు 23

భారత-దేశం పారిశ్రామికంగా త్వరత్వరగా అభివృద్ధి చెందుతున్నదని కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు ఇనుము, ఉక్కు వ్యాపారులుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ షా ఇలా అన్నారు :

"దేశంలో కొన్ని సరుకులకు కొరత ఏర్పడిందనే విమర్శలు వినపడుతున్నవి. అయితే సరుకులు ఉత్పత్తి అవుతున్న దానికన్నా హెచ్చుగమనంతో గిరాకీ పెరుగుతున్నది. అందువల్ల సరకులకు కొరత ఏర్పడింది. ఈ సరకుల కొరత, ప్రజల జీవనప్రమాణం పెరిగిందనడానికీ, దేశం పారిశ్రామికవంతమవుతుందనడానికీ తార్కాణం. బ్రిటిష్‌వారి హయాంలో ప్రజలు బీదరికంతో మగ్గేవారు. కాబట్టి సరుకులకు గిరాకీ లేదు. కాని మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది. తమ పరిస్థితులు బాగుపడాలనే తహతహ ప్రజల్లో హెచ్చింది. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానంద్వారా సరుకుల ఉత్పత్తిపెరిగినా, గిరాకీ తగినట్లు ఉత్పత్తి జరగడంలేదు.

నేడు పారిశ్రామికరంగంలో భారతదేశం త్వరితగతిని పురోగమిస్తున్నది. 1947-48 లో మనం విదేశాల నుండి 65,000 సైకిళ్ళను దిగుమతిచేసుకొనే వారం. నేడు మన దేశంలోనే 15 లక్షల సైకిళ్ళను తయారుచేస్తున్నాము.

సైకిల్ భాగాలలో 96 శాతం ఇక్కడనే తయారవుతున్నాయి. 1948 లో 12 లక్షల సిమెంటు దేశంలో తయారయ్యేది. ఇప్పుడు 46లక్షల సిమెంటు ఉత్పత్తి అవుతున్నది. కాని ఉత్పత్తి కూడా గిరాకీని- అందుకోలేకుండా వుంది. బ్రిటిష్‌వారి హయాంలో మనం 65 కోట్ల రూపాయల వస్త్రాలు దిగుమతి చేసుకొనేవారం. నేడు మనం 85 కోట్లరూపాయల వస్త్రాలు ఎగుమతిచేసే స్థితికివచ్చాము. ఇదేవిధంగా చక్కెర ఉత్పత్తి 7 లక్షల టన్నుల నుండి 27 లక్షలకు పెరిగింది.

దేశ ఆర్థికాభివృద్ధికి మనం మధ్యేమార్గ మవలంబించాము. పూర్తి మితవాదాన్నిగానీ,లేకపూర్తిఅతివాదాన్ని గానీ మనం చేపట్టలేదు. కొంతమంది గుత్తపెట్టుబడిదారుల పరిపాలనో లేక కొందరి నిరంకుశుల పరిపాలనో మనకు అక్కరలేదు.

భారతదేశం ప్రజాస్వామ్యాన్ని చేపట్టింది. తదనుగుణంగా దేశ పారిశ్రామికీకరణలో అనేకమంది చిన్న పారిశ్రామిక యజమానులు పాల్గొనాలని కోరుతున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు ఒకదానికొకటి పోటీకాదు. అందరూ సహకరించి పరిశ్రమలను పెంపొందించాలి.

దేశంలో జరుగుతున్న పారిశ్రామికీకరణ ఎంత మహత్తరమైనదో ప్రజలు గుర్తించటంలేదు. రాంచీలో 260 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక పెద్ద కర్మాగారం స్థాపిస్తున్నాము. ఇది 1965-66నాటికి ఏటేటా భిలాయ్ ఉక్కు కర్మాగారంవంటి పెద్ద కర్మాగారానికి అవసరమయిన యంత్రాలను ఉత్పత్తి చేయగలదు."

పుస్తకాల ప్రదర్శన

హైద్రాబాదు, డిసెంబరు 23

అబిడ్‌రోడ్‌లో ఓరియంట్ లాంగ్‌మెన్ ఆవరణలో పెంగ్విన్ పుస్తకాల రజతోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన పుస్తకాల ప్రదర్శన మూడురోజులపాటు వుంటుంది.

గుంటూరులో స్టేడియం

గుంటూరు, డిసెంబరు 23

గుంటూరు పట్టణంలో మూడు లక్షల ఖర్చుతో ఒక స్టేడియం నిర్మించడానికై రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటుచేశారు. కమిటీలో పలువురు ప్రముఖ వ్యక్తులున్నారు.

వియంతియానే ఆక్రమణకు పాథెట్ లావోస్ సేనలయత్నం

పెకింగ్, డిసెంబరు 23

లావోస్‌లోని విప్లవ ప్రతీఘాతుక తిరుగుబాటుదారుడైన ఫౌమీనోసవాన్ కుకీలకమైన ప్రాంతాలను పట్టుకునే సందర్భంలో వియంతియానే ప్రాంతంలో పాథెట్-లావో ప్రజాతంత్ర దళాలు పోరాటానికి సిద్ధపడుతున్నట్లు పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

ఈనెల19వతేదీన వియంతియానే నెరు వెళ్ళడానికై నాంగన్ నదిని దాటుతున్న నోసవాన్ సైనికదళాన్ని పాథెట్ లావో దళాలు ఎదుర్కొని అడ్డగించాయని పాథెట్ లావో రేడియో చెప్పినట్లు పెకింగ్ రేడియో ప్రసారంచేసింది. నోసవాన్ దళంలోని కొంతమంది సైనికులు కూడా చనిపోయినట్లు ఆ రేడియో ప్రకటించింది. మిగతావారు పారిపోయారని తెలిపింది.

సాక్సే-వియంతియానే రోడ్డుపై పయనిస్తున్న నోసవాన్ దళాలపై కూడా పాథెట్ లావో దళాలు దాడిజరిపి, తీవ్రనష్టాన్ని కల్గించాయని ఆ రేడియో చెప్పింది. ఇవిగాక మరో రెండు కీలక ప్రాంతాలలో కూడా పాథెట్ లావో దళాలు నోసవాన్ ముఠాపై గట్టిదెబ్బ తీశాయనీ,ఈ సందర్భంలో నోసవాన్ దళానికి చాలా నష్టం వాటిల్లిందనీ పెకింగ్ రేడియో ప్రకటించింది. నోసవాన్ దళాలు భయపడి పరుగు పుచ్చుకున్నందువల్ల రక్తపాతం లేకుండానే పాథెట్ లావో దళాలు విజయాలు సాధిస్తున్నాయని తెలిపింది.

నోసవాన్ ముఠా చర్యలు

వియంతియానెను తిరిగి ఆక్రమించుకొనేందుకై పాథెట్ లావో దళాలు చొచ్చుకు రావడంతో ఖంగారుతిన్న, వియంతియానెను చేజిక్కించుకున్న తిరుగుబాటుదారుడు నోసవాన్ టాంకులు వినియోగించడానికి సంసిద్ధమైనాడు.

లావోస్ గాలిదుమ్మటం సైనిక దళాధిపతి కాంగ్‌లీదళాలు పాథెట్ లావో దళాలకు చెందిన 1500 మంది సైనికులు వియంతియానె నగరానికి ఉత్తర ప్రాంతంలో మాటువేసి వున్నట్లు ఇక్కడి పశ్చిమదేశాల సైనిక వర్గాలు తెలిపాయి.

కాంగ్‌లీ, పాథెట్ లావో సేనలు దిగిన ప్రాంతం రెండురోడ్లకు మధ్య నున్నది. ఇక్కడికి 70 మైళ్ళలోనున్న ఫాన్‌గాం గ్రామంవద్ద ఈ ప్రాంతం వుంది.

విజయవాడ విద్యుచ్ఛక్తిశాఖ 1961 మార్చిలో ప్రభుత్వ వశం

విజయవాడ, డిసెంబరు 24

విజయవాడ మునిసిపాలిటీ ఇంతకాలంగా నిర్వహించుతున్న విద్యుచ్ఛక్తి శాఖను 1961 మార్చి 25 వ తేదీనుండి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకోనున్నదని అధికార ప్రకటన వెలువడింది. (వి. వి.)

కాంగోకు డెన్మార్కు సహాయం

కోపెన్‌హాగన్, డిసెంబరు 23

డెన్మార్కు ప్రభుత్వం నేడు కాంగో ప్రజల తక్షణ సహాయార్థం 12 వేల 500 పౌన్ల స్టెర్లింగ్ ధనాన్ని మంజూరు చేసింది.

కాంగోకు ఆహారం, మందులు చేరవేసేందుకై ఐరాస ఆధ్వర్యాన ఒక డెన్మార్కు రవాణా విమానాన్ని కూడా ఉంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విమానంపై సరుకులు తీసుకొని వచ్చే మంగళవారం కాంగోకు బయల్దేరవచ్చు.

డగ్లస్ డిల్లన్

అమెరికా ఖజానా మంత్రిగా ఏర్పాటు

పామ్‌బీచ్ (ఫ్లోరిడా), డిసెంబరు 23

అమెరికా నూతన ప్రభుత్వంలో డగ్లస్ డిల్లన్ ఖజానా మంత్రిగా వుండడానికి ఐసెన్‌హోవర్ తనకు తెలిపినంతవరకూ ఎట్టి అభ్యంతరమూ లేవదీయలేదని అమెరికా నూతనాధ్యక్షులుగా ఎన్నికైన జాన్ కెన్నడీ నేడొక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ప్రస్తుతం అమెరికా ఉప విదేశాంగ మంత్రిగావున్న డిల్లన్‌ను నూతనమంత్రి వర్గంలో మంత్రి పదవిని అంగీకరించవద్దని ఐసెన్‌హోవర్ కోరినట్లు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ కెన్నడీ పై విధంగా చెప్పారు.

సప్తమసాహిత్యవారం బహుమతులు

1960 నవంబరు 1 నుంచి 10 వరకు సప్తమ సాహిత్య వారం సమధికోత్సాహంతో జరిగినందుకు సంతోషం. రు. 54,228 ల విలువగల పుస్తకాలు అమ్ముడు పోయాయి. ఇంత మొత్తం గత ఏ సంవత్సరంలోనూ అమ్ముడుపోలేదు.

ఈ సాహిత్యవారోత్సవంలో ముందు[illegible] నిలచిన జిల్లాలకు, దళాలకు, వ్యక్తులకు మా ప్రత్యేకాభివందనాలు తెలియజేస్తూ సంతోషపూర్వకంగా క్రింది బహుమతులు ప్రకటిస్తున్నాము.

విజయవాడ పట్టణం	వెండి షీల్డు
గుంటూరు జిల్లా మొదటి బహుమతి	రూ. 100/- విలువగల పుస్తకాలు
శ్రీకాకుళంజిల్లా రెండవ బహుమతి	50/-
నల్లగొండజిల్లా ,,	50/-
పశ్చిమ గోదావరి ,,	50/-
దళం : ఏలూరు మహిళాదళం	75/-
విజయవాడ 24 వ వార్డు	75/-
వ్యక్తులు : ప్రసాద్, శ్రీకాకుళం	40/-
సత్తి కృష్ణారెడ్డి, మారుటేరు	40/-
సూర్యనారాయణ, కనిగిరి	40/-
ఉప్పాడ రామారావు (దినపత్రికచందాలకు)	40/-

వారోత్సవంలో పాల్గొన్న వివిధ జిల్లా పార్టీకమిటీలకూ, యూనిట్లకూ, దళాలకూ, వ్యక్తులకూ మా ధన్యవాదాలందజేస్తున్నాం.

ఈ కృషిని ఆశీర్వదించి ఆదరించిన ప్రజానీకానికి ఇవే మా కృతజ్ఞతలు.

— ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యాలయం.

కాంగో సమస్యపై ఆఫ్రికాదేశాల సభ

జరిపేందుకు మొరాకో నిర్ణయం

రాబట్, డిసెంబరు 23

ప్రత్యేకంగా కాంగో సమస్యను గూర్చి చర్చించేందుకు కాంగో వ్యవహారాల్లో పాల్గొన్న ఆఫ్రికా దేశాల మహాసభ జనవరి నెలలో కాసబ్లాంకాలో జరుగనున్నది. దీనిని మొరాకో ఏర్పాటుచేస్తోంది. ఈ విషయాన్ని నేడిక్కడ మొరాకో సమాచార శాఖా మంత్రి తెలిపారు.

కాంగోలోని ఐరాస సైన్యంనుండి తన దళాలను ఉపసంహరించుకోవాలన్న మొరాకో నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందిగా ఐరాస కార్యదర్శి హామర్షెల్డ్ మొరాకోరాజు మహమ్మద్‌ను అర్థించారనిఆమంత్రి తెలిపారు. మొరాకో దళాలు ఉపసంహరింపబడ్డందువల్ల అది కాంగోపై తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ఆఫ్రికాదేశాల సాయంతో ఐరాస కాంగోలో నిర్వహిస్తున్న చర్యలు భగ్నమవుతాయని హామర్షెల్డ్ అన్నారని ఆమంత్రిచెప్పారు. మొరాకో జాతీయుడైన జనరల్ కెట్టానీని కాంగోలోని ఐరాస దళాలకు సర్వసేనాధిపతిగా నియమించడానికి అంగీకరించవలసిందిగా కూడా హామర్షెల్డ్ రాజును కోరారు.

బెల్జియం పార్లమెంట్‌లో సభ్యులమధ్య కొట్లాట

ప్రభుత్వ పన్నుల విధానానికి నిరసనగా సోషలిస్టుల తీర్మానం

బ్రస్సెల్స్, డిసెంబరు 23

బెల్జియం ప్రభుత్వం కాంగోలో తన ఆర్థిక నష్టాలను పూడ్చుకొనేందుకై పన్నులు పెంచుతూ, సాంఘిక సౌకర్యాలలో కోత తలపెట్టినందుకుగాను నేటిరాత్రి బెల్జియంపార్లమెంటు దిగువ సభలో ప్రభుత్వచర్యలపైఉద్రేకపూరిత చర్చజరిగింది. దానితో పోరుప్రారంభమయింది. ఫలితంగా సమావేశం ఆగిపోయింది. ఇలా వాయిదాపడ్డం ఇది మూడవసారి.

క్రిస్మస్ సెలవుల సందర్భంలో దేశంలో చాలాచోట్ల రైళ్ళ రాకపోకలు ఆగిపోయాయి. గ్యాస్, విద్యుచ్ఛక్తి, తంతి, తపాలా, మునిసిపల్ కార్యాలయాలలో పని బంద్‌అయింది. గత యుద్ధానంతరం మొట్టమొదటిసారిగా బెల్జియన్లు చాలా నిర్జీవమైన క్రిస్మస్ పండుగ ననుభవించనున్నారు.

"పొదుపు కార్యక్రమం" పేరుతో ప్రభుత్వం ప్రారంభించిన చర్యల (పన్నుల హెచ్చింపు వగైరాలు) పై జనవరి 3 వ తేదీనగాక వచ్చేవారం ఆ ప్రాంతంలో చర్చ ప్రారంభం గావాలంటూ ప్రతిపక్ష పార్టీయైన సోషలిస్టులు ఒక తీర్మానం ప్రతిపాదించగా పార్లమెంటులో ఈ పోరు ప్రారంభమైంది.

కేథలిక్కులకు చెందిన మాజీ కార్మికమంత్రి బిహోగ్నీ 1956 లో మాంసెల్లా గని ప్రమాదాన్ని ప్రస్తావించి, నాలుగు సంవత్సరాలనాడు 250 మంది కార్మికులు గని ప్రమాదానికి గురైనప్పుడు ఆ విషయమై చర్చించడానికి, పార్లమెంటు సమావేశం కావడానికి మీరు నిరాకరించిన విషయం జ్ఞాపకంవుందా అని సోషలిస్టుల నుద్దేశించి అన్నారు. దానిపై సోషలిస్టు సభ్యులు కోపంతో వెంటనే తమ స్థానాల నుండి లేచారు. మొత్తం 84 మంది సోషలిస్టులూ బిహోగ్నీ పైకి వెళ్ళబోయారు. ఈ లోగా కేథలిక్కులూ, లిబరల్ సభ్యులూ తమ స్థానాలనుండి లేచి సోషలిస్టులను నిరోధించ ప్రయత్నించారు. ఈదొమ్మీనిఆపివేసేందుకై సభాభటులు ప్రయత్నించగా సభ్యులమధ్య కుమ్ములాట ప్రారంభమైంది.

అంతకుముందు, ప్రభుత్వ పన్నుల విధానాన్ని విమర్శిస్తూ సోషలిస్టులు ప్రవేశపెట్టిన తీర్మానం ఓడిపోగా సభలో పెద్ద గందరగోళం ప్రారంభమైంది. ప్రభుత్వం రాజీనామా యివ్వాలంటూ సోషలిస్టులు కేకలు వేశారు. దానితో సమావేశం రెండుసార్లువాయిదా పడాల్సివచ్చింది.

నేటి గందరగోళం అంతా చూస్తూంటే, రెండు సంవత్సరాలుగా గద్దెపైనున్న కేథలిక్కు-లిబరల్స మిశ్రమ మంత్రివర్గ పునాదులు కదలినట్లు అవుపించింది. ప్రభుత్వ పన్నుల విధానంపై లిబరల్స్‌లో విభేదాలు వచ్చినట్లుకూడా తెలుస్తోంది.

'బెల్జియం ప్రధాని ఉరితీయా



బ్రస్సెల్స్, డిసెం

బెల్జియం ప్రభుత్వ పన్[illegible]నానికి వ్యతిరేకంగా దేశ[illegible] ప్రారంభమైన సమ్మె ఇం[illegible]లోని ఫెర్రీ రేవులకుకూడా [illegible]

దక్షిణ తూర్పు [illegible] జర్మనీ, స్విట్జర్లాండ్, [illegible]యిటలీలకు వెళ్ళే [illegible] పోయాయి.

ఇదిలావుండగా వందల[illegible]దార్లు దక్షిణ బ్రస్సెల్స్ రైల్వే[illegible] వద్ద గుంపులుగుంపులుగా చేరి "ఐస్కిన్స్‌ను (బెల్జియంప్రధాని) ఉరితీయాలి" అంటూ నినాదాలిచ్చారు. ఉక్కుటోపీలు ధరించిన సాయుధ పోలీసులు రైల్వేస్టేషన్‌లో కాపలా కాస్తున్నారు.

అంట్వర్ప్ రేవుకద్ద నేడు కూ[illegible] పోలీసులు కాపలా కాస్తున్నారు. రేవుకద్ద 100 నౌకలు సరకు[illegible] ఎత్తే, దించే కార్మికులు లేక ల[illegible] పడున్నాయి. దక్షిణ బెల్జియం హైనాట్ గను ఉన్నచోట[illegible] దార్లకు, పోలీసులకు మధ్య కొ[illegible] సంభవించిన కారణాన [illegible] ప్రభుత్వం కాపలా పెట్టింది.

రాజధాని బ్రస్సెల్స్[illegible] వందలాది పోలీసులు జీపులలో తిరుగుతూ పార్లమెంటు, రాజప్రాసాదం చుట్టూ, తదితర కీలకప్రాంతాలలోనూ గస్తీ తిరుగుతున్నారు.

రాజధానిలోనూ, తదితర కేంద్రాలలోనూ పోస్టు జవాన్లు తిరగలేక పోతున్నారు. టెలిగ్రాంలు తీసుకోవడంలేదు. అత్యవసరమైన వాటిని మాత్రమే టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వాళ్లు బుక్ చేసుకుంటున్నారు. తపాలా ఆఫీసులన్నీ మూతబడ్డాయి. బ్రస్సెల్స్ వీధులంతటా ఊడ్చేవారు లేక చెత్తా చెదారంతో నిండివున్నాయి.

అన్నామలైనగర్, డిసెంబరు 24

భారత వైజ్ఞానిక పరిషత్తు 26 వ వార్షికసభ మద్రాసులో విశ్వవిద్యాలయ భవనాలలో డిసెంబరు 27 వ తేదీన జరుగుతుంది. దీని అధ్యక్షులైన సర్ సి. వి. రామన్ కంటిపాపను గురించి అధ్యక్షోపన్యాస మిస్తారు.

ప్రభుత్వరంగంలో వాటాలమ్మాలనే ప్రతిపాదనను కేంద్రం నిరాకరించాలి

ప్రజలే కుతంత్రాన్ని భగ్నంచేయాలని విజ్ఞప్తి

'న్యూఏజ్' ప్రత్యేక విలేకరి

ప్రభుత్వరంగ పరిశ్రమల్లోగల వాటాలను అమ్మివేయాలన్న ప్రతిపాదనను ప్లానింగు కమీషను చాల తీవ్రంగా పరిశీలిస్తున్న దన్న విషయంలో ఇక ఏమాత్రమూ రహస్యములేదు. ఈవిషయం అప్పుడే పత్రికల కెక్కింది. ఈ విషయాన్ని ప్రప్రథమంగా బట్టబయలుచేసింది 'న్యూఏజ్' పత్రికే. కానప్పుడే విషయాన్ని ముందు ముందు ఇట్టి ప్రమాదం కలుగవచ్చునన్నట్లు గానూ, భారత ప్రభుత్వాని కధినేతగా శ్రీ నెహ్రూ ఉన్నంతకాలం యిటువంటిది జరగదన్నట్లుగానూ భావించబడింది. తీరా చూస్తే భారత ప్రజాభిప్రాయం జోక్యం కలుగజేసుకొని, అడ్డకపోతే, ఈ దుష్ట కుట్ర విజయవంతమయ్యే సూచనలు కన్పడుతున్నాయి.

నేడేర్పడిన ప్రమాదం ఎంత తీవ్రమైందో తెలుసుకునేందుకు జారిపోతున్న ప్రస్తుత పరిస్థితులకు దారితీసిన ఆ జరిగిన ఘటనలు చాలు. వీటినుండి ఇంకనూ మరింత తీవ్రమైన పరిస్థితులు ఏర్పడ గలవు.

అభివృద్ధి పొందుతూన్న ప్రభుత్వ రంగానికి కావలసిన రూపాయి వనరులను పెంపొందించు కోవడానికి, ప్రభుత్వరంగపు వాటాలను షేరు మార్కెట్టులో అమ్మక మొక్కటే మార్గమని భారతదేశం వస్తూన్న ప్రముఖ మసాఛూసెట్సు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (యం. ఐ. టి.) కి చెందిన ప్రొఫెసర్లు, అమెరికా స్పెషలిస్టులు నిర్ణీత పద్ధతిలో గత కొద్ది సంవత్సరాలుగా ఒత్తిడి చేస్తున్నారు. ఆ విషయం, ప్లానింగు కమిషనుతో సంబంధమున్న పరిపాలకులకూ, జాతీయార్థికవేత్తలకూ తెలుసు.

అమెరికా విదేశాంగశాఖా, ప్రపంచ బ్యాంకు అధిపతులే ఈ యం. ఐ. టి. ప్రొఫెసర్లు అన్నట్లుగా పరిచయం చేయబడ్డారు. వారి సలహా ప్రభావం 1954-55 సంవత్సరపు పార్లమెంటు అంచనాల కమిటీ 16 వ నివేదికలోనే కనుపించింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన పథకాన్నే ఆనాడు ఆ నివేదిక సిఫారసు చేసింది. అయినప్పటికీ, ఆనాడు ప్రభుత్వం అందుకు సిద్ధపడలేదు.

రెండవ లోక్‌సభ అంచనాల కమిటీ తన 19 వ నివేదికలో పైన [illegible]కాన్ని నొక్కిచెబుతూ తిరిగి సిఫారసు చేసింది. తా నంతకుపూర్వంచేసిన ప్రకటనల దృష్ట్యా, ప్రజాభిప్రాయం దృష్ట్యానూ ఆ పథకానికి ప్రభుత్వం తిరిగి అందుకు అంగీకరించలేదు.

అయినప్పటికీ, ఒత్తిడి ఉద్యమం కొనసాగుతూనే వుంది. ఆ సమస్యను కాంగ్రెసు పార్లమెంటరీ ఉపసంఘం సానుభూతితో పరిశీలించి "ప్రభుత్వపరిశ్రమలపై పార్లమెంటు పర్యవేక్షణ" అంశంపై 1959వ సంవత్సరంలో [illegible]ను సమర్పించింది.

[illegible] క్లిష్ట పరిస్థితి

[illegible] ప్రణాళికా కాలంలో [illegible] పెంపొందిన [illegible] రికార్డులు [illegible] తీయ ప్రణాళికకు [illegible] ఏర్పడేసరికి నిజమైన [illegible] ఏర్పడింది. ప్రభుత్వ [illegible] దేశీ ప్రయివేటు పెట్టు[illegible] సహాయాన్ని స్తే తృతీయ [illegible] విదేశసహాయాన్ని [illegible] సాధ్యమవుతుందని [illegible] బ్యాంకు ఈ సమయంలో [illegible] బందకొర్కెతో ముందుకు [illegible]చ్చింది. ప్రభుత్వరంగంలోని వాటాల నమ్మాలన్న 'భావాన్ని ప్రపంచ బ్యాంకు గట్టిగా [illegible] తూ పట్టుకూర్చొంది. [illegible]యాన్ని ఇష్టాగోష్ఠిలో నే [illegible] బ్యాంకు వెల్లడించిందను[illegible]

[illegible] ప్లానింగ్ కమీషను, [illegible] పరిపాలన శాఖాధిపతియైన [illegible] మజుందార్ నాయ[illegible] అధ్యయన సంఘాన్ని [illegible]ంది. ఆ సంఘంలో ప్లానింగు [illegible] కార్యదర్శి శ్రీ తార్లోక్‌సింగ్, [illegible]స్పెక్టివ్ డివిజనుకు చెందిన [illegible] పీతాంబరపంత్, అన్ని ఆర్థిక [illegible]త్రిత్వశాఖల పౌర కార్యదర్శులూ [illegible]లుగా ఉన్నారు.

[illegible] వారు తమ నివేదికలో ప్రభుత్వ [illegible]ంగానికి మాట సామెతగా సాను[illegible]తి ప్రకటించింది. అంతేకాదు; మన ఆర్థికవిధానంలోగల ప్రభుత్వరంగాన్ని [illegible]మ్మకానికి పెట్టాలన్న భారత, విదేశీ ప్రయివేటు పెట్టుబడిదారులు దీర్ఘకాలంగా గట్టిగా కోరుతూన్న కోర్కెను ఇంచుమించుగా అంగీకరిస్తూ వారు తమ నివేదికలో ప్రతిపాదనలు చేశారు.

ఈ 'అధ్యయన సంఘం' నివేదికను ఈ మధ్యనే ప్లానింగు కమీషను చర్చించింది. ఈ ప్రతిపాదనలకు ఏ ఒక్కరూ కూడా తమ నిరసనను తెలుపలేదంటే దేశం దిగ్భ్రమలో మునుగుతుంది.

అంతేకాదు; పైపెచ్చు, మంత్రివర్గం అంతిమనిర్ణయం తీసుకునేందుకుగాను, తమ సిఫారసులపై అంతిమ అభిప్రాయాన్ని తయారుచేయడానికి నిర్ణయం జరిగింది. అదీ ప్రస్తుత పరిస్థితి. ప్రస్తుతం బండి అక్కడ ఆగింది.

తెలివైన ఊసరవెల్లులు!

ప్రభుత్వరంగానికి చెందిన ఊసరవెల్లులు చాలనైపుణ్యంగలవి. 'అధ్యయన సంఘం' సమర్పించే రహస్య నివేదికను సమయానుకూలంగానే పత్రికల్లో పాక్కేట్లుచేశారు. 'హిందూస్థాన్ టైమ్స్' పత్రిక అక్టోబరు 29 న ఆ సంఘం చేసిన సిఫారసులను సంగ్రహంగా ప్రచురించిందిఅంతకన్నా వివరములతో ఉన్న ఆ సంగ్రహ నివేదికను 'న్యూస్టేట్స్‌మన్'పత్రిక నవంబరు 9వ తేదీన ప్రచురించింది.గుత్తపెట్టుబడిదారుల ఆర్థిక వారపత్రికల్లో ఆ నివేదికలో గల ముఖ్యాంశాలు ప్రచురితమయ్యాయి.

ప్లానింగు కమీషన్‌లోగల తమ ఏజెంట్లు భారతీయ పత్రికలు తమ సూచనలను బలపరిచాయని చెప్పుకోడానికి వీలుండేట్లుగా వారి పథకాన్ని బలపరుస్తూ, ప్రముఖ పత్రికలు అనేక సంపాదకీయాలు వ్రాశాయి.

ప్లానింగు కమీషను ఆమోదించిన సరైన సిఫారసులూ, ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గం ముందున్న సిఫారసులూ యివి:

1. ప్రభుత్వ రంగంలో నూటికి ఇరవై,ఇరవై అయిదువంతుల వాటాలు అమ్మాలి.
2. వ్యక్తిగత వాటాలు వంద రూపాయలు మొదలుకొని రు 2,500 వరకూ ఉండాలి. వాటాలకు పరిమితి రు. 2,500 లు.
3. ఈక్విటీ వాటాలను అమ్మాలిగాని, డిబెంచర్లను అమ్మరాదు.
4. స్టాక్‌ఎక్స్ఛేంజ్ మార్కెట్టులో ఈ వాటాలను అమ్మాలి. అవి సులువుగా ట్రాన్స్‌ఫర్ చేయుటకు వీలుండాలి. కాని ప్రభుత్వ రంగానికి వ్యతిరేకంగాఉన్న వారిచేతుల్లోకి ఆ వాటాలు పోకుండా నివారించడానికి గాను ఏ వాటా ట్రాన్స్‌ఫరునైనా నిరాకరించడానికి మేనేజిమెంటు హక్కును అట్టిపెట్టాలి.
5. ఇప్పటికే లాభాలు వస్తూన్న కొన్ని ప్రభుత్వ బస్సురవాణాసంస్థలు, హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ, సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ వంటి కంపెనీల వాటాల అమ్మకంతో ఈ పథకం ప్రారంభం కావాలి.

ప్రభుత్వ రంగంలోగల వాటాలన్నీ రాష్ట్రపతి పేరవున్నాయి. ఇప్పటి పరిస్థితి అది స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో ప్రభుత్వ వాటాలను అమ్మడం, ప్రభుత్వరంగం అంతం - ప్రారంభం కావడం అన్నమాట.

ఆర్థిక శాస్త్రంగురించి ఓనమాలు తెలిసిన వారితో ఈవిషయంపై చర్చ అవసరంలేదు. ప్రభుత్వరంగంపాత్రపై ప్రకటించబడిన అధికార విధానాలను, ప్రభుత్వరంగాన్ని సంరక్షించి, బలవత్తరం చేస్తారని ఆశించిన ప్లానింగ్ కమీషనుకు చెందిన సభ్యులూ, ప్రవీణులూలాంఛనంగా ఉల్లంఘించడమే. ప్రభుత్వం గతంలో రెండుసార్లు ఈ విధానాన్ని నిరాకరించింది. ఈ సూచనను వారిప్పుడు చేయడమంటే, కొండమీది నుండి ఒక అడుగు క్రిందికి దిగమనడమే.

ప్రయివేటు రంగానికి చెందిన ముఖ్య పత్రికలు 'ఈఅధ్యయనసంఘం' సిఫారసులనుఆహ్వానిస్తూ,సంతోషాన్ని ప్రకటిస్తూండడంలోనే, నేడెంతటి పెద్ద తిరోగమన విధానం దేశాన్నెదుర్కొన్నదో స్పష్టం.

పెట్టుబడిదారీ పత్రికల ప్రశంసలు

'అధ్యయన సంఘం సమర్పించిన నివేదికను ఆహ్వానిస్తూ "ఇది సరియైన చర్య" అని గోయంకా పత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నవంబరు 8 వ తారీఖున ప్రశంసించింది. ఈ సూచనను ఆమోదించాలంటూ వాదిస్తూ ఎందు కంగీకరించాలో కారణాన్ని హిందూ పత్రిక నవంబరు 4 వ తారీఖున యీ విధంగా వ్రాసింది:

"ఈ సూచనను ఆమోదించడంవలన కోరిన చాలా ఫలితాలు వస్తాయి." బిర్లా పత్రిక 'ఈస్టరన్ ఎకానమిస్టు' ఈ నివేదికను గురించి ఈవిధంగా ప్రశంసించింది: "ఈ నివేదిక విలువైన పత్రం." "ప్రభుత్వ యాజమాన్య సంస్థల్లో ప్రజలు పాల్గొనుట" అన్న శీర్షికతో ఆ పత్రికలో సంపాదకీయం వెలువడింది.

బ్రిటిషు పత్రిక "కేపిటల్" తన సంపాదకీయంలో నవంబరు 17 వ తారీఖున యీ విధంగా వ్రాసింది:

'అధ్యయనసంఘం' రిపోర్టుదాటవేసిన అంశాలూ, అందులోని లోపాలూ మాట అటుంచి, ప్రభుత్వ పరిశ్రమలకు కావలసిన పెట్టుబడిని ప్రజలవద్దనుండి ఆహ్వానించాలనే భావాన్ని బలపర్చినందులకు ఆనివేదికను అభినందించాలి."

తమకు కావలసిన పెద్ద విజయాన్ని సాధించిన తర్వాత, ప్రయివేటు పెట్టుబడిదారుల పత్రికలు, ప్రభుత్వం వద్దనుండి తమకు రానున్న దాన్ని దృఢతరం చేసుకునేందుకూ, మరికొన్ని సౌకర్యాలను రాబట్టుకునేందుకూ మరింత ఒత్తిడినీ, విమర్శనూ తెస్తున్నాయి. నవంబరు 9 వ తారీఖున 'దిస్టేట్స్‌మన్'పత్రిక తనసంపాదకీయంలో "ఈ నివేదిక ఒట్టిపిరికిది. అతి జాగ్రత్తతోనూ ఉన్న నివేదిక" అని వ్రాసింది. 'ట్రిబ్యూన్' పత్రిక ఆర్థిక విలేకరి నవంబరు 10 న ఈ విధంగా విమర్శించాడు: 'ఈ నివేదిక అస్పష్టమైంది. ఒక క్రమపద్ధతిలోలేదు. పరిశీలనలో ఉన్న అంశంచుట్టూ ఒక ఆదర్శ వలయం నల్లటంతో చర్చా చేసికగా తయారు చేసినట్లుంది."

నెహ్రూ భావం ఏమిటి?

కార్మికులు తాము శ్రమపడుతూన్న పరిశ్రమలో వారి భౌతిక ప్రయోజనాలను పెంపొందించుటద్వారా కార్మికులు, ఉద్యోగులుపాల్గొను లక్ష్యాన్ని సంపాదించుటన్న దానిని చెప్పి శ్రీ నెహ్రూగారు నచ్చజెప్పారు.

ఈపథకం ఆచరణలోపెట్టినపుడు, 'కార్మికులు, తదితర సిబ్బందినుండి' సంవత్సరానికి రు 30 కోట్లు పెంచవచ్చుననేది ఈపథకంలో గర్భితమై ఉంది. ఈ పథకం అసాధ్యమైనదనేది స్పష్టం.

ఈ పథకంపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'పత్రిక ఈ విధంగా వ్రాసింది "నెహ్రూ భావంలో ఆచరణరీత్యా కొన్ని చిక్కుల నెదుర్కోవలసి వస్తుంది." తాను సంపాదించుకునే చాలా కొద్దిసంపాదనలో ప్రభుత్వోద్యోగి ఏమైనా యివ్వనీయండి. 'తనకున్నదంతా యివ్వడానికి వెనకాడుతాడు'అని ఆ పత్రిక వాదించింది. ఆ వాదన సరైందికూడాను.

అయితే, 'అధ్యయసంఘం' నివేదిక కార్మికుల, ఉద్యోగుల సమస్యను దాటివెళ్ళింది. డబ్బున్న నూతన లోపాయికారీ భాగస్వామి తరగతిని సమీకరించాలనేది ఆ సంఘం కోర్కె,కాని అధునికరీతుల్లోపెట్టుబడిపెట్టడానికి ఆ తరగతి చాలా జాగ్రత్త వహిస్తుంది. ఈ బలహీనతను 'ఈస్టరన్ ఎకానమిస్టు' పత్రిక గుర్తించి ఈ విధంగా విమర్శించింది: "ఈ లోపాయి కారీగానున్న పెట్టుబడి వనరులేవో, ఈ నూతనవర్గ తరగతి ఏదో'అధ్యయసంఘం' వివరించలేదు." 'ది కేపిటల్' పత్రిక నవంబరు 17 న ఈ విధంగా విమర్శించింది. "ఈ నివేదిక అదనపు ఆదాయా లెక్కడనుండి వస్తాయో అన్న విషయంపై అస్పష్టంగా ఉండడం చాల విశేషం."

కార్మికులూ, ఉద్యోగులూ, గుట్టుగా ఉన్న చిన్న పెట్టుబడిదారులూ అన్నవి విచిత్రమైన మాటలే. ఎప్పుడైతే ఈ పథకం అమలులో పెట్టబడ్తుందో అప్పుడు ప్రభుత్వరంగం వాటాలూ తదితర వాటాలమ్మబడినట్టే అమ్మబడ్తాయి. ఏదోఆచరణరీత్యా ఆలోచింపదగ్గవన్నపేరుతో కొత్త వాదనలూ సమయానికి రానే వస్తుంటాయి.

నూటికి ఇరవై, ఇరవై అయిదు వాటాలు మాత్రమే అమ్మబడ్తాయన్నంతమాత్రాన ఊరట కల్గదు. బ్రిటిషు మానేజింగు ఏజెన్సీలు, తమకున్న కొద్దిపాటి వాటాలతోనే ఆ కంపెనీలను మేనేజ్ చేస్తున్నాయి

ఈ పథకం ప్రారంభం కావడం మంచిదని హిందూ పత్రిక వ్రాసింది

ఇ-కా ఎక్కువ కోర్కెలు

'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఎక్కువ కోర్కెలకై ఇంకా ఒత్తిడి చేస్తూ, ఈ విధంగా వ్రాసింది:

"ప్రభుత్వరంగంలో ప్రయివేటు పెట్టుబడిని రాబట్టడం అవసరమూ, వాంఛనీయమూ అయితే, పెట్టుబడిలో తక్కువ మేరకే ఎందుకు పరిమితం చేయాలో కారణం కన్పించదు." ప్రభుత్వానికి అధిక వాటాలుగా, నూటికి 51 వంతులుంచేచాలని ఆ పత్రిక వాదన.

ఒకో వాటా వందరూపాయలుగానూ, గరిష్ఠ పరిమితి రూ. 2500 లగానూ వాటా విలువ నిర్ణయించడమంటే, ఈ పథకం తప్పనిసరిగా కార్మికులనూ, ఉద్యోగులనూ దూరం చేయడమన్న మాటే. చివరకు 'ది కేపిటల్' పత్రిక కూడా, వందరూపాయలుగా వాటా విలువను నిర్ణయించడం 'బండి పట్టాలు తప్పడమే' నని వ్యాఖ్యానించింది. ఈ వాటా విలువ ఏవిధంగా చూచినా చిన్నదేమీకాదనీ, ఆ వాటా విలువను రు 25/- ల మేరకు చేయాలనీ 'ఈస్టరన్ ఎకానమిస్టు' పత్రిక వ్రాసింది.

వాటాలకు సులభమైన మార్కెట్టు లభ్యమవుతుందనీ, ట్రాన్స్‌ఫరు చేసుకోవచ్చుననీ ఈ నివేదిక ఏకగ్రీవంగానే హామీ యిచ్చింది. కాని, ఈ వాటాలు వృత్తి పెట్టుబడిదార్ల చేతుల్లోకి, ముఖ్యంగా ఒక ముఠా కేంద్రీకరణ క్రిందకు వెళ్ళకుండా ట్రాన్స్‌ఫర్లను నివారించు చర్యల విషయంలో వారి అభిప్రాయ భేదాలున్నాయి.

ఇది బహిరంగ సమస్యగానే మిగిలిపోవడమన్నది, ఈ పథకంలో గల ప్రమాదాన్ని మరింత పెద్దది చేస్తుంది. వాటాలకు సులభమైన మార్కెట్టును కల్పించడాన్ని ఈస్టరన్ ఎకానమిస్టు పత్రిక నొక్కి చెప్పింది. "వాటాలను ట్రాన్స్‌ఫరు చేయడంపై ఆంక్షలు విధించడం తెలివైన పని కాదేమో" అని 'ది కేపిటల్' పత్రిక వ్రాసింది. క్లిష్టమైన అధికార పద్ధతితో కూడిన అంక్షలను అమలులో పెట్టడం కష్టమవుతుందని 'స్టేట్స్‌మన్' పత్రిక వ్రాసింది.

వాటాల అమ్మకానికి ఎన్నుకున్న ప్రభుత్వ కంపెనీలు

వాటాలమ్మే పథకం, మూడు ప్రభుత్వ కంపెనీల వాటాలమ్మకంతో ప్రారంభమవుతుంది. ఆ కంపెనీలు, సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ, హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ, స్టేట్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్సు (రోడ్డు రవాణా సంస్థలు). ప్రారంభములో ఈ పథకం ఈ మూడు కంపెనీలకే పరిమితం చేయబడింది. అందుకు కారణమేమిటయ్యా అంటే? వాటికి ఇప్పటికే పెద్ద లాభాలు వస్తున్నాయి కనుక. వాటాలమ్మాలీ అంటే, సహజంగా సరైన లాభాలను హామీగా చూపాలి.

ఈ కీలక ప్రభుత్వ పరిశ్రమలు ప్రారంభించబడి, పూర్తిచేయబడడానికి పన్నులూ, ద్రవ్యోల్బణముల భారాన్నంతటినీ దేశంభరించింది. ఆ కంపెనీలు లాభాలార్జిస్తూన్న అక్షణంలోనే,వాటి వాటాలమ్మకానికి రావడమా!

భారత ప్రజలు భారమైన బరువులన్నింటినీ మోసినప్పుడేమో ప్రభుత్వరంగపు లాభాలన్నింటినీ ప్రభుత్వరంగాన్ని మరింత విస్తరింప చేయడాని కుపయోగింపబడునని హామీ యివ్వడమా? ఆ లాభాలను ఉద్యోగ వసతులెక్కువ చేయడానికి, జాతీయసంపద నెక్కువ చేయడాని కుపయోగింపబడునని చెప్పడమా? తీరా సామాన్య ప్రజల భౌతిక జీవనం అభివృద్ధి చెందేరోజు వచ్చేసరికి, ఆ హామీలన్నీ బూటకాలు కావడమా? ఏమిటీ దారుణం?

నిజమైన ప్రమాదం

ఒకసారి ఎప్పుడయితే ప్రభుత్వ పరిశ్రమలవాటాలు అమ్మకానికి మార్కెట్టులో పెట్టడాని కనుమతించడం జరుగుతుంతో, చివరకు మొత్తాన్ని ప్రయివేటు రంగాని కమ్మివేయడాన్ని నిరోధించడం అంత సులభంకాదు. పెట్టుబడిదారీ ఆర్థికసూత్రాలు కఠినమైనవి. ప్రమాదంఏవిధంగావాస్తవమో,

(మిగతా 6 వ పేజీలో)

'నిరీక్షణ'

చిత్రకారుడు, శ్రీ ద్రోణాదుల పెంచలరావు

సీరియల్ నవల

సినీ జీవిత చిత్రణ

కిషన్ చందర్...

పేకముక్కలు

తెనుగు: శ్రీ అట్లూరి పిచ్చేశ్వరరావు

పూర్వకథ

[బొంబాయి నగరంలో నవభారత ప్రొడక్షను ఆఫీసుంది. చిత్రంలో పాత్రలకోసం ఎక్‌స్ట్రా తారలు కునికిపాట్లు పడుతున్నారు. వారిలో రఫియా కూడా ఉంది. అయన తీసిన చిత్రాలకు డబ్బు వచ్చింది గనుక జోషి పెద్ద దర్శకుడయిపోయాడు పేకాడుకుంటూనే ఆయన కొత్త చిత్రానికి పేరుపెట్టాడు. ప్రొడ్యూసర్ భేతాళభాయి ద్వితీయ భార్య శ్రీమతి, చౌకగా యిద్దరు కొత్త హీరోయిన్లను బుక్‌చేస్తోంది. తరువాత వారిద్దరూ తాజ్ హోటలుకు వెళ్ళారు. అక్కడ రాజలత తన దర్పాన్ని ప్రదర్శిస్తుంది. యింటికి తిరిగి వస్తారు.]

ఆనంద్ మంచి అందగాడు అతన్ది జమీ గ్రామం. అతని అందానికి కారణం ఆతని తలిదండ్రులు. అతన్ని చెప్పినమాట వినే నాగరికనవయువకుడిగా తయారుచేసేందు కతని తల్లిదండ్రులు చాలా డబ్బుఖర్చుపెట్టారు. ఔనుమరి; కొందరు తాజ్ మహల్ నిర్మిస్తే, కొందరు ఆనంద్‌ని తయారుచేసుకుంటారు.

ప్రతి తండ్రీ తన సంతానంలో తన ప్రతిబింబాన్ని చూచుకుంటాడు. పుత్ర సంతానమైతే మరీనీ. ఆనంద్ తండ్రి రిటైర్‌డ్ సెషన్సు జడ్జి. ఆనంద్ కనీసం హైకోర్టు జడ్జయినా కాకపోతే యెట్లా? అందుకని, కొడుకు బియ్యేప్యాసుకాగానే, లా కాలేజీలో చేరితే బావుంటుందని ఆయన వుద్దేశం. తర్వాత తన పూర్వ స్నేహాల్ని పురస్కరించుకుని, నెమ్మది నెమ్మదిగా ఒకనాటికి.... కాని, ఆ 'ఒకనాడు' రానే లేదు; అందు చేత ఆ పితృహృదయంలో కోరిక అలాగే వుండిపోయింది, నెరవేరలేదు; ఆయన అలాగే పరమపదించారు. మానవుడు అద్దాలు తయారుచేసుకుంటాడు, తన ప్రతిబింబం చూచుకునేందుకు; మానవుడు మానవుల్నెందుకు తయారుచెయ్యడో? తన బిడ్డ దేహంలో, గడచిన దినాల నీడలు చూచుకుంటాడు; భావి చిత్రాన్ని చూడడు ఎందుకనో? ఆనంద్ తండ్రి, ఆనంద్‌లో చూచుకున్న ప్రతిబింబాలు వేరు; ఆనంద్ కంటూన్న కలలు వేరు. ఔను, ఒక్కో మనిషి హృదయం ఒక్కోవిధంగా వుంటుంది. ఆ హృదయమే అతని అద్దం. ఆ అద్దంలో యింకో వ్యక్తి తన ప్రతిబింబం చూచుకోవడం సాధ్యంకాదు. ఎవరి అద్దంలో వారు తమ తమ ప్రతిబింబాల్ని చూచుకోవడం మంచిది. చాలామంది తండ్రులీ సత్యాన్ని గుర్తించరు. కొడుకుల హృదయాల్లో తమ ప్రతిబింబాల్ని చూచుకోవాలనుకుంటాడు. అది పొరపాటు. ఇకా పొరపాటువల్ల కలిగే ఫలితాన్ని జీవితాంతం అనుభవించుతూనే వుండాలి; తప్పదు. ఆనంద్ తండ్రిగాని, ఆయన దేహాంతం తర్వాత తల్లిగాని ఆనంద్ హృదయంలోకి తొంగిచూస్తే నిశ్చేష్ఠపోయేవారే. అతన్ని గురించి వాళ్ళిద్దరూ ఎన్నో కలలుకన్నారు. కాని ఆనంద్‌కన్న కలలలో ఆ తలిదండ్రుల కలలుఛాయలంతగూడా లేవు. నాఅద్దం యితరుల అద్దాల్లా యెందుకుండాలి అనుకునేవాడు ఆనంద్ తరచు. "నేనొక ప్రత్యేకవ్యక్తిని! అద్దాన్ని కాదు!!" అనుకునేవాడు. మొదట్లో అతనికి వ్యాయామం అంటే బాగా యిష్టంగా వుండేది; పెద్దవాడైంతర్వాత జిమ్నాస్టిక్స్‌టీచరు కావాలని. ఇంకా పెద్దవాడైంతర్వాత సైన్యాధిపతి (జనరల్) ఐతేబావుంటుందనుకున్నాడు. ఇవన్నీ వయసురాకపూర్వంవున్న కోరికలూ, కన్నకలలూనూ. వయసొచ్చింతర్వాత క్రీగంటిచూపుల రుచిమరగింతర్వాత, నునుసిగ్గు దొంతరల అంతర్యం తెలుసుకున్న తర్వాత,మత్తెక్కించే తియ్యనితలపులవలపులతో పరిచయం ఏర్పడిం తర్వాత, సినిమాల్లో హీరోనైతే బావుంటుం దనుకున్నాడు. జిమ్నాస్టిక్స్‌టీచరై యేమిటి ప్రయోజనం. కసరత్తుచేసిచేసి నీరుకారిపోవాలి. సైన్యంలోచేరి జనరల్ కావడంఅంటే మాటలా?ముందుసైన్యంలోకి రిక్రూట్ కావాలి. తర్వాత "లెఫ్ట్, రైట్, రైట్, లెఫ్ట్" అంటూ కదంతొక్కాలి; చెయ్యాలి; అంచెలంచెలుగా ప్రమోషన్లు ఏనాటికి కావాలి? ఈ లోపుగా ఏదైనా పొరపాటు జరిగితే, మళ్ళీ కంబళి వేసినట్టే! వీటిలో పోలిస్తే, సినిమాలో హీరో యెంత మంచిది! ఎంత తేలిక!! జమీ గ్రామంలో ఎక్కడచూచినా తన అందాన్ని గురించిన చర్చలే; తనంటే యెంత మోజు! ముక్కుముఖం యెరగని ఆడపిల్లలు, మాట్లాడియెరగని స్త్రీలు, కళ్ళు మూసుకుని, లోకం సంగతి మరచిపోయి, వివేకంలేకుండా వుత్తరాలూ, ప్రేమలేఖలూ రాస్తున్నారే! దొంగచాటుగా ప్రేమ కలాపాలు సాగించేస్తున్నారే! సినిమాల్లోనూ యింతేగదా? ఆదినుంచి అంతంవరకూ ప్రేమిస్తూ పోవడం, ప్రేమగీతాలు పాడడం, ప్రేమలేఖలు రాయడం, ప్రేమాశ్రువులు రాల్చడం, ప్రేమచావులు చావడం, లేకుంటే ప్రేమ పెళ్ళిళ్ళు చేసుకోవడం. ఎటు చూచినా ప్రేమే! దీనిముందా జిమ్నాస్టిక్కూ, సైన్యాధిపత్యమూ బలాదూర్!! ఈ ఆలోచనల్తో ఆనంద్ హృదయం వుప్పొంగిపోయింది. సినిమాలో 'హీరో'ని కావలసిందేనని నిశ్చయం చేసుకున్నాడు.

అందుకనే, బియ్యేప్యాసు కాగానే ఆనంద్ బొంబేకి పారిపోయాడు, యింటిదగ్గర విధవతల్లిని వొంటరిగా వదిలేసి. జమీగ్రామం చాలా చిన్నది. ఇక్కడుండే అవకాశాలు తక్కువ. అలెగ్జాండరు చక్రవర్తిని జానెడు అటస్థలంలోనిర్బంధిస్తే వుండగలడా? ఇంత పెద్దప్రపంచం, రమ్మనినాలుగుదిక్కులనుంచి చేయెత్తి పిలుస్తోందే! అంచేత మన అలెగ్జాండర్ చక్రవర్తి బొంబే వెళ్ళాడు, జమీగ్రామం వదిలేసి.

ప్రతియేటా పనికోసం, వేలాదిజనం వస్తూంటారు బొంబే నగరానికి; అందులో తప్పులేదు. ఒక రాపాలనుకుంటే ఆగేదీకాదు ఆ ప్రస్థానం. బొంబే బహు గొప్పనగరం. ఇండియాలోకల్లా గొప్పపట్టణం. పెద్ద వ్యాపారకేంద్రం. నిరుద్యోగులపాలిటి అయస్కాంతం. ఎక్కడెక్కడున్న మనుష్యుల్నీ తనవైపు యిట్టే ఆకర్షించుకుంటుంది. ప్రతి దేశంలోనూ, యిలాంటి అయస్కాంతాలున్నై. పెద్ద పెద్ద పరిశ్రమలున్న చోటికి, ఫ్యాక్టరీలున్న చోటికి,వ్యాపారాలున్న చోటుకి, బయటి జనం రాకతప్పదు. ఆ అయస్కాంతం దగ్గరకి యినుపముక్కలు పరుగెత్తినట్టు, యిలాంటి చోట్లకి బయటిజనం పరుగెత్తుకొస్తారు; తల్లిదండ్రుల ఆకాంక్షలమీద నుంచి అడుగు లేసుకుంటూ, మంచికోరేవారి మాటలు మరచిపోయి, స్నేహితుల హృదయాలు చిందరవందరచేసి, ప్రియుల కన్నీళ్ళు కాల్వలుకట్టించి, అంనరూ-ప్రతిబింబాలు చూచుకున్న అద్దాలు బద్దలుకొట్టి .... పరుగెత్తుకొస్తారు. ఆనందూ వస్తాడు, అహ్మదూ వస్తాడు, డేవిడూ వస్తాడు, కృపాల్‌సింగూ వస్తాడు. జోహారా వస్తుంది, సుశీల వస్తుంది, సావిత్రీ వస్తుంది. కొందరు పస్తులుపడుకొస్తే, మరికొందరు అస్తావిస్తూ రేయిడుకునీ, వందో, రెండువందలో పట్టుకునీ వస్తారు. కొందరు నగలు దొంగిలించుకుని వస్తారు, మరికొందరు మనసులు

(మిగతా 8 వ పేజీలో)

విశాలాంధ్ర

ప్రకృతి వింత:

తేనెటీగ జీవిత విశేషాలు

తేనెటీగ నూరు గ్రాముల తేనె ఉత్పత్తి చేయాలంటే పదిలక్షల పువ్వులపై వ్రాలవలసి ఉంటుంది

◆ ◆ ◆

తేనెటీగ గంటకు అరవైఅయిదు కిలోమీటర్ల (40 మైళ్ళు) వేగంతో ప్రయాణం చేస్తుంది

◆ ◆ ◆

రాణి ఈగ ఇతర ఈగలను వేటినీ కుట్టదు. దాని రెక్కలు కత్తిరించటానికి పూనుకున్నప్పుడు కూడా మానవుణ్ణి కుట్టదు కాని మరొక రాణి ఈగ కనపడితే దానితో యుద్ధం చేస్తుంది. తన ముల్లుతో పొడిచి చంపుతుంది.

◆ ◆ ◆

ఒక కిలోగ్రాము తేనె తయారు కావాలంటే, ఈగ, లక్షా ఇరవైవేల నుండి లక్షా ముప్పైవేలసార్లునెక్టారును (మకరందాన్ని) తన పొట్ట నింపుకు రావాలి

అంటే తేనె తుట్టెకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో పువ్వులు వుంటే, ఈగ మూడు లక్షల అరవై వేల నుండి నాలుగు లక్షల యాభైవేల కిలోమీటర్ల దూరం మొత్తం ప్రయాణం చేయవలసి వుంటుంది అంటే భూమధ్యరేఖకంటే ఎనిమిదిన్నర నుండి పదకొండు రెట్లు ఎక్కువ దూరమన్నమాట.

◆ ◆ ◆

తేనెతుట్టెలో రాణిఈగ మాత్రం పిల్లలు అయ్యే గ్రుడ్లను, రోజుకు వెయ్యినుండి రెండువేలకు పైగా పెడుతుంది

రాణి ఈగ అయిదు లేక ఆరు సంవత్సరాలు జీవిస్తుంది.

పోతు ఈగలు మూడు మాసములు మాత్రం జీవిస్తాయి.

కూలి ఈగ వాతావరణాన్ని బట్టి ఎనిమిది మాసములవరకు జీవిస్తుంది.

◆ ◆ ◆

రెండవ యుద్ధానికి పూర్వం సోవియట్ రష్యాలో కోటితేనెటీగల కుటుంబాలను పెంచేవారు. యుద్ధకాలంలో దాదాపు ఇరవైలక్షల తేనెటీగ కుటుంబాలను జర్మనులు నాశనం చేశారు

ఈనాటికీ తేనెటీగల పెంపకంలో రష్యాదే అగ్రస్థానం

* * *

తేనెటీగల కుటుంబంలో ఒక రాణి ఈగ వందలలో పోతు ఈగలు, కూలి ఈగలు మాత్రం లక్షగాని, అంతకు పైగాగాని ఉంటాయి

పోతుఈగలు వసంతకాలం, వేసవి కాలాలలో తేనె త్రాగుతూ, సోమరులుగా తిరుగుతూ ఉంటాయి ఆకు రాలుకాలం వచ్చేసరికి కూలిఈగలు పోతుఈగల్ని బయటకుతరిమివేస్తాయి.

* * *

పుట్టిన మూడోరోజునుండి కూలి ఈగ పనిచేయుటం ప్రారంభిస్తుంది. పని ప్రారంభించిన మొదటి ఆరు రోజులు, కాబోయే తమ చెల్లెళ్ళకు ఆహారం పెట్టాలి ఆ ఆరురోజుల లోనూ ప్రతిగుడ్డుదగ్గరకు దాదాపు పదువేల ఎనిమిదివందల యాభైసార్లు వెళ్తుంది

శ్రీ శ్రీ!!

నిష్ఠల
వెంకటరమణమూర్తి

నీ ధ్వనిలో ప్రగతిని విని
లేఖినిలో స్వగతిని గని
నిద్రాణపు స్వయం శక్తి
నీ పిలుపుకు జలదరించి
ఋజుమార్గపు రాజవీధి
విన్యాసం ప్రదర్శించి
తెలుగునాట యువలోకం
సమరానికి కదిలించి
భీతిపైన లేమిపైన
మారణ యజ్ఞాల పైన
నిరంతరం తరం తరం
శాంతికి సాగే సమరం
అగ్రగామి యువలోకం
వెరపెరగని రౌతు దళం
సమీకరణ సమ్మాదరణ
సరస హృదయ వశీకరణ
రుధిరోత్సుక సమరగీతి
మధురగళం నీ సొమ్మై
అనవరతం నిలుస్తుంది
అజ్ఞానపు చీకటిలో
మధ్యాహ్నం సృష్టిజేసి
ప్రతిమూలా వెలుగురేఖ
ప్రసరించిన సూర్యుడివై
'జనతా కల్యాణానికి
శ్రీ శ్రీ వియ్యంకుడు'
తేట తెలుగు మేటి కవిత
నాధుడివై నానుడివై
కలకాలం పాటపాడు
తొలకరివై యెదల బీడు

దుఃఖబంధం



చిత్రకారుడు: శ్రీ కావాడ కృష్ణ



ఆసియా - ఆఫ్రికా ఫిలిం ఉత్సవం

ఈమధ్య బొంబాయిలో ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సంఘం తృతీయ జాతీయ మహాసభ జరిగిన సందర్భంలో ఆసియాఆఫ్రికా ఫిలింఉత్సవంజరిగింది. ఉత్సవాన్ని కేంద్ర ఆహార మంత్రి పాటిల్ ప్రారంభించారు. ఆసియా-ఆఫ్రికా దేశాలనుంచి 12 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఉత్సవంలో సోవియట్ యూనియన్ ప్రదర్శించిన "లైలా మజ్నూ" బాలే చిత్రం ప్రేక్షకులను ఆకర్షించింది. తజకిస్తాను స్టూడియోలో నిర్మించబడిన ఈ చిత్రం దృశ్య కావ్యం వలె ఆహ్లాదకరంగా వుంది. "అయిదు సువర్ణ పుష్పాలు" అనే చైనా చిత్రం "మనానూలు శిఖరారోహణ" అనే జపాను చిత్రం "భావి భాగ్యోదయం" అనే ఐక్య అరబ్ రిపబ్లిక్ చిత్రం, ఘనా, కాంగో, సూడాన్, పాకిస్తాను దేశాల చిత్రాలు ఉత్సవంలో ప్రదర్శితమైనాయి.

ఉత్సవ నిర్వాహక సంఘానికి అధ్యక్షుడుగా దిలీప్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రాజబాన్స్ ఖన్నా, కార్యదర్శులుగా టికేకర్, బి. డి. గాగ్రా, జగ్ మోహన్‌లు పనిచేశారు.

కిర్లోస్కర్
యింజన్లు, క్రషర్లు, వాటి విడిభాగములు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి
శ్రీ వీరభద్ర ఐరన్ ఫౌండ్రి,
ఆసివిరెడ్డిపేట, నిడదవోలు. (ప. గో.)
కిర్లోస్కర్ యింజన్లకు మేము [illegible]

ఎద్దు పోయినది
ఆచూకి తెల్పినవారికి బహుమతి
17-12-60 వ తేది శనివారంరాత్రి యీక్రింది గుర్తులుగల నా ఎద్దును ఎవరో తోలుకుపోయారు దొరది. సప్పితల. సుమారు 4 కొర్లు. వెన్ను పూసపైన గొల్పుసమచ్చ. ముందు కుడికాలు గిట్టలు దగ్గర పైన వాతలు వుంటాయి. ఈక్రింద [illegible] ఆచూకి తెల్పినవారికి తగిన బహుమతి యివ్వబడును
మోటూరి వెంకటేశ్వరరావు,
మండపాడు. గుడివాడ.

గుంటూరులో
4-1-61 బుధవారం
హజరత్ కాలేమస్తాన్
షావలియాగారి
ఉరుసు
ఉత్సవములు బహువేడుకగా జరుపబడునుగాన ప్రజలెల్లరు రా ప్రార్థన
ధర్మకర్త. రావి బావాజిమస్తాన్

నాకాస్
నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30సం॥ల పరిశోధనా ఫలితముగాలభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింప జేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 డా॥ రు. 3-75 పోస్టేజి ప్రత్యేకం.
ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ - 2.

మెషినరి
ఇన్‌డస్ట్రీకి తక్కువ వేగముగల క్రూడ్ ఆయిల్ ఇంజన్లు, 6/7, 8/9, 11/13 H. P. పెట్రోలు మరియు డీసెల్‌తో నడుపబడు జనరేటింగ్ సెట్లు, బ్రిగ్స్ & స్ట్రాటన్, బ్లుడైమండ్, జె. ఏ. పి. (J. A. P.) విన్ కన్ పిన్ ఇంజన్లకుక్కు విడిభాగములు, మరియు స్టార్టరుతో సహా సీల్వరల్ కేజ్ మరియు స్లిప్‌రింగ్ మోటర్లు రెడీస్టాకువద్ద దొరకును. వ్రాయండి: నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్, 1/11౦ ఎట్టిబోలుచెట్టివీధి, పి. బి. నెం. 1939, మద్రాసు-1.

స్వీడిష్ ఫిలిం ఉత్సవం

ఈల 8,9,10 తేదీల్లో బొంబాయిలోను, 13,14,15 తేదీల్లో ఢిల్లీలోను స్వీడిష్ ఫిలిం ఉత్సవం జరిగింది. ప్రఖ్యాత డైరెక్టరు, ఇంగ్‌మార్ బెర్గ్‌మాన్ నిర్మించిన "సెవెంత్ సీల్" బస్తర్ లోని ఆదివాసుల జీవితాన్ని చిత్రించే "వేణువు, విల్లు" మరికొందు డాక్యుమెంటరీ చిత్రాలు ప్రదర్శించబడ్డాయి.

మద్రాసులో ఫిలిం ఇన్‌స్టిట్యూట్

బ్రిటిషు ఫిలిం ఇన్స్టిట్యూట్ పద్ధతిపై మద్రాసులో ఒక ఫిలింసంస్థను ప్రారంభించాలని మద్రాసు ప్రభుత్వం తలపోస్తున్నట్లు తెలుస్తోంది. బ్రిటిషు ఫిలిం ఇన్స్టిట్యూట్‌కు సంబంధించిన వివరాలను ఈ మధ్య మద్రాసుకు వచ్చిన ఆ సంస్థ డైరక్టరు జేమ్సు క్విన్ నుంచి ప్రభుత్వం సేకరించింది.

మద్రాసుకు ఐరాస ఫిలిం నిపుణులు

ఐరాస సాంస్కృతిక సంస్థ తరఫున కొంతమంది ప్రొఫెసర్లు త్వరలో మద్రాసుకు రానున్నారని, దక్షిణ భారత చిత్రాల సాంకేతిక ప్రమాణాలను మెరుగుపరచేందుకు వీరు సూచనలు చేస్తారని తెలుస్తోంది.

సారథి చిత్రోత్సవం

28 వ తేదీన విజయవాడ విజయా టాకీస్‌లో సారథివారి చిత్రోత్సవం రైతుబిడ్డ చిత్రంతో ప్రారంభమైంది. తర్వాత వరుసగా మాలపిల్ల, రోజులు మారాయి, గృహప్రవేశం మొదలగు చిత్రాలు ప్రదర్శిస్తారు.

రాజశ్రీవారి ప్రథమ హిందీ చిత్రం

గుజరాత్ లో ప్రసిద్ధిగాంచిన నాటకం "సంస్కారలక్ష్మి" అనేకథను తమ మొదటి హిందీ చిత్రమునకు కథావస్తువుగా రాజశ్రీ ప్రొడక్షన్స్ మద్రాస్‌వారు ఎన్నుకున్నారు. దీనిలో నాయికగా నటించుటకు ప్రముఖతార మీనాకుమారితో ఎగ్రిమెంటు జరిగింది.

ఇల్లాలు యింటిని స్వర్గంగా మార్చగలదనే సత్యాన్ని నిరూపించే కథావస్తువు. నాయక పాత్రకు ప్రదీప్ కుమార్‌ను సెలెక్టుచేయటం కూడ జరిగింది. అన్నిటికిమించి ఇందులో అశోక్ కుమార్ నటిస్తున్నారు. అయితే చిత్రానికి యింతవరకు పేరు నిర్ణయం కాలేదు. డైరెక్షన్ ఫణిమజుందార్.

అన్నపూర్ణావారి వెలుగు నీడలు

అన్నపూర్ణావారి వెలుగు నీడలు జనవరి 7 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ అంతటా విడుదలకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇందులో నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, జగ్గయ్య, రంగారావు, గిరిజ, రాజసులోచన, సూర్యకాంతం నటించారు. ఈ మధ్యనే సాతనూరు డాం వద్ద అవుట్ డోర్ దృశ్యాల షూటింగ్ జరిగింది.

విక్రమ్ వారి పెళ్ళి తాంబూలం

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారు యీసారి సాంఘిక చిత్రం "పెళ్ళి తాంబూలం" నిర్ణయించుకున్నారు. ఇందులో రమణమూర్తి, జమున, నటిస్తున్నారు. దర్శకత్వం బి. యస్. రంగా.

రామకృష్ణావారి టాక్సీరాముడు

రామకృష్ణా వారు తమ చిత్రం పేరు టాక్సీరాముడుగా నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది. ఇందులో జగ్గయ్య యన్. టి. రామారావు, దేవిక నటిస్తున్నారు.

ఆర్. ఆర్ పిక్చర్స్‌వారి ఇంటికి దీపం ఇల్లాలు

ఆర్. ఆర్. వారి సాఘింక చిత్రం 'ఇంటికి దీపంఇల్లాలు' సంక్రాంతికివిడుదల కావచ్చును. ఇందులో యన్. టి రామారావు, బి. సరోజాదేవి, ఇ. వి. సరోజ, రమణాచలం, కన్నాంబ, వగైరా ప్రముఖ తారాగణం నటించారు. విజయాపిక్చర్సు, విజయవాడ డిస్ట్రిబ్యూటర్సు.

లలితకళా నికేతన్‌వారి భక్త జయదేవ్

ఈ చిత్రములో అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, నాగయ్య మొదలగు నటీనటులు పాల్గొన్నారు. దర్శకత్వం. రామారావుగారు, సంగీత ప్రాధాన్యత గల చిత్రం.

విజయావారి డిస్ట్రిబ్యూషన్.

చిత్రాల సమీక్ష :

"మా బాబు"

ఆస్పత్రిలో కాన్పుకోసం వచ్చి కన్న బిడ్డను కోల్పోయి ప్రమాదావస్థలో ఉన్న ఒక తల్లివద్ద ఆమె ప్రాణసంరక్షణార్థం ఆమెకు తెలియకుండా, కన్నతల్లి మరణించిన తన బిడ్డను అట్టిపెట్టి మమకారంకొద్దీ ఆ బిడ్డచుట్టూ తిరుగుతూ లోకానికి ఎబ్బెట్టుగా అగుపించిన డాక్టరుకూ - ఆ బిడ్డ తనబిడ్డేననుకొని పెంచి పోషిస్తున్న తల్లికీ మధ్య పొటమరించిన బాధా మనఃక్లేశాల సమ్మేళనాన్ని ప్రగతీ ఆర్ట్ ప్రొడక్షన్సు వారి 'మాబాబు' చిత్రం బహు చక్కగా చిత్రించింది.

నిర్మాతలు హిందీలోని "చిరాగ్ కహాఁ, రోషనీకహాఁ" కథ ననుసరించి దీన్ని నిర్మించారు.

మరీ పొడుగూగాక, మరీ చిన్నదీ గాక దాదాపు 14,500 అడుగుల పొడవులో అన్ని విధాలా రాణించే చక్కని చిత్రంతీసి, డైరెక్టరు శ్రీతాతినేని ప్రకాశరావుగారు ప్రేక్షకుల్ని బాగా మెప్పించారు.

హాస్యాన్నీ, వినోదాన్నీ గుప్పించి ప్రేక్షకుణ్ణి లాక్కుపోతూనే, మానవ బలహీనతలను పసిగట్టి వాటిపై సమ్మెటపోటువేస్తూ కంటనీరు పెట్టిస్తున్న దర్శకుని ప్రతిభ చిత్రం పొడుగూనా తొంగిచూస్తూనే వున్నది.

ఆనంద్ (నాగేశ్వరరావు) అశోక్ నర్సింగ్ హోంలో పనిచేస్తున్న పేరుగల డాక్టరు. ఆ నమ్మకంకొద్దీ ఒక భాగ్యవంతురాలు (కన్నాంబ)- గర్భిణీగా ఉన్నప్పుడు భర్తపోయిన తన వితంతు కోడలు రత్నను (సావిత్రి) కానుపు కొరకు డాక్టర్ ఆనంద్ వద్దకు తీసుకొస్తుంది. సరిగా అదే సమయంలో ఆనంద్ భార్య కూడా మగబిడ్డను ప్రసవించి మరణిస్తుంది. ఆ ఒక్క బిడ్డే తనజీవితాధారమని నమ్మిన రత్న, బిడ్డ మరణవార్తను వింటే ఇక బ్రతకదని గుర్తించి తన కన్నబిడ్డను ఆమెబిడ్డ అనిచెప్పి డాక్టరు ఆనంద్ యిచ్చేస్తాడు.

తనకు కలిగిన దుఃఖంకొద్దీ ఆనంద్ నాళ్లేళ్లపాటు మనశ్శాంతి కొరకు అటుఇటూ తిరిగిమరలా నర్సింగ్ హోం చేర్తాడు. మమకారంకొద్దీ రాజు (తనబిడ్డ)ను చూడ్డానికి తరచు రత్న యింటికి రావటంతో లోకాపవాదానికివెరచి యిక యింటికిరావద్దని రత్న అత్తగారు డాక్టరును నిషేధిస్తుంది.

నర్సింగ్ హోంలో కొత్తగా చేరిన నర్సు మాయ (ఎం. వి. రాజం) ఆనంద్‌ను పెళ్ళిచేసుకోవాలని వల పన్ని, తప్పనిస్థితి కల్పించి జయిస్తుంది. కాని దాంపత్యం సుఖంగా వుండటంలేదు. ఆమెకు సంతాన యోగ్యతాలేదు. తానువద్దన్న అమ్మాయిని పెండ్లిచేసుకొన్నాడన్న కోపం కొద్దీ ఆనంద్ తండ్రితన ఆస్తికి వారసుడుగా మనుమణ్ణి నియమిస్తూ విల్లు వ్రాస్తాడు. మాయ, ఆస్తిమీద మమకారంకొద్దీ రాజు ఆరాతీయించి, కోర్టులో దావావేసి రాజును రత్న నుండ వేరుచేసి యింటికి తెస్తుంది. కాని రాజు పారిపోతాడు. అతణ్ణి వెదుక్కుంటూ వెన్నాడి, తారుపీపాల దొంతరమీద ఎక్కి పీపాలుదొర్లి మాయ మరణిస్తుంది. డాక్టర్ ఆనంద్ అతన్ని రత్నకప్పగిస్తాడు. ఇదీ కథ.

చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి ఎంతో గంభీరంగానూ, చక్కగానూ నటించారు. రేలంగి మంచి హాస్యంతో-కేసుల్లేని వకీలుగా-కడుపుబ్బేటట్లు నవ్వించారు. అల్లు రామలింగయ్య, రమణారెడ్డి, నల్ల రామమూర్తికూడా మంచిహాస్యంతో ఒప్పించారు. క్రొత్తనటి ఎం. సరోజ, రేలంగికితగ్గ గయ్యాళి భార్యగా జోడు తీసిపోకుండా నటించింది.

కన్నాంబ, హనీ ఇరానీ, రాగిణి, ఈజిప్షియన్ నర్తకి లైలా, కుటుంబరావు, రామకోటి మున్నగు వారు కూడా బాగానే నటించారు.

పాటలు కమ్మగా ఉన్నాయి. ఒకటి రెండు 'వహ్వా'అనిపించి ప్రేక్షకుల్ని తన్మయత్వంలో ముంచివేస్తున్నాయి.

అపూర్ సంసార్

సత్యజిత్ రాయిచే నిర్మించబడిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'అపూర్ సంసార్' చిత్రాన్ని విజయాటాకీసులో ఈ నెల 22న పత్రికల వారి కొరకు ప్రదర్శించారు.

పథేర్‌పాంచాలి, అపరాజిత వరసలో ఇది ఆఖరిది.

తల్లిదండ్రులను కోల్పోయి, కలకత్తాకు కడుపుచేత బట్టుకు చేరిన బెంగాలీ యువకుడు ఆపూట దుర్భర దారిద్ర్యం అనుభవిస్తుంటాడు. మిత్రుడు 'పులూ' ప్రోత్సాహంతో పల్లెటూరువెళ్లి అనుకోకుండానే పులూ మేనగోడలును వివాహమాడతాడు.

నిరాశ, నిస్పృహలలో మునిగిపోతున్న అపూ జీవితంలో ఆశ ఉత్సాహాలు చిగురించాయి. నవవధువు సాన్నిహిత్యంతో అపూ కొత్త బాటలలో ప్రవేశిస్తాడు. ఇంతలో అపూ భార్య మగశిశువుకని మరణిస్తుంది.

అపూ తిరిగి వైరాగ్యంలో మునిగి కొన్ని ఏండ్లు దేశ సంచారం చేస్తాడు. అనుకోకుండానే పల్లెటూరు చేరి, మాతా పితృహీనుడైన తన చిన్న కుమారుని చూడటంతో తిరిగి అతనిలో పితృప్రేమ అంకురిస్తుంది. జీవితంనుండి దూరమై పోతున్న అపూ తిరిగి జీవితంవైపు ఆకర్షించబడతాడు. పోగొట్టుకున్న ఆత్మశాంతి లభిస్తుంది.

మొదట భార్య, తరువాత పుత్రుడు అపూను, వైరాగ్యంనుంచి జీవితం వైపుకు, నిరాశనుండి ఆశా మార్గానికి అకర్మణ్యత్వం నుండి, కర్మ మార్గానికి మరల్చకలుగుతారు. జీవిత బంధాలను తెంచుకోవాలనే వ్యర్థ ప్రయత్నంలో కాక, తనకై ఎదురుచూసి తన సాయాన్ని అర్థించే వారితో కొత్త అనుబంధాలు పెంచుకోవటంద్వారానే మనశ్శాంతి లభిస్తుందనే పరమ సత్యాన్ని ఈ చిత్రం అత్యద్భుతంగా నిరూపిస్తుంది.

ఫొటోగ్రఫీ, మాటలు, ధ్వనులు, పాత్రలవేష భాషలు-అన్నీ అత్యంత సహజంగా ఉన్నాయి. ఏదో సినిమా చూస్తున్నామని గాక వాస్తవ జీవితంలో ఒకపుటను చించి దర్శకుడు సత్యజిత్ రాయ్ మనకుచూపిస్తున్నాడా అనిపిస్తుంది.

ఈ చిత్రం నిజంగా అపూర్వ చిత్రీకరణయే. భారతదేశ సంస్కృతికి, కళకు ప్రతిభ తెచ్చిన సత్యజిత్ రాయికి ధన్యవాదాలు.

యస్. ఏ. టి. వారి "సీతారామకళ్యాణం"లో రావణుని శివ తపస్సు (ఎన్. టి. రామారావు)

మనసిచ్చిన మగువ

అంతస్తులను అవతలపెట్టి అమాయకుడు, అకల్మషహృదయుడూ అయిన ఒక యువకునికి ఒక శ్రీమంతుని బిడ్డ మనసిచ్చిన కథయే ఆంధ్రాఫిలిమ్సువారి 'మనసిచ్చిన మగువ' చిత్రం.

చిదంబరం (నాగయ్య) ఒక సంగీత విద్వాంసుడు. అతని తమ్ముడు నటరాజు (జెమినిగణేశన్). ఇతనూ గొప్పసంగీత విద్వాంసులైనా చిదంబరం తన పూర్వ్యు లెవరో చేసిన గురుద్రోహం కారణంగా సంగీతంవల్ల సంపాదన చేయరాదని శాపముందనే నమ్మికతో చాలదరిద్రావస్థలో వుంటాడు. తమ్ముడికేదైనా పనిచూపించమనికోరుతూ పట్నంలోనిస్నేహితుడైన డా॥ దామోదరంవద్దకు (రంగారావు) నటరాజును పంపిస్తాడు. నటరాజుకూడా నమ్మిక లేకున్నా శాపం విషయంలో అన్న ననుసరిస్తున్నవాడే. పట్నంలో డాక్టరుకుమార్తె వాణి (సావిత్రి) నటరాజులోని అమాయకత మంచిగుణముల పట్ల ఆకర్షింపబడి మనసిస్తుంది. అతనొకసంగీత విద్వాంసుడని తెలిసి రేడియోలో మంచి ఉద్యోగంలో చేర్పించుతుంది. నటరాజు అన్న తమ గ్రామంలో రేడియో ప్రారంభోత్సవం సందర్భంగా తమ్ముని పాటవినితమ్ముడు శాపగ్రస్తుడై పోయాడనే దుఃఖంలో మునిగి మరణిస్తాడు.

మరొక స్త్రీతో మాట్లాడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నటరాజును శంకించిన వాణి స్వగ్రామంలో తనకొరకై పరితపిస్తూ నటరాజు మంచం పట్టాడని తెలిసి అక్కడికెళ్లి ఉపచార చర్యలచే బాగుచేసి వివాహమాడుతుంది.

సావిత్రి, జెమినిగణేశన్, రంగారావు, నాగయ్యగార్లు బాగా నటించారు. ఇంకా బి. సరోజాదేవి, సంధ్య, రాజకుమార్, ఎం. వి. రాజం, రాజకుమార్ సూర్యకాంతం, తంగవేలు, బేబీఉమ మున్నగువారు నటించారు.

గోపీకృష్ణ, కమలాలక్ష్మణ్‌ల గేవా కలర్ నృత్యాలు బాగున్నాయి. డబ్బింగ్ మాత్రం ఏమీ బాగులేదు.

జగదేక వీరుడు

విజయా ప్రొడక్షన్స్ వారి తదుపరి చిత్రం పేరు జగదేకవీరుడు. ఇందులో ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి సి. యస్. ఆర్. నటిస్తున్నారు. దర్శకత్వం: శ్రీ కె. వి. రెడ్డిగారు. డిస్ట్రిబ్యూటర్సు విజయా పిక్చర్సు.

హైద్రాబాద్ సారథి స్టూడియోస్‌లో సోవియట్ యువ ప్రతినిధులకు విందు

ఈ నెల 14 వ తేదీన భారతదేశం పర్యటించుచున్న సోవియట్ యువ ప్రతినిధులు హైద్రాబాదు విచ్చేసినపుడు శ్రీ సారథిస్టూడియోస్‌ను వారు దర్శించారు. స్టూడియో అధినేత శ్రీ వై. రామకృష్ణప్రసాద్ స్టూడియో కంట్రోలర్ శ్రీ సి. వి. ఆర్. ప్రసాద్ తదితరులు ప్రతినిధులకు స్టూడియో శాఖలన్నిటినీ చూపారు. ఆసందర్భంలో సారథివారి తదుపరి చిత్రం "కలసివుంటే కలదు సుఖం" అనే చిత్రంలో రేలంగి నటించుచున్న షూటింగ్‌ను కూడా దర్శించారు. ఇంగ్లీషులో "రోజులు మారాయి" లోని దృశ్యాలను స్టూడియోవారు ప్రదర్శించారు. ప్రతినిధులలో ఒకరు పాడిన రెండు పాటలను రికార్డుచేసి వినిపించారు. తర్వాత ప్రతినిధులకు విందుచేశారు.

మధ్యప్రదేశ్‌లో బిలాస్‌పూర్ జిల్లా సెన్నీగ్రామంలో ఒక వృద్ధస్త్రీ తన ఆస్తినంతనూ బాలికా పాఠశాలకు దానం చేసింది.



అన్నపూర్ణావారి "వెలుగునీడలు"లో రేలంగి, సావిత్రి.



'అపూర్ సంసార్'లో అపూ పాత్రధారి

గ్రంథ సమీక్ష

అంతర్వాహిని

[నవల]

ఈ ప్రపంచంలో ఒకళ్లు వేరొకరిని ఉద్ధరించాలను కోవడం కేవలం దురహంకారం. ఎవ్వరూ ఎవ్వర్నీ వుద్ధరించనక్కరలేదు. ఉద్ధరించలేరు. పైగా ఆ ఉద్ధరించాలనే అహంభావం సంఘంలో మరిన్ని చిక్కులూ, గంద్రగోళాలూ తెచ్చిపెడుతుంది. కోనపల్లిని వుద్ధరించాలని వెళ్ళిన బి.ఏ.స్టూడెంటు వెంకటపతి ఆ పల్లెప్రజల్ని అసహ్యించుకొన్నాడు. వసంతను వుద్ధరించాలనే ప్రయత్నంలో విశ్వం తండ్రితో ఘర్షించాడు. ఆస్తి పంపకాలకు దావాల దాకా వచ్చాడు.

సూరి, జానకి, డాక్టరు శ్రీనివాసరావు మొదలయిన వాళ్ళు ఎవ్వర్నీ వుద్ధరించాలనుకోలేదు. గ్రామస్థులలో ఒకళ్లుగా, ఇరుగుపొరుగుల్లో ఒకళ్లుగా తమ జీవిత కార్యకలాపాల్ని కొనసాగించారు. ప్రతిమనిషిలోనూ కాస్తో కూస్తో మంచీ-చెడూ కూడా వుంటాయి. మనిషిలోని మంచిని పెంపొందింపచేయడానికే వారు ఆలోచించారు. వారు తమ జీవితాలలో విజయం పొందారు. విశ్వం కూడా ఎవరినో వుద్ధరించగలనునే అహం వదులుకున్నాకనే వసంతను సుఖపెట్టి, తాను సుఖపడగల పరిస్థితి లభించింది.

ఆమెను వుద్ధరించాలనే మనస్తత్వం సినిమా నటికాబోతున్న ఆమెను వివాహానికి అర్థించడంలో అభిమానాన్ని పుట్టించింది. ఆ అహంభావమే ఆత్మసంక్షోభానికి మూలం అయింది. ఆమెను తాను వుద్ధరించగలిగే స్థితిపోయింది. తననే ఆమె వుద్ధరించాలి. ఒక్కమారుగా ఎంతపతనం.?

కాని, ఆపతనమే అతని జీవితాన్ని చిగురింపచేయగల మాటలననిపించింది.

"నేను ఇంతదూరమూ ఒంటరిగా తిరిగి రావాలికాబోలు.... నేనురాలేను, వసంతా !"-అని అంగలార్చాడు. అతనిలో ఇప్పుడు వసంత నుద్ధరించే ఆలోచనేలేదు. మిగిలిందల్లా తనని తాను వుద్ధరించుకొనే ఆలోచనే....

అప్పుడే - అతడు వేదన, అశాంతి లేని అనిర్వచనీయానందం పొందగలిగాడు.

ఒక ఉత్తమమైన సందేశాన్ని వెలువరుస్తూ శ్రీ హితశ్రీ ఒక మంచి నవలను తెలుగు పాఠకులకు అందించారు. రచయితకున్న కొన్ని ఆదర్శవాదపు జంజాటాల ఫలితంగా పాత్రలలో సహజపుష్టి కొంతవరకుతగ్గింది. భాషా, శైలీ బాగున్నాయి.

అంతర్వాహిని :
రచన: హితశ్రీ
వెల : 3 రూపాయలు
నవభారత ప్రచురణలు,
విజయవాడ.

మనుషులూ - మమతలూ

వెల : 2 రూ. లు

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో వరుసగా యువరచయిత మంజుశ్రీ వ్రాసిన నవలను పుస్తక రూపంలో నవభారత ప్రచురణలవారు నేడు తెలుగు పాఠకుల కందిస్తున్నారు.

సమాజంలోని తన వునికిలో మనుష్యుడు అనేక మమతలను పెంచుకొంటాడు. ఏకోదరులమధ్య మమత్వం, పెంచినవారిమీద మమకారం, యుద్ధరంగంలో చావు బ్రతుకులమధ్య యాదృచ్ఛికంగా సంపర్కపడిన వారిమీద అభిమానం, ఉద్యోగరీత్యా నాలుగురోజులు ఏకత్రవాసం చేస్తే ఏదో ఆత్మీయత- మనుష్యుని మనస్సులో మెలికలుపడి బంధించేస్తుంది. ఆ ఆత్మీయతా, మమత్వమూ ఏర్పడే గుణమే లేకపోతే మానవుడు సంఘజీవి కానూలేడు; రెండోవాని ప్రక్కన బ్రతకనూ బ్రతకలేడు.

ఎచ్చటినుండి వచ్చాడో సింగు తెలుగు దేశానికి అతుక్కుపోయాడు. సత్యనారాయణ - దయాసాగరం ఉద్యోగరీత్యా అడవి ఉసిరికా - సముద్రపు ఉప్పులా ఒక చిన్న స్టేషనులో కలిశారు. కష్టసుఖాలు పంచుకోవడంలో హోదా, వయస్సుకూడ వారికి అడ్డంరాలేదు.

కాని, ఈ మమకారాలన్నింటితో పాటు వయస్సులో ఏర్పడే మమత్వం ఒకటుంది. ఇది కేవలం ఆగంతుకం. ఒక వయస్సువచ్చేవరకూ ఆడ - మగ పిల్లలలో అది కనబడదు. అంతవరకూ తల్లిదండ్రులమీదా, బంధువులమీదా, స్నేహితులమీదా కేంద్రీకృతం అయివుండే ప్రేమ, అభిమానం, మమత్వం ఒక్క మాటుగా మారి మరోవ్యక్తి మీదకు పరావృత్తం అవుతాయి. ఆ వ్యక్తితో మమైక్యం కాగోరుతారు. దాని అర్థం కన్న వారిమీదా, బంధువులమీదా మమకారం పోయిందని కాదు. మానవతలో మమత్వానికి ఎంత ప్రాముఖ్యంవుందో మమకారాలలో ఈ వయోజనితమైన ఆత్మీయతకు అంతప్రాముఖ్యతవుంది. మానవజాతి పరికల్పనకే ఇది ఉపకరణం.

ఈ విషయాన్ని గమనించలేకపోవడంచేతనే చిట్టి తన భర్తతో ఏకాంతవాసానికి పోవడానికి ఉత్సాహపడడం ఆమె తల్లిని క్రుంగదీసింది. పెంచిన మేనమామ జీవితమే [illegible] మనుకొనే స్థితి ఏర్పడింది.

ఆ మమకారంయొక్క తీవ్రతను అర్థం చేసుకోలేకనే సుగుణ! తల్లి తన కూతురు కష్టపడుతుందేమోనన్న భయంతో ఏదోమారుమూల స్టేషనులో వున్న అల్లుడి వద్దకు ఆమెను పంపడానికి నిరాకరించింది. కాని, సుగుణ కన్న వారెవ్వరితో చెప్పకుండా, భర్తను వెతుక్కుంటూ కొత్తచోటికివచ్చేసింది. నవోఢకుండే సంకోచం, నవవధువుకుండే సిగ్గు, తల్లిచాటున బ్రతికిన వారికుండే భయం, కలవారి పడుచులో వుండే దారిద్ర్యభీతి - అన్నింటినీఅధిగమించి పరాసరి భర్తను చేర్చిందా మమత్వం.

కళ్ళను పరుగెత్తిస్తూ, మనస్సును నురుకులెత్తించే మధురశైలిలో బహుసున్నితంగా చెప్పుకోవడం మంజుశ్రీ రచనలలోని ప్రత్యేకత. ఆ ప్రత్యేకత ఈ నవలలో మరీ విస్పష్టంగా కనబడుతూంది.



"సతీసులోచన"లో యస్. వి. రంగారావు

ప్రపంచమార్గం

వెల : 1.50

పాపం, పుణ్యం ప్రపంచమార్గం. అది కేవలం పుణ్యమేకాదు. కేవలం పాపమూకాదు. ఇదొక ద్వంద్వాల సమ్మిశ్రణం.

వెంకటేశ్వర్లు చిన్ని మనస్సులో ఈ పాపపుణ్యాల పరికల్పన ప్రత్యేక రూపాలలో స్థిరపడిపోయింది. ఆడుదానిని అంటుకోవడం పాపం. భార్యతో ఏకశయ్యాగతుడవడమే పుణ్యం. ఈ గుడుల బయట అతని దృష్టిలో బ్రతుకేలేదు. ఉండకూడదు.

అందుచేతనే రంగమ్మనుకున్న అనేకమంది ప్రేమికులలో ఒకడుగా వుండడానికై ఉత్సాహపడిన మేనమామ, భార్యను కోల్పోయి ఏకాంత జీవితం గడుపుతూ దాసీమనిషిని పక్కలోకి తెచ్చుకొన్న తండ్రి అతని ద్వేషానికి గురి అయ్యారు.

స్త్రీ పురుష సంబంధాల నెరుగని వయస్సులో వెంకటమ్మ తననుకామించినప్పుడు ఏదో చెప్పరాని అసహ్యం కలిగినా ఆమెతో సాంగత్యం నిరంతరం ప్రలోభనకారణం ఎందుకవుతుందో అతనికి తెలియ[illegible] పుణ్యకార్యం గనుక స[illegible] గలిగించవలసిన భార్యా సంగమం ఎందుకు అసహ్యాన్నీ అసంతృప్తినీ కలిగిస్తూందో అర్థంకాదు.

అవి అర్థం అయ్యేక - ప్రేమలేఖ వ్రాసి పట్టుబడ్డ కూతురుమీదకోపం, ద్వేషంకాదు అతనికి కలుగుతే! జాలి కలిగింది! తనను కొడతాడనుకొన్న ఆ అమ్మాయి "ఆశ్చర్యపడి పోయేటట్లుగా తలమీద చేయివేసి లాలనగా స్పృశించాడు. చిన్నగా నవ్వేడు."

తానే కల్పించుకున్న అర్థరహిత పరికల్పనలలో మనుష్యుడు ఎల్లాగ దుఃఖభాజను డవుతున్నాడో సున్నితంగా మంజుశ్రీ ఈ చిన్న నవలలో వివరించారు.

ఈనాటి సామాజిక జీవితంలోని బాధామయ ఘట్టాలను, దుర్భర పరిస్థితులను రచయిత కళ్ళకు కట్టినట్లు చిత్రించగలిగారు. కాని, ఇది ప్రపంచ మార్గం. దీనిలో పాపపుణ్యాలు కలిసే వుంటాయి. మనం చేయవలసిందీ, చేయగలిగిందీ లేదనే నిరుద్దేశతను ప్రతిపాదించడంతో రచయిత సంతృప్తి పడడం విచారకరం.

పై రెండు నవలలకూ—
నవభారత ప్రచురణలు, విజయవాడ-2

రత్నదీపం

రచన:
ప్రభాతకుమారముఖోపాధ్యాయ
వెల: అయిదురూపాయలు.
దేశికవితామండలి - విజయవాడ-2.

బాంశులీపాడా జమీందారు నగేంద్రనాథచటోపాధ్యాయ పెద్ద కొడుకు భవేంద్రనాథుడు పద్నాలుగో ఏట ఇల్లువిడిచిపోయేడు. పదహారేళ్ళ పాటు ఆయన పోబడి ఎవరికీ తెలియలేదు. నగేంద్రనాథ్ చచ్చిపోయాడు. ఆయన రెండో కొడుకు దేవేంద్ర కూడా చిన్నతనంలోనే చచ్చిపోయాడు. నగేంద్రనాథుని భార్యా, భవేంద్రుని భార్య ఇందుమతీ నిరాశా జీవితం గడుపుతున్నారు.

ఆ దశలో రాఖాల్ అనే యువకుడు తానే భవేంద్రనాథుడనని బాంశులీపాడా చేరేడు. భవేంద్రుడి మరణ సమయంలో అతనితద్దున్న డైరీలూ, తదితర సమాచారమూ అతనికి దొరికింది. ఆసమాచారానికితోడు తెలివి [illegible] సంగ్రహణం చేశాడు. ఆ బలంమీద రాఖాలుడు భవేంద్రుడుగా ఆ కుటుంబంచేత స్వీకరించబడ్డాడు.

ఇందుమతి సహృదయతా, మనసు మంచీ రాఖాలుడికామెయెడ ప్రేమను జనింప చేశాయి. ప్రేమించిన స్త్రీని అతడు మోసం చేయలేక పోయాడు. తన దుర్బుద్ధినీ, వంచకత్వాన్నీ ఆమెకు చెప్పేసి రాఖాల్ రంగం[illegible] నిష్క్రమించేడు.

1935 ప్రాంతంలో భా[illegible] అంతటా మారుమ్రోగి పో[illegible] సన్యాసి కేసును తలపిం[illegible] ఈ నవలకు బెంగాలీ[illegible] మంచి ప్రశస్తి లభించి[illegible] రంగాతీసుకొని సినీమా[illegible] శ్రీ మద్దిపట్ల సూ[illegible] చక్కగా సాగింది.

—మహీధర రామ

రారాజు

రచయిత:
ముదిగొండ జ్వాలాపతి లింగశాస్త్రి
అయ్యావారు.
ప్రతులకు : గ్రంథకర్తకు, ఈమని,
తెనాలి తాలూకా
వెల : పన్నెండు అణాలు

'సమీక్ష' పత్రికలో శ్రీ అయ్యావారు "రారాజు" దుర్యోధనునిగురించి వ్రాసిన పద్యములు ఈ పుస్తక రూపంలో వెలువరించబడినాయి. దుర్యోధనుడు అందరూ భావించేటట్లు దుష్టుడూ దుర్మార్గుడూ కాదనీ, పాండవులలోకనిపించని సద్గుణాలెన్నో ఆయనలో వున్నవనీ, అతడు మంచివాడేననీ నిరూపించడం ఈ రచన వుద్దేశం.



★ ఆర్థిక రంగం ★

★ ఆహారధాన్యాల ప్రభుత్వ కొనుగోలు ఎప్పుడు? ★ రుణసౌకర్యం భూస్వాములకూ సామాన్యరైతాంగానికీ ఒకటేనా? ★ పరాయి రాష్ట్రాల వారికి పరిశ్రమలను అప్పగించే అనుచిత విధానం. ★ బొగ్గు సరఫరాకు వ్యాగన్లకొరత. ప్రభుత్వ పరస్పర విరుద్ధ ప్రకటనలు.

ధరల స్థిరీకరణకు తీసుకోవలసిన కొన్ని చర్యలను కేంద్రప్రణాళికాసంఘానికి సూచించినట్లుగా వ్యవసాయశాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఈ నెల 7 వ తేదీన శాసనసభలో తెలియజేశారు. అందులో ప్రభుత్వం ఆహార ధాన్యాలను కొని నిల్వచేసి రాలకు సరఫరా చేయాలన్నది ఒక ప్రధాన సూచన. ఈ సూచనలపై కేంద్రం అభిప్రాయంకోసం వేచి ఉన్నామని వ్యవసాయ మంత్రి అంటున్నారు. అప్పుడే పంటల తరుణం వచ్చింది పుణ్యకాలం కాస్తా గడచిపోయేవరకు పూరుకోనక వెంటనే ప్రభుత్వం మార్కెట్లో ధాన్యం కొనడానికి తగు చర్యలు తీసుకోవాలి. పంటలరోజుల్లో సహజంగా ధరతగ్గించి కొనడానికే వర్తకులుచూస్తారు. అందుచేత ప్రభుత్వంఅటు రైతుకుతగు న్యాయమైన రేటుయిస్తూ ఆహార ధాన్యాలను కొని నిల్వచేయాలి. ఇందుకు మిల్లర్లపైన, కమీషన్ వర్తకులపైన లోగడ వలె ఆధారపడకూడదు. ఆ విధంగా ఆధారపడటం అంటే ప్రభుత్వ పథకానికి ఆదిలోనే తిలోదకాలివ్వడం అవుతుంది. ఆంధ్రలోని ప్రధాన నగరాలలో చౌకడిపోలు నెలకొల్పుతామనే వాగ్దానం కాగితం మీదనే ఉండకుండా చూడాలంటే ప్రభుత్వం ఈ సంవత్సరమైనా అమలులో కార్యరంగంలో దిగడం అవసరం.

◆ ◆ ◆

ఆంధ్ర ప్రభుత్వం చేసిన సూచనలో వ్యాపారులు, మిల్లర్లు పెద్దరైతులు కూడా ఒక నిర్ణీత మొత్తాన్ని మించి ధాన్యాన్ని నిల్వపోయాలంటే లైసెన్సు పొందాలన్న సూచన కూడా ఉంది. రైతుకు ఉన్న భూమినిబట్టి అతడు లైసెన్సు లేకుండా నిల్వఉంచుకోదగిన మొత్తాన్ని [illegible]. ఇది కూడా ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవలసిన అవసరం ఉంది.

రూరల్ బ్యాంకుల ద్వారాను, యితర బ్యాంకుల ద్వారాను ధాన్యంపై అప్పులు ధారాళంగా లభించుతూండటంవలన నేడు ధాన్యం వర్తకులే గాక పెద్ద భూస్వాములందరూ తమ ధాన్యాలపై విపరీతంగా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొంటున్నారు లాకచిన్న రైతులనుండిధాన్యాన్ని నిల్వ పోస్తున్నారు ధాన్యం ట్లోకి రాకుండా ఈ విధంగా ని పట్టేసంకూడా నేటి ధరల కి ప్రధానమగు ఒక కారణం రిజర్వ విరుద్ధమున్న కొన్ని చర్యలవలన రికార్డులనుస్యంపై అప్పు తగ్గించు తియు నెలుస్తూంది ఇది హర్షించ గ్గులో ఉదయమే అయితే ఇదే ములలో పేద, మధ్యతరగతి రుణసౌకర్యాన్ని లేకుండా చేతిలో డబ్బులేక కళ్ళాలలో అమ్ముకో రం సాధారణంగా వీరికే ుంది. అందుచేత ధాన్యంపై అప్పులు లభించేటట్లు సహకార బ్యాంకులు, రూరల్ బ్యాంకులు డాలి పెద్ద భూస్వాములకు చిన్న, మధ్యతరగతి రైతాంగాన్ని ఒకేగాట కట్టి ఎవరికీ ధాన్యంపై అప్పు ఇవ్వనే ధోరణి అవలంబించకూడదు ం ఈ విషయంలో మెలకువ తగు ఆదేశాలను పంపడం

◆ ◆ ◆

ప్రదేశ్లో ఏవైనా భారీ నెలకొల్పితే అవి ప్రభుత్వ నెలకొల్పడం, లేదా లో పారిశ్రామికుల స్వామ్యం యివ్వడం రాష్ట్రప్రయోజనాలకు అనుగుణ్యంకాని పరాయి రాష్ట్రాలవారికి కట్టబెట్టడం మన యోజనాలకు ఎంతమాత్రం అంగ్యంకాదు ఉన్నకొద్ది పరిశ్రమలూ ఇప్పటికే పరాయి రాష్ట్రాలవారి చేతుల్లో ముఖ్యంగా బిర్లాల చేతుల్లో ఉండడంచేత ఆ లాభాలన్నీ యితర రాష్ట్రాలకు పోతున్నాయి తప్పింతే ఆంధ్రప్రదేశ్ యింకా పారిశ్రామికీకరణం చేయడానికి తోడ్పడటంలేదు విశాఖ, కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీలను ప్రభుత్వ రంగంలోనో, లేక ప్రభుత్వప్రధానభాగస్వామ్యంతో జాయింటు స్టాక్ కంపెనీగానో నిర్మించక ప్రైవేటు పెట్టుబడిదారులకు యిస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది దీనిని అవకాశంగా తీసుకొన్నదేది మార్వాడీ, గుజరాతీ పెట్టుబడిదారులేనన్న విషయం ఈ ఫ్యాక్టరీల నిర్మాణానికి వచ్చిన దరఖాస్తులనుబట్టి స్పష్టమవుతున్నది. విశాఖ ఫ్యాక్టరీ నిర్మాణానికి 1) అమెరికా సంస్థ, 2) బిర్లాలు, 3) హరిశ్చంద్ర ప్రసాద్, శేషయ్య బ్రదర్స్ అండ్ లాలా శ్రీరాంల సంయుక్త ప్రతిపాదన- ఈ మూడు దరఖాస్తులు వచ్చాయి. స్థానికంగా ఎవరో ఒకరిని భాగస్వాములను చేసుకుంటే రాష్ట్రీకంపెనీగా చలామణీ కావచ్చునన్నది విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులు అవలంబిస్తున్న ఎత్తుగడ. ఆచరణలో ఎక్కువ పెట్టుబడి పెట్టగలిగినవారిదే ఆధిపత్యం అవుతుంది. అందుచేత బిర్లా, లాలా శ్రీరాంలలో ఎవరికి అవకాశం యిచ్చినా పర్యవసానం ఒకటే.

విశాఖఎరువులకంపెనీకిముడిపదార్థం తమనూనెశుద్ధి కర్మాగారంనుండే లభించుతుండటంవలన ఆ అవకాశాన్ని వినియోగించుకోడానికి అమెరికన్ సంస్థ విశాఖ ఎరువుల ఫ్యాక్టరీకి దరఖాస్తు పెట్టడం సహజమే కాని కొత్తగూడెం ఫ్యాక్టరీ నిర్మాణానికి కూడా మీరు ముందుకు వస్తారా, రారా, అన్నదిసమస్య 'మీరు మరో రాష్ట్రంలోనైనా ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి సంసిద్ధమేనా?' అని కేంద్రప్రభుత్వం ఈ అమెరికన్ సంస్థను అడిగినట్లు పొక్కింది. అంటే దీనిఅర్థం విశాఖకువచ్చినదరఖాస్తు మరోచోటుకు తన్నుకుపోవడానికేనని స్పష్టం! దీనిని అటుంచి అసలు కొత్తగూడెం ఎరువులఫ్యాక్టరీనిప్రభుత్వప్రధానభాగస్వామ్యంతో జాయింటు స్టాక్ కంపెనీగా నిర్మించుతామని రాష్ట్రప్రభుత్వం చేసిన నిర్ణయం ఎందుకు మార్చుకోవలసివచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పడం అవసరం. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన విదేశీ మారకం యావత్తూ సంపాదించామని శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చెప్పిన విషయం రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. ఇటీవల హైద్రాబాదు వచ్చినపుడు కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ పరిస్థితి ఇంత అనుమానంలో ఎందుకు పడిందని అడిగితే ఆ విషయాలు తనకేమీ తెలియవని శ్రీ సంజీవరెడ్డి అన్న విషయంకూడా అందరికీ తెలిసిందే.

ఇవి, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన శ్రద్ధయేనాఅనిప్రశ్నించవలసివస్తున్నది

ఇప్పుడైనా ఆంధ్ర ప్రభుత్వం తన పూర్వ నిర్ణయానికి కట్టుబడి కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని ప్రభుత్వ యాజమాన్యాన నిర్మించడం రాష్ట్రానికి చాలా శ్రేయస్కరం. విశాఖ, కొత్తగూడెం ఫ్యాక్టరీలను ఒకదానితో మరొకటి ముడిపెట్టి రెండింటినీ ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించడం మాత్రం తగదు.

ప్రైవేటు కంపెనీలు ముందుకు వచ్చినా, రాకపోయినా కొత్తగూడెం ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసనసభలో వాగ్దానం చేశారు. ఇది హర్షించ తగిన విషయమే. ఈ వాగ్దానానికి ప్రదేశ్ ప్రభుత్వం ఖచ్చితంగా కట్టుబడి ఉంటుందని ఆశించుదాం.

◆ ◆ ◆

బొగ్గు సరఫరా చేయడానికి వేగన్లు యివ్వడంలో తాము లోపం ఏమీ చేయడంలేదనీ, యిచ్చిన వేగన్లు కూడా వినియోగించుకోనడంలేదనీ రైల్వే అధికారులు అంటున్నారు. కాని వేగన్లులేక బొగ్గు సరఫరా కావడంలేదని యితర శాఖలవారు అంటున్నారు. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలు ఇలా ఉండగా నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీ వంటివి బొగ్గుకొరత వలన ఇంకా మూతపడి ఉన్న సంగతి, నిరుద్యోగంతో బాధపడుతున్న కార్మికులు నిరాహార దీక్షలకుకూడా సంసిద్ధమవుతూన్న సంగతి ప్రత్యక్షంగా కనపడుతూంది.

బొగ్గు కమిషనర్ రోజుకు 4800 వాగన్లు అడిగితే తాము 5 వేల వాగన్లు కేటాయించినట్లు రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోక్సభలో ప్రగల్భంగా చెప్పారు కాని ఆతర్వాత కొంతసేపటికి గనుల, ఇంధనాలశాఖా మంత్రి సర్దార్ స్వర్ణసింగ్, బొగ్గు కమిషనర్ రోజుకు 4800 వాగన్లు అడగనూలేదు, రైల్వే శాఖ 5 వేల వేగన్లను కేటాయించనూ లేదని అన్నారు. ప్రభుత్వ శాఖలు నడుస్తున్న తంతు యీ విధంగా ఉంది. ఈ పగటినిద్రనుంచి మన ప్రభుత్వ శాఖలు మేల్కొనేది ఇకెప్పుడు?

28-12-60 — పరకాల

న్యాయమూర్తి దావ తప్పించిన ఫి

ఫిర్యాది: నా రచనను కాపీ కొట్టి ముద్దాయి తన స్వంత రచనగా అచ్చు వేశాడండీ.

ముద్దాయి: అయ్యా! ఆమాట శుద్ధ అబద్ధమండి. తెలిసినవాడని నా వ్రాతప్రతి యిస్తే ఫిర్యాదే కాపీ చేసి, నాకన్నా ముందు అచ్చు వేయించాడండీ.

న్యాయమూర్తి: బాగానే ఉంది! అసలు మీ యిద్దరూ కాపీ కొట్టిన గ్రంథమేదో చెప్పండి

ఫిర్యాది: కేసు ఉపసంహరించుకుని, మేమిద్దరం రాజీ పడతామండి.

నేటి ప్రపంచం

ప్రజాస్వామ్య ప్రయోగాల వైఫల్యం: ఒక గుణపాఠం

ఇటీవల కాలంలో ఆసియా దేశాలలో విపరీత పరిణామాలు సంభవిస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితులు ఏ ఒక్క దేశానికో, పరిమితం కాకుండా ఆ చుట్టుపట్ల దేశాలకు కూడా నెమ్మది నెమ్మదిగా పరివ్యాప్తమౌతున్నాయి. ఇవి చాల తీవ్రమైన పరిణామాలేనవడంలో సందేహంలేదు.

ఈ మధ్య కాలంలో నేపాల్లో సంభవించిన పరిస్థితులందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు.

సుస్థిరమైన కొయిరాలాప్రభుత్వాన్ని రాజా మహేంద్ర ఒక్కదెబ్బతో బర్తరఫ్ చేశాడు. మంత్రులను అరెస్టు చేయించాడు. వివిధ రాజకీయపార్టీలపై విధి నిషేధాజ్ఞలు అమలు జరుపుతున్నాడు. తానే శాసనాధికారినని ప్రజాభీష్టాన్ని ధిక్కరించి ప్రజాతంత్ర పద్ధతిని కాదని నేపాల్ రాజు నిరంకుశత్వం చెలాయించ ప్రయత్నిస్తున్నాడు.

వాస్తవానికి నేపాల్లో సుస్థిర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం ద్వారా అక్కడ ప్రజాస్వామ్య పంథాలో సాగుతున్న ప్రయోగం విఫలమవడం విచారకరమని భారత ప్రధాని నెహ్రూ భావించడం సమంజసంగానే వుంది.

నేపాల్ మంత్రివర్గ బర్తరఫ్కు రాజా మహేంద్ర పేర్కొన్న కారణాలు తననుమాత్రమే సంతృప్తిపర్చాయేమోగాని, బయటువారికి ముఖ్యంగా ప్రజాస్వామ్యవాదులకు, దేశభక్తులకు ఏవిధంగానూ సబబుగాలేవు. కొయిరాలా మంత్రివర్గం "లంచగొండితనాని"కి పేరుమోసిందట! అంతర్గత రాజకీయ వైషమ్యాలు పెరిగిపోయాయట! ఇంకేమేమో రాజకీయ కారణాలు చెప్పాడు. కాని లంచగొండితనం రాచరికంలోమాత్రంజరక్కుండా మానిందా అన్న ప్రశ్న రాకమానదు. ఈనాడు ఏవో రాజకీయ ఉద్దేశాలూ, తాను ప్రధాన మంత్రికన్నా మిన్ననీ, నేపాల్ రాజ్యాంగానికే అతీతుడననీ భావించకపోతే మరి నేపాల్ రాజు ఈ చర్య ఎందుకు తీసుకోవల్సి వచ్చింది?

కాస్త జాగ్రత్తగా పరిశీలిస్తే ఇందుకు రెండుమూడు ప్రధానకారణాలు అవుపిస్తున్నాయి: (1) నేపాల్ ప్రధానమంత్రిగావున్న బి పి కొయిరాలా మంత్రివర్గం ముక్తాలేకుండా భూములు కౌలుకిచ్చుకొనే పద్ధతినీ, జమీందారీ విధానాన్నీ రద్దుచేయ పూనుకోవడం (దానినే "బిర్తా" అంటారు) (2) బ్రిటిష్ సైన్యంలోకి నేపాల్నుండి గూర్ఖాల రిక్రూట్మెంటును కొయిరాలా వ్యతిరేకించడం.

మొదటి విషయానికి సంబంధించి నంతవరకు, మంత్రివర్గనిర్ణయం నేపాల్ కాంగ్రెస్ ప్రణాళికలోనే వుంది. ఆ సూత్రానికి ప్రజలు ఆమోదించబట్టి కొయిరాలా మంత్రివర్గం అధికారంలోకి రాగలిగిందనేదిస్పష్టమే 1959-60వ సంవత్సరానికి కొయిరాలా మంత్రివర్గం ప్రవేశపెట్టిన బడ్జెటులో పై చెప్పిన "బిర్తా" భూములపై పన్నులు వసూలు చేయాలన్న అంశంవుంది [illegible] జోహుకుం అనే భూస్వామ్య జమీందారీ వర్గాల సృష్టించిన [illegible] నేపాల్ రాణాలు ప్రవేశపెట్టారేని ఉచిత కంతాల పద్ధతిని రద్దుచేయడానికి కొయిరాలా ప్రభుత్వం ఈ చర్యను తలపెట్టింది. భూస్వాములకు నష్టపరిహారం చెల్లించకుండా భూములను స్వాధీనం చేసుకొన్నది.

ఇవన్నీ గిట్టని భూస్వామ్య, అభివృద్ధి నిరోధక వర్గాలు (భారతదేశంలో వలెనే) ప్రజాస్వామ్య సంస్కరణలకు వ్యతిరేకత తెలిపారు కాని నేపాల్ ప్రభుత్వంకొంతవరకైనాసంస్కరణలను అమలుజరపడంలో విజయం సాధించింది కాని నానాటికీ పెరుగుతున్న కొయిరాలా పలుకుబడి గిట్టనివారూ, భూస్వాములూ ఆయన మంత్రివర్గాన్ని రాజాచే బర్తరఫ్ చేయించడంలో సఫలం పొందారని చెప్పవచ్చు

ఇక రెండో కారణం - గూర్ఖాల రిక్రూట్మెంట్. ఈ విషయమై "టైమ్స్ ఆఫ్ ఇండియా" (డిసెంబర్ 20) పత్రికలో ప్రేమ్ భాటియా ఇలా వ్రాస్తున్నాడు - "రాజు ఇటీవల లండన్ సందర్శించాడు. ఆ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం, బ్రిటిష్ సైన్యంలోని నేపాల్ గూర్ఖాలను రిక్రూట్ చేసుకుంటుంటే అందుకు ప్రధానమంత్రి కొయిరాలా అడ్డగిస్తున్నట్లు రాజుకు ఫిర్యాదు చేసింది వాస్తవానికి బ్రిటన్ ఇప్పుడు రిక్రూట్ చేసుకుంటున్న సంఖ్యనే గాక ఇంకా ఎక్కువమంది గూర్ఖాలను రిక్రూట్ చేసుకోవాలని ఉద్దేశ్య పడుతోంది. ఇందుకు కొయిరాలా వ్యతిరేకత [illegible] బర్తరఫ్కు ప్రధానకారణం గాకపోయినా, ప్రధాన మంత్రి ఆలోచనలు తన ఆలోచనలతో ఏకీభవించడం లేదన్న రాజు నమ్మకానికి ప్రోదిచేసిన కారణాలలో ఒకటైవుండవచ్చు"

అటువంటప్పుడు రాజు చర్యవెనుక పశ్చిమరాజ్యాల కుట్ర ఏమైనాగా వుండేమోనన్న అనుమానాలకు తావులేక పోలేదు

ఇదిలా వుండగా నేపాల్ ఘటనలు కొంతకాలంముందుగానే తమకు తెలుసునని ప్రధానమంత్రి చెప్పడం, అదే సమయంలో మన తిమ్మయ్య నేపాల్లో వుండడం- ఇవన్నీ భారతదేశంలోని ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కల్గిస్తున్నాయి.

అలాగే నేపాల్లో ప్రజాస్వామ్య ప్రయోగం విఫలంపొందడం విచారకరమన్న మన ప్రధాని నెహ్రూ ఇటు భారతదేశ పరిస్థితులను గూడా తేపారజూచుకోవడం అవసరం. తిమ్మయ్యలాంటి దుష్ట కూటాన్ని భారత పరిపాలనా రంగం నుండి వెలివేస్తేతప్ప, స్వదేశంలో ఉప్పతిల్లుతున్న పరిణామాలను అరించేసుకోవడం ప్రధానికి సాధ్యంకాని పనవుతుంది. "ప్రజాస్వామ్యప్రయోగం విఫలంపొందడం" నేపాల్లోనేగాదు; మనదేశంలో ప్రప్రథమంగా, కేంద్రం లోని అధికారపార్టీకి ప్రత్యర్థియైన కమ్యూనిస్టుపార్టీ కేరళ రాష్ట్రంలో అధికారంలోకి రాగా, అది సుస్థిమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, దానిని పడగొట్టడానికిఅభివృద్ధినిరోధక వర్గాలు పన్నిన పన్నాగా లన్నింటికీ నెహ్రూ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తేగాని దానికి నిద్ర పట్టిందికాదు అందువల్ల ప్రజాస్వామ్య ప్రయోగం నేపాల్లో విఫలమైనందుకు విచారం- చెందడంతోపాటు స్వదేశంలో జరుగుతున్న విచిత్రప్రమాదకర ఘటనలను గూడా దృష్టిలోకి తీసుకోవడం అవసరం.

అందులోనూ ఇటీవల మన రాష్ట్రపతి ఇప్పుడు రాజ్యాంగం ప్రకారం తనకున్న అధికారాలు చాలవనీ, యింకా ఎక్కువ అధికారాలు కావాలనీ పట్టుబడుతున్నారు. ఇది ఇంతకు మున్నెన్నడూ తలెత్తని కొత్తసమస్య! ప్రమాదం తెచ్చిపెట్టేదికూడా. కేరళ మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభ్యుదయకర బిల్లులలాంటి వాటిని తొక్కిపట్టివుంచే అధికారం లాంటివి స్వతాధికారాలు ఆయనకు వున్నా రాష్ట్రపతికి ఇంకా సంతృప్తి కల్గడంలేదు. ప్రధాని నెహ్రూ చెప్పినట్లు ఆయన కేవలం రాజ్యాంగానికి

(మిగతా 6 వ పేజీలో)

సోవియట్ యువజన బృందానికి ఇటీవల ఏలూరులో స్వాగతమిచ్చినప్పుడు నృత్యప్రదర్శన యిచ్చిన నర్తకుడు శ్రీ ఘంటా కనకారావు.

సోవియట్ యువజన బృందం హైద్రాబాద్ సారథిస్టుడియోస్ దర్శించినప్పటి చిత్రం

పేకముక్కలు

(3 వ పేజీ తరువాయి)

దొంగిలించుకునొస్తాను బొంబే అంత గొప్పనగరం, అంత లావాటి అయస్కాంతం. ఇక్కడ వాసంతివుంది, పాపం పల్లెటూర్లో పస్తులుపండుకున్న వాసంతి, ఇక్కడ కౌళిమిల్లులో నెలకు అరవై రూపాయలు సంపాదించుకుంటూన్న వాసంతి ఇక్కడ రాణీబాలా బాలావుంది ఒక్కో సినీమాలో నటించేందుకు లక్షన్నరకు తక్కువ తీసుకోని రాణీబాల ఇక్కడ కృపాలసింగు మేనల్లుడు గురుబక్షిసింగు వున్నాడు అన్నే, పూళ్ళోఎనిలేక అచ్చుబోతసతింబోతూగాలగే వాడే, అతను యిక్కడ డప్పుకొతనికి ఆరుటాక్సీలున్నాయట, హాయిగా వుంటాట అతని పని విజయకుమార్ గూడా యిక్కడే వున్నాడు అదే, ఇదివరకు యెందుకూ పనికిరాని పత్రికలుగూడా అతని కథలు వేసుకోలేవని అల్లరిచేశేవాడే అతను. అతనిప్పుడు సినీమాలకు కథలురాస్తున్నాడిక్కడ, గొప్ప పేరు సంపాదించాడు ఆనంద్ ఆలోచించాడు తాను రాజ్ కుమార్కంటే ఎన్నోరెట్లు అందగాడు, విజయకుమార్కంటే ఎన్నోరెట్లెక్కువ చదువుకున్నాడు సూట్కేసులో మంచి సూట్లు మూడేసుకున్నాడు మట్టుగ వేసుకొన్నాడు మేజోళ్ళు పంచివి యేరేసుకున్నాడు కొత్తబూట్లేసుకున్నాడు ముఖం వందలు పుచ్చుకున్నాడు బొంబే పరుగెత్తాడు బొంబే వచ్చి, 'సీసైడ్ హోటేల్' లో దిగాడు 'సీసైడ్ హోటేలు'లో, నాకెర్నల్ క్వార్టర్స్ దగ్గర తిరుగుతూన్నప్పుడు, ఖన్నా కలిశాడు ఆనంద్కి ఖన్నా, రాజ్ మహల్ స్టూడియోలో, కెమెరామన్, పైకి చాలా మంచివాడులాకనబడతాడు గుండ్రని ముహం, అంతకంటే గుండ్రని చిరునవ్వు సగమే మాట్లాడతాడు, మిగతా సగం మింగేస్తాడు ఎప్పుడూ నోట్లో బుగ్గలో యింత తమలపాకు చుట్టవుంటుంది, వొదులోదులు నీలిరంగు పాంటు, పైన బ్రౌన్రంగు బుష్షర్టు తాళ్ళడుచుతున్నట్లు నడుస్తాడు, నిద్రపోతున్నట్టు నడుస్తాడు మాట్లాడ్తూ అంతే, నిద్రపోతూన్నట్టే మాట్లాడతాడు కన్నులూ అంతే, సగం మూసుకుని, నిద్ర పోతూన్నట్లుంటై అతని కీలోకంతో సంబంధం వున్నట్టే అనిపించదు

అలా కనిపించడు, అంతే కాని, అతని చూపులు, వేసవికాలంలో ఎండలో పండుకున్న పాముల్లాంటివి కాస్త దగ్గర కెళ్ళగంటే చాలు, కాటు వేశేస్తాయి ఆనంద్ని ఆ పరిసరాల్లో చూచి, 'ఎవరో కొత్తవాడే మొత్తానికి,' అనుకున్నాడు ఖన్నా 'సినీమా మోజున్నట్టు కన్పిస్తూనేవుంది బుట్టలో పడతాడు, తప్పదు.'

ఖన్నా నెమ్మదిగా ఆనంద్తో స్నేహం కలిపాడు ఓనాళభాయితో చెప్ప రాజ్ మహల్ స్టూడియోకి తీసుకెళ్ళి, అక్కడ జోషీకి ("జోషీ అంటే ఎవరనుకున్నావ్? గొప్ప డైరెక్టరు! ఘనవాడేలే!! నా మాటంటే హాగురి!!") పరిచయం చేస్తానన్నాడు

"సరేగాని, నీ దగ్గర మరి స్టిల్స్ వున్నయ్యా?"

"స్టిల్స్ అంటే?" అనడిగాడు ఆనంద్

"నీ ఫోటోలు మేకప్ వేసుకుని, తీయించుకున్నవి ఆ వెలుగు నీడల్లో మామూలు వాళ్ళు కూడా ఎంతో అందంగా కన్పిస్తారు నువ్వు వొట్టప్పుడే యింత అందంగా వున్నావ్, ఇప్పుడున్న హీరోలందరూ నీముందు దిగదుడుపే! యిక స్టిల్స్ తీస్తే చెప్పాలా? ఐతే, అందుకు యాభై రూపాయలు లాతాయి [illegible] తియ్యడం నేనూరికేనే తీస్తానక్కో"

ఆనంద్, వచ్చేప్పుడు తన ఫోటోలు కొన్ని తెచ్చుకున్నాడు అవిచూచి, ఖన్నా చప్పరించేశాడు "అబ్బే! యీ ఫోటోలా? ఇవి ఫోటోలా అని? ఎవరూ తీసింది! ఛ, మరీ అల్లా కుర్చీమీద చెయ్యేసి, పక్షవాతంవచ్చిన వాడికిమల్లే నుంచున్నావేంటీ!"

ఆనంద్ సిగ్గుపడ్డాడు జేబులోంచి ఒక యాభై తీసిచ్చాడు ఖన్నా మూణ్ణాలనుంచి ఆ హోటేలు బిల్లు చెల్లించలేదు అందుకనిగాని మరెందుకైనాగాని, ఆనంద్ని తీసికెళ్ళి జోషీకి పరిచయం చేశాడు. మొత్తంమీద యింకో వారంలో దాదాపు రెండు వందలువదిలేశాడు ఆనంద్ దగ్గర్నుంచి ఒక సూటు 'తాకట్టు' పెట్టించాడు రెండు మట్లు అరువు తీసుకున్నాడు ఒక బూట్లజత తొడగేసుకున్నాడు మొత్తంమీద యిక ఆనంద్ దగ్గర యేమీ లేదని తేపోయింతర్వాత, హోటేలు మేనేజరు ఆనంద్ని బయటికి వెళ్ళగొట్టేసింతర్వాత, ఖన్నా యథాప్రకారం ఈలోకంతో సంబంధం లేనట్టు, కళ్ళు సగం మూసుకుని, నిద్రపోతున్నట్టు నటించాడు ఆనంద్ని అసలెప్పుడూ చూచే యెరగనట్టు ప్రవర్తించాడు.

హోటేలు నుంచి గెంటించుకున్న తర్వాతగాని, ఆనంద్కి స్పృహరాలేదు తన అందాన్ని ఖాతరు చెయ్యని ప్రపంచమూ వుంటుందని అప్పుడుగాని అతనికి తెలియలేదు 'ఖన్నా జేబుదొంగ! కోటు అటూ యిటూ తిరగేసి, జేబుల్లో వున్న వస్తువులు నాలుగూ కొట్టేసి, కోటువతల పారేశాడు !'

ఇప్పుడు ఆనంద్ ఒంటరిగాడు, జేబు ఖాళీ ప్రపంచం అంతా అతన్ని అనుమానంగా చూస్తోంది

ఆ రాత్రి, బొంబే సెంట్రల్ స్టేషన్ సెకండ్ క్లాస్ వెయిటింగ్ రూమ్లో గడిపాడు, పర్నాడు ప్రొద్దున్నే లేచి, రాజ్ మహల్ స్టూడియో కెళ్ళడు ఇవ్వాళ 'టెస్ట్' తీసుకుంటానని చెప్పాడు జోషి మొన్న

తనొకవేళ, యివ్వాళ 'టెస్ట్'లో నెగ్గితే! ఆనంద్ ఆలోచనలు కళ్ళెం లేకుండా పరుగెత్తినై. 'పేరు మార్చుకోవాలి, ఏ పేరైతే బావుంటుంది? కాదు! బొంబంకు బ్యాక్ కాదైతే బావుంటుంది!! ఆ కార్లో కూర్చుని వెళ్తూన్నట్టేవుంది. సరాసరి కారెళ్ళి తాజ్ మహల్ హోటేలు ముందాగింది హోటేల్లో, షిఫాన్ చీరె కరకర లాడిస్తూ, ఒక సీతాకోక చిలుక జగజగా వచ్చింది తనవేపుకు, చిరునవ్వు లొలకబోస్తూ '

"ఒక చిరునవ్వు విసురు!"అన్నాడు జోషి

ఆనంద్, ప్రొద్దున్నుంచీ యేమీ తినలేదు, కాఫీ తాగలేదు చిరునవ్వు నవ్వాలని ప్రయత్నించాడు

"అదేంటోయి! క్వినైన్ తిన్నట్టు పెడావా ముహం? నవ్వు ఒక చిరునవ్వు నీ ముందొక అందమైన అమ్మాయి నిలబడుందనుకో ఆ అమ్మాయి చూస్తున్నాననుకో అప్పుడెలా నవ్వుతావ్, అలానవ్వు .."

"హి హి హి హి "

ఆ నవ్వులో ప్రాణంలేదు

"ఇంకెంటే గాడిద బాగా ఓండ్ర పెడ్తుంది" అన్నాడు జోషి, "సరే, కాస్సేపేడువు, అదైనా చేతనౌతుందేమో చూద్దాం ముహం అంతా విచారంగా పెట్టాలి కళ్ళల్లో కన్నీళ్ళు కనకే పెనవులు, భయభ్రాంతుడవై పోయినట్టు, నిరాశామయజీవితానికి ప్రతిబింబంగా వుండాలి."

ఆనంద్ శ్రీ ప్రయత్నించాడు కాని తన ముహం యెంతో వికృతంగా వున్నదని అతనికే అనిపించింది, సిగ్గేసి నవ్వేశాడు జోషీకి కోపంవచ్చింది "కట్" అంటూ అరిచాడు "వెధవలు యాక్టింగంటే యేమిటో తెలవదు, యెగబడొస్తారు పూరికే జమిగ్రామం నుంచీ, రాజా పూరుకుంచీని!"

"కటౌట్!"

ఏంచేస్తాడు ఆనంద్? గెటౌటై, రాజమహల్ రంగం బయటికొచ్చాడు బయటంతా చిందరవందరగా వుంది, పాత ఫర్నిచరు, చిరిగిన తెరలు, కత్తి నార సంచులు, విరిగిన వెదురుబద్దలు, మోల్డింగుముక్కలు, ప్లాస్టర్ బొమ్మల ముక్కలు అక్కడకెళ్ళి కూర్చున్నాడు ఎదురుగా విరిగిన నటరాజు బొమ్మ పొగులుపడుంది

(మిగతా 6 వ పేజీలో)



ప్రసాద్ గోప్ & ప్రభ పెన్ను
ప్రసాద్ పెన్ వర్క్సు, ఐతానగర్ తెనాలి
ఫోన్ 214



శూలహారిణి

పరిమాణశూలలకు- లేం కడుపు నొప్పులకు ప్రసిద్దిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్నిసంవత్సరముల నుంచి యున్ననూ. ఎంత సోడా పుప్పు సేవించియున్ననూ. ఏ వయస్సులో యున్ననూ ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

15 రోజుల మందు ఖరీదు రు 20/- ముందుగారు 5/ అడ్వాన్సు పంపవలెను

అనుభవ వైద్యశాల
బ్రాంచి 177/ గోవిందప్ప నాయక్ వీధి. మద్రాసు 1
స్టాకిస్టు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట. విజయవాడ-2
గుడివాడ హనుమంతరావు. తెనాలి.
పద్మనాభ మెడికల్ స్టోర్స్ - గుంటూరు.



మిమ్ములను దొంగలనుండి, క్రూర మృగముల బారినుండి రక్షించును విహారములందు, ప్రయాణములందు, నాటకములందు ఉపయోగపడును తేలికగా నుండి మిరిమిట్లు గొల్పు కాంతితో ఆటోమేటిక్గా 6 సార్లు ప్రేలి అపాయముల నుండి రక్షించును
నెం 777 888 999
ధర రు 8/- 10/- 15/-
25 రౌండ్లు ఉచితం. ప్రత్యేకముగా 100 రౌండ్లు రు 5/-. లెదర్ కేస్ రు 6/- లైసెన్సు అవసరం లేదు. పోస్టేజి రు 2/-.
ASHIAN WATCH HOUSE
BOMBAY-26



"నాకు 50 సంవత్సరముల వయస్సయింది. నేను 40 ఏళ్లనుంచి కృష్ణవేణి సిరాను తృప్తితో వాడుచున్నాము
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్, 292, T. H. రోడ్, మద్రాసు-21



ఋతుక్రమం ఆలస్యమైతే?
దేవి పిల్సు వాడండి
DEVI Pills
SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS-21. GRAMS ORCAS (ESTD 1946) PHONE 55357
(ADVT. PERMITTED UNDER G.O.MS.NO 1121, HEALTH.)
స్టాకిస్టు: దాదా అండ్ కో. జవహర్లాల్ నెహ్రూ రోడ్డు, (మహబూబ్గంజ్) హైద్రాబాదు
లేని జిల్లాలలో స్టాకిస్టులు కావలెను.

మిండిఫ్
పుష్టిగా ఉండే కోడి పిల్లలకు, పెద్ద గుడ్డులకు
మిండిఫ్ ఖనిజ సంబంధమగు క్రొత్త ఆదనపుఆహారము. కోళ్లు త్వరగా పెరుగుటకు, ఎక్కువ గుడ్లు పొందుటకు అవసరమైన కేల్షియము, ఫాస్ఫరస్, మేంగనీస్ మరియు యితర ఖనిజ పదార్థములు దీనిలోగలవు.
ఆరోగ్య కరమైన కోడి పిల్లలు కావాలన్నా...
ఎక్కువ గుడ్డులు కావాలన్నా...
...మిండిఫ్ రెండింటికీ ముఖ్యమైనది.
ఇది 'బూట్స్'వారి తయారు
Boots
అన్ని దుకాణములలోను, మందుల షాపులలోను లభించును.
NATIONAL BM 160 TEL.

బ్యాడ్మింటన్‌లో ఆంధ్రపై హైద్రాబాద్ గెలుపు

హైద్రాబాద్‌లో జరుగుతున్న ఆరవ బాడ్మింటన్ జాతీయ ఛాంపియన్‌షిప్పు పోటీల్లో, క్రితం సంవత్సరం ఛాంపియన్లయిన ఆంధ్ర జట్టును హైద్రాబాద్ జట్టు ఓడించింది ఆంధ్రజట్టు ఈ ఆటలో విఫలమైంది

ఈ పోటీలింకనూ పూర్తికాలేదు ఇప్పటికే ఆడిన 8 ఆటల్లోనూ హైద్రాబాద్ అన్నింటినీ గెల్చుకుంది. ఆంధ్ర ఏడు ఆటలను గెల్చుకుంది. ఆంధ్ర మరోజట్టులోనూ, హైద్రాబాద్ జట్టు రైల్వే, మైసూర్ జట్టులలోనూ ఆడవలసిఉంది

గురువారంనాటి వరకూ తేలిన ఫలితాలనబట్టి హైద్రాబాద్, ఆంధ్ర జట్టులు రెండూ అగ్రస్థానంలో ఉన్నాయి. ఆ రెండు జట్టు లిప్పటికీ ఓటమిఎరుగవు. హైద్రాబాద్‌కు ఏడూ, ఆంధ్రకు ఏడూ పాయింట్లూ లభించాయి

ఆంధ్ర క్రీడారంగంలో అనైక్యత

ఆంధ్రజట్టు గతసంవత్సరం ఛాంపియన్‌షిప్ సాధించినది. ఈ సంవత్సరం కూడా ఆంధ్ర జట్టు పోటీల్లో ప్రదర్శిస్తూన్న ఆట తీరును బట్టి తన ఛాంపియన్‌షిప్పను నిలబెట్టుకుంటుందనే ఆశించారు. కాని ఆ ఆశలు నెరవేరే అవకాశాలు కన్పడటంలేదు. అయితే రెండు జట్టులూ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవే అయినా, ఆంధ్ర జట్టుగానూ, హైద్రాబాద్ జట్టుగానూ బాల్ బాడ్మింటన్‌లోనూ కూడా పాల్గొనే దుస్థితి నేటికీ కొనసాగడం శోచనీయమనే చెప్పాలి ఇప్పటికీ ఆ ప్రాంతీయ భేదాలు ఈ క్రీడారంగంలో ఎందుకు కొనసాగుతున్నవో అన్నది దురూహ్యం ఈ రెండు ప్రాంతీయ సంస్థలకూ ఎందుకు ఐక్యత పొసగడంలేదో స్పష్టం. అందుకు కారణం, పదవుల రాజకీయాలేమోననే శంక ఉండడంలో ఆశ్చర్యంలేదు. ఇప్పటికైనా, క్రీడాకారులూ, ఆ సంస్థ నిర్వాహకులూ ఈ అనైక్య పరిస్థితిని తొలగించడానికి గట్టిగా కృషిచేస్తే, ఆంధ్ర క్రీడాకారులు మరింత రాణింపుకు రావడం ఖాయం. ఈ వాస్తవాన్ని అందరూ అతిత్వరితంగా గుర్తిస్తే అంత మంచిది

ఇకపోతే, పోటీలమాట. ఆంధ్రజట్టు, మైసూరును సునాయాసంగానే ఓడించింది. తరువాత ఆంధ్ర - మద్రాసుల ఆట ఆసక్తిదాయకంగానూ, ఉద్వేగపూరితంగానూ ఉంది. జాతీయ ఛాంపియన్ జట్టైన ఆంధ్ర కేవలం రెండు ఆటలను గెల్చుకున్నా, మద్రాసుజట్టు గట్టి పోటీయే ఇచ్చిందని చెప్పవచ్చు ఆంధ్ర జట్టులోని భావనారాయణ రైట్ బాక్‌గా ఆడి తన అద్భుత ప్రావీణ్యాన్ని చాటారు అదేవిధంగా ఆంధ్ర-కేరళ ఆటకూడా ఆసక్తిదాయకంగా ఉంది. ఈఆటలోకూడాభావనారాయణఅద్భుతంగా ఆడారు. కేరళ డిఫెన్సు బలహీనంగా ఉంది. ఆ జట్టు పోటీ భయంతో ఆడి, ఆటను పోగొట్టుకున్నది.

ఈ పోటీల్లో ఇప్పటికి జరిగిన విస్మయకర సంఘటన మైసూరు జట్టు రైల్వేజట్టు నోడించడం.

హైద్రాబాద్ ఇంతవరకూ ఆడిన ఆటలన్నింటినీ సునాయాసంగానే గెల్చుకుంది.

అఖిలభారత బాల్ బాడ్మింటన్ సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ యస్ నరోత్తమరెడ్డి, కార్యదర్శిగా హమీద్ పాషా ఎన్నుకోబడ్డారు

సైకిల్ పందెంలో నారాయణరావు గెలుపు

హైద్రాబాద్‌లో జరిగిన సైకిల్ పందాల్లో, 30 మైళ్ళ పోటీలో కంకిపాడుకు చెందిన ఎస్. నారాయణరావు, ప్రస్తుత జాతీయ ఛాంపియన్ అయిన విజయవాడ వాస్తవ్యుడు షేక్ బాబుల్‌ను ఓడించి, ప్రథమస్థానం సంపాదించుకున్నాడు

ఆరుమైళ్ళ పోటీలోనూ, దూరపు పోటీల్లోనూ, సికింద్రాబాద్ రైల్వే క్రియేమన్ క్లబ్బుకు చెందిన వి. బాలయ్య రెండింటిలోనూ ప్రథముడుగా వచ్చాడు. గతసంవత్సరం ఆరుమైళ్ళ పోటీలో మంచి నైపుణ్యం ప్రదర్శించిన దశరథ్ రెండవవాడుగా వచ్చేదశలో అతని సైకిలు సీటు ఊడిపోయి, చివరకు నాల్గవవాడుగా వచ్చాడు. నిజంగా ఆ యువకునకు ఈ సంఘటన దురదృష్టకరమైందనే చెప్పాలి.

జూనియర్ పోటీల్లో, మహమ్మద్ పాషా ప్రథముడుగా వచ్చాడు.

బాలికల పోటీల్లో సుమన్‌కుమారి సూర్య ప్రథమస్థానం సంపాదించింది. ఈ పోటీ లత్యంత ఆసక్తిదాయకంగా జరిగాయి. ప్రేక్షకులను బాగా ఆకర్షించి ఉత్తేజపరిచాయి.

ఆసియా టేబుల్ టెన్నిస్‌లో జపాను ఘనవిజయాలు

బొంబాయిలో జరిగిన ఆసియా టేబుల్ టెన్నిస్ వ్యక్తిగతఛాంపియన్‌షిప్పుపోటీ ఫైనల్సులో అన్నిరకాల పోటీల్లోనూ జపానువారే గెల్పును సాధించుకున్నారు.

జపాన్ ఆటగాడు ఇకిరా ఓగిమురా ఒక్కడే మూడు బహుమతులను సాధించాడు. ఒకే ఆటగాడు మూడు బహుమతులను సాధించడం ఆసియా టేబుల్ టెన్నిస్‌పోటీల్లో యిదే ప్రథమం

ఓగిమురా, పురుషుల సింగిల్స్‌లోనూ, డబుల్స్‌లోనూ, మిక్సెడ్ డబుల్సులోనూ ఫైనల్సులో గెలిచాడు. అతడు పూర్వం రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్

పురుషుల డబుల్సులో ఓగిమురా, మురకామీలు జపానుకు చెందిన హోషినో, షిబుటానీలను సునాయాసంగా ఓడించారు.

సింగిల్స్ ఫైనల్సుఆసక్తిదాయకంగా ఉంది ఓగిమురా, కొరియాకు చెందిన లీ డాల్‌జూన్‌ను ఓడించారు ఓగిమురాకుగల అనుభవమే అతని గెల్పుకు ప్రధాన కారణం.

స్త్రీల సింగిల్సులో, జపానుకు చెందిన యామైజూమా, మురకామీని ఓడించి ఛాంపియన్‌షిప్పుసాధించింది

"మిక్సెడ్ డబుల్సు ఆట ఆసక్తిదాయకంగా ఉంది.

భారత ఆటగాడు థాకర్సే కొరియాకు చెందిన లీ డాల్ జూన్‌తో ఓడిపోయాడు కాని అతడు తన ప్రతిభను బాగానే ప్రదర్శించాడు మరో భారత ఆటగాడు గౌతమ్ దివాన్ కూడా ఓగిమురాతో ఆడినపుడు తన నైపుణ్యతను ప్రదర్శించాడు

జపాను ఆటగాండ్రతోనో, భారత మహిళ ఆటగాండ్రయిన ఇందిరా అయ్యంగారు, మీనాపరంజపేలు ఓడిపోయారు మరో భారత మహిళ ప్రిస్కా జారివాలా వియత్నాంకు చెందిన ప్రాంతికెన్‌తో ఓడిపోయింది.

వాలీబాల్‌లో భారతదేశంపై రష్యా గెలుపు

భారత - రష్యా జట్టులకు జరిగిన మొదటి టెస్టు పోటీలో రష్యా జట్టు నెగ్గింది. అదేవిధంగా మరో రెండు టెస్టు పోటీల్లోకూడా రష్యా భారతదేశాన్ని ఓడించింది

రెండవ టెస్టుపోటీ అలహాబాద్‌లో జరిగింది. ఆటను చూడడానికి పదివేల మంది వచ్చారు. రష్యాజట్టు ఆటతీరు ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. ఈ టెస్టు పోటీని రష్యాజట్టు సునాయాసంగా గెల్చింది. రష్యాజట్టు ఆటలో అత్యున్నతమైన టీంవర్కు, సమగ్రమైన సమన్వయమూ కల్పించింది వారి శక్తివంతమైనస్మాష్‌లూ, ఆ అద్భుతమైన సర్వీసు చూడ ముచ్చటగా ఉంది. భారతదేశ జట్టు ఆఖరి ఆటలో రష్యా జట్టుకు గట్టిపోటీ ఇచ్చింది.

కలకత్తాలో జరిగిన మూడవటెస్టు పోటీలో భారత జట్టు రష్యాజట్టును నోడించినంతపని చేసింది. కాని చివరకు గెలువలేక పోయింది. భారతీయులీ టెస్టు పోటీలోనే తమ అసలు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రష్యాజట్టు గట్టి పోటీ యిచ్చి, వారిని కలవర పరిచారు ప్రపంచ ఛాంపియన్‌షిప్పును సాధించిన సోవియట్ జట్టులోని అరుగురు ఆటగాండ్రు భారతదేశంలో ఆడిన జట్టులో ఉన్నారు.

డ్రా అయిన కాన్పూరు క్రికెట్టు టెస్టు పోటీ

వెస్టిండీస్ - ఆస్ట్రేలియా క్రికెట్టు టెస్టు పోటీలో భారత - పాకిస్తాన్‌ల రెండవ టెస్టు పోటీని పోల్చిచూస్తే, మనదేశంలో జరిగిన టెస్టుపోటీ అసలెందుకనిపిస్తుంది.

ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్టుల పరుగులు గడియారంతో పాటుగా పరుగులెత్తి క్రికెట్టు ఆటపైనున్న ఆసక్తిని మరింత పెంపొందింప చేస్తే, భారతదేశంలో జరిగిన ఆట ఆసక్తినే చంపివైచే ధోరణిలో సాగిందనిచెప్పడం అసమంజసంకా దనుకుంటాను

ఉభయ జట్టుల బాటింగూ, రేడియోలో వినడానికే విసుగుపుట్టినప్పుడు, ప్రేక్షకుల కెంతో విసుగు పుట్టుందనేది వేరుగా చెప్పాలా? ఈ విధంగా ఉభయదేశాల జట్టుల ఆట కొనసాగితే, టెస్టు పోటీలందు ఆసక్తి తగ్గి, ఆటకు నష్టం తెస్తుందనేది ఆటగాండ్రు గమనించటమవసరం

ఆటలో ఆటగాడు జాగ్రత్తగా ఆడాలనే విషయాన్ని ఎవరూ కాదనరు కాని రోజల్లా ఆడి 170 పరుగులూ, 150 పరుగులూ సాధిస్తే ఆటలోఆసక్తే ఉద్వేగమూ ఎలా ఉంటుంది?

జయసింహ ఓపినింగ్ బాట్సుమన్‌గా తన స్థానాన్ని నిలబెట్టుకున్నందుకు సంతోషమే అతడు వర్ధిల్లవలసిందని అందరూ మనసారా కోరుతున్నదే తాను తొందరపడి ఆడితే, తనకు మరల స్థానం దొరకదేమోనన్న భయంకూడా, అతణ్ణి వేధించి ఉంటుంది జరిగిన సంఘటనలనుబట్టి అట్టి భయముండుట సహజం. ఆ భయాన్ని అంత తేల్గ్గా త్రోసివేయడం నిజానికి అన్యాయంకూడాను కాబట్టి, సెలెక్షను కమిటీకూడా, ఆటగాండ్రప్రతిభనుగమనంలోకి తీసుకొని, ఎన్నిక చేస్తుంటే, ఇలాంటి భయాందోళనలు ప్రధానంగా ఆటగాండ్ర నైపుణ్యాన్ని కుదించలేవు. అప్పుడు వారికా భయముండదు స్వేచ్ఛగా ఆడతారు ఏమైనా జయసింహ ఆటలో త్వరగా పరుగులు సాధించడమన్నది అవసరం ఎన్నికలోకూడా అవసరం వచ్చినప్పుడు, త్వరగా పరుగులు చేయ కలిగిన బాట్సుమన్‌కు అవకాశం యివ్వడం అవసరం. ఓపినింగుబాట్సుమన్ సమస్యనేది భారతదేశాన్ని వేధిస్తున్నదే. అటువంటి సమస్యను జయసింహా పరిష్కరించినందులకు అతని కభివందనలు అతనికి మంచి భవిష్యత్తు కలదనడంలో సంకోచమక్కరలేదు

కార్యాచరణకు సిద్ధం కావాలి

(8వ పేజీ తరువాయి)

నిర్దుష్టంగానే పైన తెలియపరిచాను.

ఈ మౌలిక విధాన సౌకర్యపు చారిత్రాత్మక ప్రాధాన్యతను మనం తీవ్రంగా యోచిస్తే ప్రమాదం బోధపడుతుంది. ఈప్రతిపాదనలోగల విధానం ప్రప్రథమంగా ఇంచుమించు ప్రైవేటు రంగానికి ప్రభుత్వరంగాన్ని వప్ప చెప్పడమన్నమాట

ప్లానింగ్ కమిషన్ రూపొందించిన పథకం కొత్తదేమీ కాదు. మైసూరులో మిర్జా యిస్మాయిల్ హయాంలో ప్రభుత్వం పరిశ్రమలను ప్రారంభించడమూ, ఆ తరువాత ప్రయివేటు రంగానికి వప్పగించడమూ జరిగింది. అప్పుడా పరిశ్రమలు లాభాలు సంపాదించడం ప్రారంభంకాగానే, వాటిని ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు వప్పగించబడ్డాయి. మిర్జా ఇస్మాయిల్ మైసూరులో జరిగినట్టే, నెహ్రూ భారతదేశంలోకూడా, జరగాలని ప్రయివేటు రంగం తనకు హామిని కోర్తుంది.

'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఎలా వ్రాసిందో చూడండి "మైసూరులో ప్రభుత్వంప్రారంభించినపరిశ్రమలను అత్యంతఅల్పకాలంలోప్రయివేటు రంగంగా మార్చుదాన్ని సర్‌మిర్జా యిస్మాయిల్, చెప్పుకోదగినంత విజయంతోనే సాధించాడు

"మిశ్రమ ఆర్థిక విధానానికి సరిపోయే అద్భుత పద్ధతి అది ఆ విధానం ప్రభుత్వానికీ, ప్రయివేటు పెట్టుబడికీ వచ్చు ఘర్షణలను తొలగిస్తుంది అదే సమయంలో నూతన పరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వానికి వనరులను కల్గిస్తుంది"

ఆ విధంగా మన జాతీయార్థిక విధానంలో ప్రభుత్వ రంగానికి అధికలాభం చేకూర్చే మార్గాన్ని ప్లానింగు కమిషను తొక్కిడంలేదు సరిగదా! పైపెచ్చు ఆ రంగాన్ని బలహీనపరచి, చివరకు ప్రయివేటు రంగానికే ప్రభుత్వ రంగాన్ని అమ్మివేస్తోంది

ఈ పరిస్థితిని మార్చి ప్రభుత్వ రంగాన్ని రక్షించడానికి ఇంకనూ వ్యవధి ఉంది ప్రభుత్వరంగం పట్ల పవిత్రమైన జాతీయ విధానాలుల్లంఘింపబడకుండా హామీ ఏర్పరచడానికి వ్యవధి ఉంది భారత ప్రజలు చెమటోడ్చి గావించిన శ్రమ, సుదీర్ఘ త్యాగాల మూలంగా ప్రభుత్వ పరిశ్రమలు నెలకొన్నాయి అటువంటి పరిశ్రమలను, స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్టు దురాశాపరుల కిమ్మకుండా చేసేటందుకింకనూ వ్యవధి ఉంది

ప్రభుత్వ పరిశ్రమల వాటాలమ్మడానికిఅంగీకరించిన ప్లానింగుకమీషను సూచనను, దేశభక్తికల్గిన పార్లమెంటు సభ్యులందరూ వ్యతిరేకిస్తారనుటలో ఎట్టి సందేహమూ లేదు.

"నిజమైన భారతీయునిగా ప్రవర్తించాలని" తన పార్లమెంటు సభ్యునికి మాండేటిచ్చుట ద్వారా ప్రతివారూ సహాయ పడవచ్చు అంతేకాదు, ప్రయివేటు రంగపు బంటువలెనూ, విదేశ గుత్తపెట్టుబడి దారుల బంటు వలెనూ ఈసమస్యపై తనపార్లమెంటు సభ్యుడు మౌనం వహించకుండానూ, లేదా సమర్ధించరాని ప్రణాళికా సంఘం సిఫారసులను సమర్థించకుండానూ తన పార్లమెంటు సభ్యునకు ప్రతివారు మాండేటివ్వాలి.

పిల్లల సీరియల్ నవల:

చిన్నారి విజయం

శ్రీ పిళ్లా సుబ్బారావుశాస్త్రి

పూర్వకథ:

[వేణూ గ్రామాన్ని రజకారులు తగులబెట్టి అతని చెల్లెల్ని చంపి అమ్మనెత్తుకు పోయారు అతని చెల్లెల్ని చంపింది ఆఊరుకు చెందిన కాసిమే కాసిం కూతురు ముంతాజ్ వేణూ స్నేహితురాలు వారిద్దరూ జరిగిన ఘోరానికి ఏడుస్తూంటూరు ఇంతలో వేణూ నాన్న వచ్చి, ఊరడిస్తాడు వారంతా మరో ఊరుకు ప్రయాణమవుతారు ఆ ఊరిలో పార్వతమ్మ అనే వితంతువు ఒక హోటలును నడుపుతూవుంటుంది వీరంతా అక్కడకు చేరుకుంటారు ఉద్యోగం దొరక్క అవస్థపడే భీముడు (వేణు తండ్రి) బందిపోటు దొంగగా ఉండటానికంగీకరిస్తాడు తండ్రి దొంగతనాన్ని వేణూ పసికట్టేస్తాడు తండ్రిచేసే పనికి వేణూ బాధపడి అన్నం మానేస్తాడు]

భీముడి కథనం:

ఇంతలోనే పరిస్థితులు యింతగా మారిపోతాయని నేను అనుకోలేదు.

నేను ఎలాంటి వుద్యోగం చేస్తే మాత్రం వీళ్ళ కెందుకూ? పాపం, పుణ్యం యివన్నీ నిన్నకాక మొన్న పుట్టిన యీ వేణూకి తెలుసా? నాకు తెలుసా?

నేను ఎన్నివిధాల ఆలోచించి, ఎన్నాళ్ళు ఆలోచించి యీ వుద్యోగంలో ప్రవేశించేనో వీడికేం తెలుసూ?

'ఒకరూపాయి ఆర్జించడానికి ఎంత కష్టపడాలో వీడికేం తెలుసూ?

పాపంచేసో పుణ్యంచేసో ఆర్జిస్తున్నాను. వంట చేసి పెడుతున్నాను తినడానికి వీడికి కష్టమా?

పైగా, ఇది పాపపు సొమ్ము పాపపు తిండి తింటే అరగదూ అంటాడా?

సరే, పసివాడు లోకంగురించి వీడికింకా తెలీదు, కాబట్టి అన్నాడు.

బాగానేవుంది కానీ, పార్వతి కూడా అదేమాటా?

చిన్నప్పట్నుంచీ కష్టపడింది. కష్టం సుఖం తెలుసు ఇన్ని తెలిసీకూడా - నేను చేస్తున్న వుద్యోగం ఫలానా అని తెలియగానే-నీకూ, నాకూ సంబంధం లేదు అని వెళిపోయింది!

పైగా వీళ్లంతా సత్యాగ్రహం కూడాను.

'ఇక్కడ వీడు సత్యాగ్రహం! వీడితోపాటు ఆ పిల్ల సత్యాగ్రహం!

అక్కడ పార్వతి హోటలు కూడా మూసేసి- నిరాహార దీక్ష ప్రారంభించింది!

నేను ఎవరికోసం ఆర్జిస్తున్నానో ఎవరికోసమయితే యీపాడు వుద్యోగానికి కూడా దిగానో... వాళ్లకి అఖ్ఖర్లేని ఉద్యోగం నా కెందుకూ?—

కానీ -

ఇవాళ నేను ఒక ముఖ్యమయిన-ప్రమాదమయినకార్యం చెయ్యవలసి వుంది.

మా బందిపోటు ముఠాని గురించి పోలీసులు దర్యాప్తులు సాగిస్తున్నారు

అంచేత, ఇక్కడనుంచి మకాం మార్చేయాలని నిశ్చయించుకొన్నాడు మా నాయకుడు.

కొన్నాళ్లపాటు దొంగతనంకూడా ఆపాలని నిశ్చయించుకొన్నాడు

ఆ కారణంచేతనే-యివాళ రాత్రి పెద్ద దోపిడీ జరగవలసివుంది అది సామాన్యమయినది కాదు. బ్యాంకు దోపిడీ!

నగరంలో వున్న బ్యాంకును అర్థరాత్రివెళ్లి దోచుకోవాలి! ఆ డబ్బుతో కొన్నాళ్లు 'దోపిడీలు' లేకుండా జీవించాలి!

నేను అంచేత యివాళ ఖచ్చితంగా వెళ్ళి తీరాలి! ఒక్క మానాయకుడు తప్ప, మిగతా అందరంకూడా యీ దోపిడీలో పాల్గొని తీరాలి!

ఇవాళ వెళ్ళినవాణ్ణి - మళ్ళీ ఆరునెలలవరకూ వెళ్ళనవసరం ఉండదు! అంత డబ్బు దక్కుతుంది!

కానీ, యేంలాభం?

ఆ డబ్బు వీళ్ళ కెవరికీ అఖ్ఖర్లేదు! ఆ సొమ్ము వీళ్ళెవరూ తినరు!

ఏం చేసేది?

నా మనసు మార్చుకోవలసి తప్పింది కాదు!

వీళ్ళకి అఖ్ఖర్లేనిడబ్బు నేనేంచేసుకుంటాను? ..నా కెందుకూ?

ఇక, నాకు రాత్రి బ్యాంకుదోపిడీకి వెళ్ళవలసిన అవసరం కూడా లేదు!

వేణూని పిలిచాను.

'వేణూ! నేను మనసు మార్చుకొన్నాను. ఈ వుద్యోగం మానేస్తున్నాను' అని చెప్పాను.

'నిజంగా నా నాన్నా!' అన్నాడు వేణు. వాడి కళ్ళవెంబడి జలజలా నీళ్ళు కారేయి!

'నిజం! నీమీదఒట్టు!!'అన్నాను

'ఇప్పుడే వెళ్ళి ఆ బందిపోటు నాయకుడికి-రాత్రినుంచీ రానని చెప్పి వస్తాను!' అన్నాను

'నువ్వెందుకు నాన్నా చెప్పడం? నే వెళ్ళి చెప్పి వస్తాను. లేకపోతే, ఉత్తరం రాసియివ్వు ఇచ్చి వస్తాను!' అన్నాడు వేణు

నాకు నవ్వు వచ్చింది. ఇంకా వాడికి నామీద నమ్మకం కుదరలేదు!

'సరే, వుత్తరం రాసియిస్తాను. తీసుకువెళ్ళి యివ్వు!' అన్నాను

ఉత్తరం రాసి యివ్వడం వల్ల - వాళ్ళతో విరోధం కూడా రాదు!—

ముందుగావెళ్ళి ముగ్గురికీ కాఫీ కలిపేను నేనూ, ముంతాజ్, వేణూ ముగ్గురం కాఫీ తాగేము.

తర్వాత—

నాకు వొంట్లో బాగులేదనీ, రాత్రి బ్యాంకు దోపిడీకి రాలేననీ వుత్తరం రాశాను



"సరే నాన్నా! యిది తీసుకువెళ్ళి నేను యిచ్చేస్తాను. నువ్వు పార్వతి పిన్నిదగ్గరకు వెళ్ళి యీ సంగతిచెప్పి భోజనానికి తీసుకురా! అంతా కలిసి భోజనం చేద్దాం! నీతో ముంతాజ్‌ని కూడా తీసుకువెళ్ళు!" అన్నాడు వేణు, బట్టలు గబగబా మార్చుకొని

వాడి సంతోషం ఆ తొందరా చూస్తే నాకు నవ్వు ఆగిందికాదు!

అన్నిటికీ "ఊఁ" అన్నాను.

వేణూ వుత్తరం తీసుకొని, బందిపోటు ముఠా వుండే స్థలంగురించి గుర్తులు అన్నీ తెలుసుకొని - గబగబా వెళ్ళిపోయాడు

నేనుకూడా బట్టలు మార్చుకొని, ముంతాజ్‌ని తీసుకొని పార్వతి దగ్గరకు వెళ్ళాను.

పార్వతి అవాళకూడా హోటలు తీయలేదు.

లోపల ఒంటరిగా కూర్చొనివుంది.

ముందు వెళ్ళగానే పలకరించలేదు. పిలిచినా పలకలేదు

అప్పుడు ముంతాజ్ వెళ్ళి సంగతంతా చెప్పింది

'నిజంగా?' అంది

'ఊఁ' అంది ముంతాజ్.

నేనుమాత్రం అటుపక్కకి కూడా చూడకుండా నించున్నాను

ఇంతలో పార్వతి నా కాళ్ళమీద పడి 'నన్ను క్షమించండి!' అంది

నేను తుళ్ళిపడి- ఆశ్చర్యపోయాను. 'నువ్వే నన్ను క్షమించు!' అన్నాను.

తర్వాత-

'మనం మనింటికి వెళ్దాం! ఈపాటికి వేణూకూడా యింటికి వచ్చేసివుంటాడు. ఇవాళ అందరం అక్కడే భోజనం చేద్దాం!' అన్నాను నేను

'అయ్యో! వేణూని ఆ దుర్మార్గుల దగ్గరకి పంపించేరా? ఎంత పిచ్చి పని చేశారు?' అంది పార్వతి.

'అచ్చే! వేణూని వాళ్ళేంచెయ్యరు పార్వతీ!' అన్నాను

'లేదు నాకేదో భయంగా వుంది!—ముందు మనం వెళ్ళి-రాత్రి ఇలా బ్యాంకు దోపిడీ జరగబోతున్నదని పోలీసులకి చెప్పివద్దాం! తర్వాత- వేణూదగ్గరికి వెళ్దాం!' అన్నది పార్వతి.

'మనం రిపోర్టు యిస్తే నన్నుకూడా పట్టుకోరా మరి?' అన్నాను

'లేదు అలా జరగకుండా నేను చూసుకుంటాను! నామీద దయవుంచి నేను అన్నదానికల్లా మీరు 'అవును' అనండి!' అన్నది పార్వతి

'సరే కానీ, యీ రభసంతా ఎందుకూ? ఇదంతా లేనిపోని బాధ కదూ!' అన్నాను నేను

'ఏంకాదు! నాకేదో భయంగా వుంది. ముందు పోలీసుస్టేషన్‌కు వెళ్దాం పదండి!' అన్నది పార్వతి

పార్వతీ, నేనూ, ముంతాజ్ కలిసి పోలీసు స్టేషన్‌కు వెళ్ళాం.

పార్వతి యిలా రాత్రి దోపిడీ జరగబోతోందనీ, జాగ్రత్తగా వుండమనీ చెప్పింది

ఈ సంగతి వాళ్ళు చెప్పుకుంటూ వుండగా విన్నట్టు చెప్పింది

వాళ్ళు ఎక్కడ వుంటారో చెప్పమని అడిగేరు పోలీసు ఇన్‌స్పెక్టర్.

'అదేం మాకు తెలీదు!' అని చెప్పింది పార్వతి

'సరే తగిన జాగ్రత్తలన్నీ తీసుకుంటాము ఈ సంగతి చెప్పినందుకు చాలా సంతోషం!' అంటూ ఇన్‌స్పెక్టర్ పార్వతి అడ్రస్ తీసుకున్నాడు.

తర్వాత - ఇంటికి చేరుకున్నాం.

వేణూ యింకా రాలేదు

'ఇక ఆలస్యంచెయ్యడంబాగుండదు! పదండి ఆ ముఠా ఎక్కడవుంటుందో అక్కడికి వెళ్దాం! నా వేణుకు యేదో ఆపద సంభవించింది!' అంటూ గాభరాపడింది పార్వతి.

అప్పటికి చీకటి పడుతోంది.

ఆవాళ పూర్ణిమ!

చందమామ అప్పుడే మీదకి ఎక్కుతున్నాడు

ముగ్గురం - గబగబా ఆ బందిపోటు ముఠావుండే చోటుకు బయలుదేరాం!

పార్వతి చాలా గాభరాపడుతోంది! చాలా త్వరగానడుస్తోంది!

ముంతాజ్ అయితే క్షణం క్షణం కళ్ళు తుడుచుకుంటూనే వుంది!

నిజంగా నా వేణుకి ఏదయినా ఆపద సంభవించిందేమో...?

(సశేషం)

పేకముక్కలు

(అయిదవ పేజీ తరువాయి)

రాజనర్తకి కాలు వినాయకుడి తొండంమీద పడుంది. నంది విగ్రహం మొండెం చిల్లుకూజాలోకి చొచ్చుకుపోయింది అక్కడ కూర్చున్నాడు మన అలెగ్జాండరు చక్రవర్తి కింకర్తవ్యం? యింటికి వుత్తరం వ్రాసి డబ్బు తెప్పించుకోవడం మంచిదా? ఇలాగే పస్తులు పండుకుంటూ ప్రయత్నించడం మంచిదా? ఇంటికి తిరిగి వెళ్ళిపోతే?

ఇంతవరకెప్పుడూ ఆకలిరుచిచూచెరగడేమో, కడుపులోంచి దుఃఖం ఎగదన్నుతోంది ఇంతలో, "భలే! యిదేవిటిక్కడకూర్చున్నావ్?" అన్నమాటలు వినిపించినై మాటలు వినిపించినవేపు చూచాడు. ఎవరో ఒక పడుచమ్మాయి, కనుబొమలెగరేస్తోంది, అతనివంక చూస్తూ చూస్తే, మార్వాడీ నృత్యంకోసం వేషం వేసుకు వెళ్తున్నట్టుంది

"సారీ!" అని యింగ్లీషులో అని, అక్కణ్ణుంచి వెళ్ళిపోవడానికి లేచాడు ఆనంద్

"భలే! యింకా బాగుంది. కాస్త కదురుకున్నానో లేదో, అప్పుడే పారిపోతున్నావా! యిట్లాగైతే యిక బ్రతికావన్నమాటే. కొత్తవాడివా?" అంటూ పకపకా నవ్వింది, రఫియా.

ఆనందూ నవ్వాడు, ఏడ్వలేక.

ఇద్దరూ ప్లాస్టిక్ ముక్కలమీద కూర్చున్నారు. రఫియా తాను ఫలానా అని చెప్పేసింది ఇవ్వాళి స్టూడియోలో డాన్సంటే వచ్చింది తల్లివున్నది అక్కగూడా వుందిగాని, చనిపోయింది పోతూపోతూ ఐదుగురు బిడ్డల్ని అప్పగించి వెళ్ళింది ఇప్పుడా ఐదుగుర్నీ తానే పెంచుతోంది ఇల్లు, ఇల్లేముందిలే, ఒక చిన్నకొంపభిండీబజారులో వుంది "నువ్వెక్కడుంటున్నావ్! ఏం చేస్తున్నావ్? ఇక్కడికెందుకొచ్చావ్?"

ఆనంద్ అంతా పూసగుచ్చినట్టు చెప్పాడు, చివరికి కంటతడిబెట్టాడు

"ఛీ, మగవాడివి కంటతడిబెడతావా? రా, మాయింటికెళ్దాం."

ఆనంద్ లేచాడు.

"లేడికి లేచిందే ప్రయాణమా? ఆగవయ్యా, యింకా షూటింగు పూర్తికాందే! షూటింగైపోయింతర్వాత అరున్నరకి కాస్సేపు కూర్చో వస్తా, షూటింగ్‌కి టైమైంది వస్తానూ!"

* * *

రఫియా యింట్లో వెలుతురు కంటే చీకటె యెక్కువ తల్లి వుంది. జీవితమే ఒక పెద్దగాథ. ఆవిడ ముహం మీద ఆ బాధలగాథలన్నీ ప్రస్ఫుటంగా కన్పిస్తాయి ఆనంద్ వంక పట్టీ పట్టనట్టు చూచింది చూచిందని చెప్పేందుకూ వీల్లేదు, చూడలేదనడానికీ వీల్లేదు ఆవిడ దృష్టిలో-యీ ప్రపంచంలో కొత్తాలేదు, పాతాలేదు ఒకరు పరాయీ కాదు, ఇంకొకరు స్నేహితులూ కాదు. ఒకరొచ్చారని సంతోషమూ లేదు, యింకొకరు వెళ్ళిపోయారని విచారమూలేదు కన్నీరు యింకి పోయింది చిరునవ్వులు మాసిపోయినై ఆవిడ చూపుల్లో జీవంలేదు. కనుపాపలు గోడగడియారం పెండ్యులమ్‌లా, వూరికే అటూ యిటూ, కదుల్తు వుంటై, జీవితంనుంచి మృత్యువు వైపుకీ మృత్యువు వైపునుంచి జీవితం వైపుకీ, ఆ కనులు చూస్తూంటే, ఆనంద్‌కి మనుషులమధ్య వున్నట్లనిపించలేదు, గోరిల దొడ్లో కెళ్ళినట్టుంది. శరీరమంతా గడ్డకట్టుకుపోయినట్లయింది శీతలం కమ్ముతోందనిపించింది

ఆనంద్‌ని చేయిపట్టుకుని లోపలికి తీసికెళ్ళింది రఫియా, "అదేవిటట్లా కొత్తపెళ్ళికూతురికిమల్లే సిగ్గుపడుతూ నుంచున్నావక్కడ? భలే! సంతోషించాంగానీ, వచ్చి కూర్చో నేల మీదే కూర్చో, మేమందరం కూర్చునేదీ, పండుకునేదీ నేలమీదేలే" అంటూ

రఫియా కెడగవలసిన పాత్రలు తీసుకుని, ముసలమ్మ పంపుదగ్గర కళ్ళింది. ముసలమ్మ జేగిరాలో బియ్యంపోసి, పొయ్యిమీద పెట్టింది ఆనంద్ కుర్చీ మీద కూర్చున్నాడు [illegible]దంతా వుల్లిపాయల పొట్టు. పిల్లల్లో ఒకడు ఆనంద్ దగ్గరకొచ్చి, "నువ్వు సినిమాల్లో పనిచేస్తావా?" అనడగాడు. "ఊఁ" అన్నాడు ఆనంద్.

ఆనంద్‌కి రాత్రినుంచీ తిండిలేదు పొయ్యిమీదున్న పాత్రవంక చూస్తూ కూర్చున్నాడు. ముసలమ్మ బంగాళా దుంపలు తరిగి అందులో పోసింది తర్వాత వుప్పూ, పసుపూ. మంచి ఘాటొచ్చింది నోరూరేవాసన ఆనంద్ పొట్టలో పేగులు, కూశనై. ఊరికే పొయ్యివంక చూస్తూ కూర్చున్నాడు. పిల్లలూ అంతే, అందరి కళ్లూ అపొయ్యి మీదేవున్నై ఆనంద్ గుటకలుమింగాడు కంఠ నాళం పైకీ కిందికీ కదిలింది. జీవితంనుంచి మృత్యువువేపుకు, మృత్యువు వైపునుంచి జీవితం వైపుకు

పొయ్యిమీది పాత్రలు యెవ్వరు దింపారో, ఎప్పుడు వడ్డించారో, ఎలా అంతా పళ్ళాలమీదికి ఎగబడ్డారో, యెలా ముద్దలు మింగేశారో అదంతా కన్నుమూసి తెరచేంతలోఖతమ్!

ఆనంద్‌కిగాని, ఆ పిల్లలగ్గాని ఆలోచనన్న మాటలేదు. ఆకలి, కడుపు దహించుకుపోయే ఆకలి, రాత్రిపూట నిద్రలో, రెక్కలు విప్పిన గబ్బిలంలా కళ్లూ, వళ్లూ వ్వేసిన ఆకలి. గబ్బిలం కడుపునిండింది, అంతా వళ్ళు మరచిపోయి, ఎక్కడివాళ్ళక్కడపండుకుని, నిద్రపోయారు క్రిందపడ్డ ఎంగిలంతా యేరి బయట పారేద్దామని కిటికీ దగ్గర కెళ్ళింది రఫియా బయట బజార్లో రంగురంగుల అట్టల కొత్తపుస్తకాలు కనిపించినై దుకాణాలముందు తాజా ద్రాక్షపండ్లు పేర్చి వున్నై బట్టల దుకాణాల్లోకి, ఖరీదైన బట్టలు కట్టుకున్న ఆడవాళ్ళు వచ్చి అంతకన్నా ఖరీదైన చీరలు బేరం చేస్తున్నారు. ఎదురుగావున్న రెస్టారెంట్ లోంచి పులావ్ మసాలా వాసన గుప్పుమని కొట్టోంది రఫియా నిట్టూర్చింది, బజార్లో పుస్తకాలూ, పత్రికలూ అమ్ముతున్నారు, తన యింట్లో అక్క పిల్లల కవి చదువుకునే ప్రాప్తిలేదు. అక్కడున్న ద్రాక్షపండ్లు పుల్లన! అమ్ముడయ్యే పట్టుచీరలు ప్రియం! పులావ్ వండేది, దూరానున్న హూటేల్లో! గట్టిగా యింకోసారి నిట్టూర్చి, మెల్లగా కిటికీ మూసి, తిరిగొచ్చి చాపమీద [illegible] వాల్చింది రఫియా చాపచల్లగా వుంది [illegible] షూటింగ్ కొచ్చిందేమో, వళ్ళంతా విరగ్గొట్టి నట్టుంది.

ఆనంద్ పక్కకి కొత్తిగిల్లాడు

"మా బావ, మా అక్కభర్తనీలాగే వచ్చాడీ బొంబే, హీరో అవుదామని. చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. బావని తలుచుకుంటూకుళ్ళికుళ్ళిఅక్క చనిపోయింది నువ్వింద [illegible] ఆ స్టుడియో బైట కూర్చును [illegible] మా బావ జ్ఞాపకమొచ్చాడు"

"ఎన్ని ఆశలు పెట్టుకొ- ఎన్ని కలలు కన్నాను" అ
ఆనంద్, విచారంగా.

"ఆశలూ, కోరికలూ అందవు ఎన్నో కష్టాలు
శ్రమ చెయ్యాలి కష్ట
మైతే, తిరిగి మీ అ
మీ వూరెళ్ళిపోవడం

"నేను వెళ్ళవలసి

"ఏంచేస్తావ్, మరి

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

వచ్చే వా

ఆనంద్ ఎక్స్ట్రాస్
యస్‌లో చేరి కార్డు తీసుకుని,
వద్ద కారు ఛార్జీకి డబ్బు పుచ్చు
నగరంలోకి వెళ్తాడు - రఫియా ఆన
రాకకోసంఎదురుచూచి నిద్రపోతుం
ఆనంద్ ఏమయ్యాడు? ఇంతకు
రఫియా పూర్వజీవిత మేమిటి?

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

నేటి ప్రపంచ

(రవ పేజీ తరువాయి)

లాంఛనమైన అధినేత
(Constitutional he
కేంద్ర మంత్రివర్గ
వ్యతిరేకంగా
వ్యవహరించకుండా
ఆయనను గట్టిగా అడుకోనిమాట వాస్తవమే అయినప్పటికీ, మంత్రివర్గ (రాష్ట్రపతి కాదు) పార్లమెంటుకు బాధ్యులు. కాబట్టి, ఆ బాధ్యత ననుసరించే అధికారా లుండాలి. అందువల్లర ష్ట్రపతి రాజ్యాంగానికి
మైన అధిపతి మాత్రమేగాని అస్వ
వ్యవహరించలేడు.

కాబట్టి భారతదేశాన్ని నేడు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో రాష్ట్రపతి ఇటువంటివివాదంలోకి దిగటం విచారకరం పైగా మన ఇరుగు పొరుగునవున్న దేశాలలో 'ప్రజాస్వామ్య ప్రయోగాలు విఫలమవుతున్నప్పుడు' ఈ విపరీత కోర్కెలకు స్వస్తిచెప్పి, ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంటు అభిప్రాయాన్ని గౌరవిస్తూ నడుచుకోవడం రాష్ట్రపతికీ, దేశానికి శ్రేయస్కరం.

డిసెంబరు 22 —ప్రసాద్

ప్రాంతీయ కమిటీ పట్ల ప్రభుత్వ అలక్ష్యం

అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 23

వివిధ సమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ కమిటీ చేసిన సిఫారసుల పట్ల ప్రభుత్వం ఏమీ లక్ష్యం చూపించడంలేదని కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడు విమర్శించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం చిన్నరకం, మధ్యరకం యిరిగేషన్ ప్రాజెక్టులకోసం ఒక్క పైసాకూడా ఖర్చు చేయలేదనీ, ప్రాంతీయకమిటీ ప్రస్తుతం ఉన్నదిశలో ఇటు తెలంగాణాకు కాని, అటు రాష్ట్రానికంతకు గాని ఏమీ ప్రయోజనం లేదనీ అన్నారు.

నేటి సాయంత్రం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ అచ్యుతరెడ్డి ఇలా అన్నారు:

"ప్రాంతీయ కమిటీ కార్యవిధానం [illegible]రించి మె నెలనుండి ప్రభుత్వానికి, కమిటీకి మధ్య విభేదాలు పొడసూపాయి. సబ్ కమిటీకి కావలసిన ప్రభుత్వ రికార్డులను వేటినైనాసరే చూపించవలసిందని అడగటానికి ప్రాంతీయ కమిటీకి ఖచ్చితమైన హక్కు ఉన్నది. అదేవిధంగా ఏ ఉద్యోగినైనాసరే కమిటీ పిలిచి ఏ విషయమైనా సరే అడగటానికి హక్కు ఉంది. ఈహక్కు లోగడనుండీ ఉన్నది. అమలు జరుగుతున్నది. కాని ఉద్యోగులు ప్రాంతీయ కమిటీ తమ్ము నిర్బంధించరాదని ఇటీవల హడావిడి మొదలుపెట్టారు. ప్రాంతీయ కమిటీ పనులకు అడ్డంకులు పెట్ట నారంభించారు.

సబ్ కమిటీ సమావేశాలకు మంత్రులైతే హాజరవుతారు కాని ఉద్యోగులు హాజరు కారని ప్రభుత్వం వివరించింది. రాష్ట్రపతిఉత్తర్వుప్రకారం ప్రాంతీయ కమిటీ తన కార్య విధానాన్ని, ఉపనిబంధనలకు తాను ఏర్పరచుకోవచ్చు. కాని ఈ క్లాజును మినహాయించవలసిందని కేంద్రప్రభుత్వం సూచించింది.

నేను ఈ విషయం కేంద్ర హోం శాఖామంత్రికి తెలియజేశాను. అయన దీనిని కేంద్ర న్యాయశాఖా మంత్రి పరిశీలనకు పంపారు. ఇంతవరకూ దీనిపై ఏమీ సమాధానంలేదు. మేము చెప్పిన దానిని కేంద్రం ఒప్పుకున్నట్టే మేము భావిస్తున్నాము.

న్యాయరీత్యా ఉన్నఅభ్యంతరాలు ఏమైనప్పటికీ పరస్పరం చర్చించుకవడంద్వారావిభేదాలుపరిష్కరించు [illegible]వచ్చునని ఆగస్టులో ముఖ్యమంత్రి [illegible]న్నారు. కాని ఈ విషయం చర్చించ [illegible] ముఖ్యమంత్రికి ఇంతవరకూ [illegible] చిక్కలేదు. శాసనసభకు [illegible]ప్రకారం అంతా ప్రాంతీయ [illegible]యిస్తామని అంగీకరిం[illegible] కాని చీఫ్ సెక్రటరీ ప్రాంతీయ [illegible]నికి వ్రాసిన ఒక లేఖలో [illegible] విరుద్ధంగా తెలిపారు. [illegible] రికార్డులనుగాని, ఉద్యోగులను [illegible]ాంతీయ సంఘానికి పంపబో[illegible] [illegible]న్నులో ఉంది. మంత్రులకు [illegible]గులకు ప్రాంతీయసంఘం [illegible]యకూడదని చీఫ్ సెక్ర[illegible] తెలిపారు. [illegible]లు ప్రాంతీయ కమి[illegible]కే రావడంలేదు. [illegible]తరెడ్డి తన ప్రకటనలో [illegible]లా అన్నారు:

[illegible] విభేదాలు ఎలా ప్రారంభ[illegible]మో చెప్పలేను. కాని, [illegible]్యూ.డి. కార్యదర్శిగావున్న ఐ. సి. [illegible]. ఉద్యోగి శ్రీ ప్రసాద్ ఒకప్పుడు కమిటీ సమావేశంలో తన్ను అవ[illegible]లని భావించారు. ఈ [illegible]యన చీఫ్ సెక్రటరీకి [illegible]రు. అప్పటినుండీ సబ్ [illegible]సమావేశాలకు పిలిపించినా [illegible]రావడంలేదు.

[illegible] నేను ముఖ్యమంత్రి, [illegible] శ్రీ కె. వి. రంగా[illegible]గార్లతో చర్చించా[illegible] కాని,ఈవిషయం చర్చించడానికి నాకు అవకాశ[illegible] [illegible]ండా ముఖ్యమంత్రితప్పించు[illegible]న్నారని నాకు తోస్తున్నది. [illegible] ముఖ్యమంత్రినుండి నాకు [illegible] వచ్చింది. నన్ను చూడడానికి [illegible] ప్రాంతీయ కమిటీ సమావేశానికి [illegible] రావడానికి కాని తనకు వీలు [illegible] రెండులో తెలియజేశారు."

ప్రభుత్వంతో సంప్రదించి కమిటీ సమావేశాలు జరుపుతున్నారా అని ప్రశ్నించగా శ్రీ అచ్యుతరెడ్డి ఇలా అన్నారు:

"నేను శ్రీ కె. వి. రంగారెడ్డితో సంప్రదించి ఒక నెలముందుగా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాను.

నిన్న ప్రాంతీయకమిటీ సమావేశం ముఖ్యమంత్రి, ఇతరమంత్రుల వైఖరిని గురించి చర్చించింది. వీరెవ్వరూ కమిటీ సమావేశాల్లో శ్రద్ధచూపటం [illegible]లేదని ఇంచుమించు అందరూ అభి[illegible]ప్రాయ పడ్డారు. తెలంగాణాకు [illegible]దిన మంత్రుల వైఖరికూడా ఇలాగే [illegible]ండడం శోచనీయం."

టాంకుల నిర్మాణ పథకాల పరిశీలన

పశ్చిమజర్మనీతో భారత ప్రతినిధివర్గం సంప్రదింపులు

బాన్, డిసెంబరు 23

ముప్పై ఆరు టన్నుల బరువుగల టాంకుల నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని పరిశీలించేందుకై భారత దేశం నుండి ఉన్నతాధికార ప్రతినిధి వర్గ మొకటి గతవారంలో ఇక్కడికి వచ్చి వెళ్ళింది.

తరువాత వీరు బ్రిటన్‌లో విక్కర్స్ కంపెనీవారు తయారుచేస్తున్న మధ్యరకం టాంకులను చూడటానికై బ్రిటన్‌కు వెళ్ళారు.

భారత ప్రతినిధివర్గం, టాంకులు తయారుచేసే కంపెనీతోనూ, పశ్చిమ జర్మనీ రక్షణశాఖవారితోనూ ప్రాథమిక చర్చలు జరిపారని బాన్‌లో భారత రాయబారి విలేకరులతో అన్నారు.

భారత ప్రతినిధులు బ్రిటిష్ జర్మన్ టాంకులను పరిశీలించి వాటి ఖరీదు మొదలగు వివరాలు తెలుసుకోవాలని వచ్చారు. ఇంతేకాక ఈ టాంకులను తామే తయారు చేయాలని కూడ భారత ప్రభుత్వ ఉద్దేశ్యం.

యూనిటీ ఫ్రంట్ భవిష్యత్ కార్యక్రమం

హైద్రాబాద్‌లో చర్చలు ప్రారంభం

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాదు, డిసెంబరు 23

ముఖ్యమంత్రిపై అభిశంసన తీర్మానం తేవాలని నిర్ణయించి, అసెంబ్లీ సమావేశం అనంతరం వారి వారి ఇళ్ళకు పోయిన యూనిటీ ఫ్రంటు నాయకులు మళ్ళీ హైద్రాబాదుకువచ్చి భవిష్యత్తుకార్యక్రమంపై చర్చలు ప్రారంభించారు.

వీరు దీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ పార్టీలో తమకు మెజారిటీ వున్నదనే అభిప్రాయానికివచ్చినట్లు కనపడుతున్నది.

వీరి ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూతమకుశాసనసభపార్టీలో మెజారిటీ వున్నదనీ, మంత్రివర్గం గ్రూపుకు బలమైన కేంద్రమని చెప్పబడే శ్రీకాకుళంలోనే పదిమంది కాంగ్రెసు శాసనసభ్యులు తమవైపు మొగ్గారనీ అన్నారు.

శాసనసభపార్టీ సమావేశం జరపాలని నోటీసు ఇవ్వడానికేకాక, తాము పెట్టే అభిశంసన తీర్మానం నెగ్గడానికి కూడా అవసరమయిన మెజారిటీ తమకున్నదనీ అన్నారు.

మొబుటూ సేనల్ని నిరాయుధం చేయాలి

సింహళ ఆర్థికమంత్రి ప్రకటన

కొలంబో, డిసెంబరు 23

కాంగో రిపబ్లిక్ భద్రతకు, ప్రధాని లుముంబా ప్రాణరక్షణకు మొబుటూ అనధికార సైన్యాన్ని తక్షణం నిరాయుధం చేయవలసిన అవసరం వుందని ఆర్థికమంత్రి ఫెలిక్స్ డైయస్ బండారనాయకే నేడు సింహళ ప్రతినిధుల సభలో అన్నారు.

ఆలస్యంగానైనప్పటికీ ప్రధాని లుముంబా ప్రాణాలను కాపాడాలంటే ఐరాస ప్రధాన కార్యదర్శిని పదవినుంచి తొలగించాలని సింహళం తక్షణం కోరుతుందా? అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా బండారనాయకే పైవిధంగా జవాబు చెప్పారు. ప్రధాన కార్యదర్శిని తొలగించడం లుముంబా ప్రాణరక్షణ లక్ష్యాన్ని సాధించదని అన్నారు.

ఐరాసకు ముగ్గురితో కార్యదర్శి వర్గాన్ని ఏర్పరచాలనే సోవియట్ ప్రతిపాదనను ప్రభుత్వం బలపరుస్తుందా అని ఒక సభ్యుడు ప్రశ్నించి నంతలోనే ప్రశ్నోత్తరాల కాలం ముగిసింది. అంచేత జవాబురాలేదు.

నాగాతిరుగుబాటుదార్లు మణిపూర్ ప్రాంతంలో ఒక స్త్రీని చంపారు.

◆ ◆ ◆

భావనగర్ దక్షిణాన 100 ఎకరాల మేరలో కాంగ్రెసు మహాసభకు సన్నాహాలు జరుగుతున్నాయి.

స్టాన్లీవిల్లీలో రక్షణ సన్నాహాలు

స్టాన్లీవిల్లీ, డిసెంబరు 22

ఓరియంటల్ రాష్ట్రంపై మొబుటూ సైన్యం దాడిజరుపనున్నట్లు సరిహద్దు రాష్ట్రమైన ఈక్వేటర్, కీవూల నుంచి వార్తలు చేరడంతో లుముంబా ప్రభుత్వం సర్వసేనాధిపతి జనరల్ లుండులా సాయుధ శకటాలను, విమాన వ్యతిరేక శతఘ్నులను సన్నద్ధం చేయవలసిందిగా నేడు ఆదేశించారు.

నగరమంతటా సంచలనం, ఆందోళన కన్పిస్తున్నాయి. ఇక్కడ వున్న సుమారు వేయిమంది యూరోపియన్లు ఒక పక్షం రోజులకు సరిపడ ఆహారపదార్థాల్ని కొనుక్కున్నారు.

ఒక రాష్ట్రంనుంచిమరొక రాష్ట్రానికి పెద్దఎత్తున సేనలు కదలకుండా నిరోధించమని తనకు ఉత్తర్వులు జారీ అయినాయని, ఓరియంటల్ రాష్ట్రంలోకి పెద్ద సంఖ్యలో సేనలు పంపడం మొబుటూకు ఎలా సాధ్యమో తనకు తెలియడం లేదని ఇథియోపియా సేనల కమాండర్ వాల్డ్ జోహన్స్ షిటా అన్నాడు. ఇక్కడి ఐరాస అధికారులు మొబుటూ దాడిప్రమాదంగూర్చి అంతగా పట్టించుకొనడం లేదు.

స్టాన్లీవిల్లీని విడిచి వెళ్ళడానికి పదిమంది యూరోపియన్లకు అధికారులు అనుమతి ఇచ్చారు.

రాజ్యసభ సభ్యులైన శ్రీ కె.పి. వర్మ ఎన్నిక చెల్లనేరదని భోపాల్ ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పుచెప్పి ఆ స్థానానికి శ్రీ ఎ. డి. మణి ఎన్నికైనట్లు ప్రకటించింది. శ్రీ ఎ. డి. మణి నేడు రాజ్యసభ సభ్యత్వ ప్రమాణస్వీకారం చేశారు.

స్టాన్లీ విల్లీకి చైనా, తూర్పు జర్మనీల సహాయం

స్టాన్లీవిల్లీ, డిసెంబరు 23

ఓరియంటల్ రాష్ట్రంపై మొబుటూ సేనల దాడికి వ్యతిరేకంగా రక్షణ సన్నాహాలు చేస్తున్న స్టాన్లీవిల్లీలోని కాంగో చట్టబద్ధ ప్రభుత్వానికి చైనా, తూర్పు జర్మనీలు సహాయం ఇస్తామని చెప్పినట్లు అధికారయుతంగా తెలుస్తున్నది.

భౌతిక సహాయాన్ని కోరడంకోసం అనేక ఆఫ్రికా–ఆసియా రాజ్యాలతో చట్టబద్ధ ప్రభుత్వం తాత్కాలిక ప్రధాని గిజెంగా గట్టి సంబంధాలు పెట్టుకొంటున్నారని ఈ వర్గాలు అన్నాయి.

బెర్నార్డ్ సలామూ నాయకత్వాన విదేశాల్లో పర్యటిస్తున్న ప్రతినిధివర్గం కాక మరి రెండు ప్రతినిధివర్గాలు మిత్రప్రభుత్వాల సహాయం కోరడం కోసం త్వరలో స్టాన్లీవిల్లీనుంచి బయలుదేరగలవని తెలుస్తున్నది.

ఇదివరకే సర్వసైనిక సమీకరణను ఆదేశించిన లుముంబా ప్రభుత్వ సర్వసైన్యాధిపతి జనరల్ లుండులా ఈలోగా పౌరులకు ఆయుధాలను సరఫరాచేయడం ప్రారంభించారు.

విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి స్థలం

హైద్రాబాద్‌కు తిరిగి పరిశీలక బృందం వస్తుందని వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 23

భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి స్థల పరిశీలన జరుపుతున్న కేంద్రప్రభుత్వ పరిశీలక బృందం జనవరి రెండవ వారంలో తిరిగి హైద్రాబాద్ రానున్నదని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

దేశంలో మరో రెండు భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలను నిర్మించడానికి కేంద్రం నిర్ణయించింది. అందులో ఒకటి దక్షిణాన నిర్మించతలపెట్టినందున కేంద్ర ప్రభుత్వం పరిశీలక బృందం లోగడ హైద్రాబాద్, మద్రాస్ ఇతర ప్రాంతాలను సందర్శించింది. ఈ బృందం లోగడ హైద్రాబాద్ వచ్చినప్పుడు నగరానికి 20 మైళ్ళలో ఉన్న లింగంపల్లి వెళ్లి చూసింది. కాని లింగంపల్లిలో కంటే ఇంకా సమతల ప్రదేశం అవసరమని ఈబృందం తెలియజేసింది. హైద్రాబాద్ నగరం చుట్టుపట్ల మరికొన్ని ప్రాంతాలను పరిశీలించడానికి ఇప్పుడీ బృందం వస్తోంది.

ఈ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి సుమారు రు. 50 కోట్లు అవుతుంది. పదివేలమందికి పని లభించుతుంది. ఫ్యాక్టరీదగ్గర సుమారు 50 వేల జనాభా కల్గిన పట్టణం ఏర్పడుతుంది.

కాంగోలో అంతర్యుద్ధ ప్రమాదం:

కసవూబూకు హామర్షెల్డ్ హెచ్చరిక

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 23

కాంగోలో అంతర్యుద్ధ ప్రమాదాన్నిగూర్చి గట్టిగా హెచ్చరిస్తూ హామర్షెల్డ్ పంపిన సందేశాన్ని అధ్యక్షుడు కసవూబూకు ఐరాస ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ నిన్న అందజేశారు.

ఐరాస సిబ్బందిపై కసవూబూ అధికార్లు విధించిన ఆంక్షలను ఆయన దృష్టికి తీసుకువస్తూ వాటిని వెంటనే ఉపసంహరించాలని ఆ సందేశంలో హామర్షెల్డ్ డిమాండు చేసినట్లు తెలుస్తున్నది.

ఆయన ప్రభుత్వానికి ఐరాస తోడ్పడి, సాంకేతిక సహాయ కార్యక్రమాలను అమలు చేయాలంటే కసవూబూ పూర్తిగా సహకరించాలని హామర్షెల్డు కోరారు.

స్టాన్లీవిల్లీలో నిర్బంధంలో ఉన్న పార్లమెంటు సభ్యుడు అల్ఫాన్సో సోంగోళాను పరీక్షించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ డాక్టరు, థిజ్విల్లీ జైలులో వున్న ప్రధాని లుముంబాను పరీక్షించడానికి అనుమతించాలని కూడా ఐరాస మొబుటూను కోరింది.

సోంగోళాను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సభ్యుడు ముందు పరీక్షించివస్తే తరువాత లుముంబాను పరీక్షించడానికి అనుమతిస్తానని మొబుటూ రెండువారాల క్రితం అన్నాడు.

ఐరాస కాంగో సామరస్య సంఘం సభ్యులు ముగ్గురు నేడు కసవూబూతో తొలి సమావేశం జరిపారు. సామరస్య సంఘం సభ్యులందరూ కాంగోకురావడానికి వీలయ్యే తేదీగూర్చి వారు చర్చించారు. సామరస్య సంఘంతో సహకరించవలసిందిగా వారు కాంగో అధికారులను కోరారు.

టెలివిజన్ ప్రసారాల బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23

టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేయడానికి సంబంధించిన టెలిగ్రాఫ్ నిబంధనల సవరణ బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది.

భారతదేశానికి రు. 6కోట్ల 60 లక్షల బ్రిటిష్ ఋణం

న్యూఢిల్లీ, డిసెంబరు 23

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఖర్చు పెట్టుకొనడానికి భారతదేశానికి బ్రిటన్ రు. 6 కోట్ల 60 లక్షల ఋణం ఇచ్చే ఒడంబడికపై నేడు సంతకాలు జరిగాయి. బ్రిటన్ తరఫున బ్రిటిషు హైకమీషనర్ సర్ పాల్ గోర్‌బూత్ భారతదేశం తరఫున ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా సంతకాలు చేశారు.

ఈ సంవత్సరం బ్రిటన్‌నుంచి దిగుమతి చేసుకొనే సరకులకు ఈ ఋణాన్ని ఉపయోగించుకోవచ్చు. 20సంవత్సరాలలో ఋణాన్ని చెల్లించివేయాలి.

ఆయూబ్ చే యుగోస్లావియా, పశ్చిమ జర్మనీల పర్యటన

రావల్‌పిండి, డిసెంబరు 22

పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ యుగోస్లావియా, పశ్చిమ జర్మనీలు పర్యటించడానికై జనవరి 12న బయలుదేరి వెళ్ళుతున్నారు.

పరిశ్రమల స్థాపనకు ఆంధ్రలో అవకాశాలు

సమాచార పత్ర ప్రచురణకు నిర్ణయం

హైద్రాబాద్, డిసెంబరు 23

రాష్ట్రంలో ఏయే పరిశ్రమలను నెలకొల్పడానికి వీలవుతుందో వివరంగా తెలిపే సమాచారపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రచురించనున్నది. ఈ సమాచారపత్రం పారిశ్రామికదారులకు, ఇతర ఉత్సాహపరులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ సమాచార పత్రంలో మన రాష్ట్రంలో లభించదగు ముడి సరకులతో ఏయే పరిశ్రమలను నెలకొల్ప వీలవుతుందో ఉంటుంది.

ఆంధ్రప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారితో మాట్లాడుతూ రాజమండ్రి పేపరుమిల్లు విస్తరణకార్యక్రమం 18 నెలల్లో పూర్తి అవుతుందన్నారు. దాదాపు రెండు కోట్ల రూపాయలు విలువచేసే యంత్రాలకోసం ఒక ఫ్రెంచి కంపెనీకి ఇప్పటికప్పుడే బేరం ఇవ్వడమైనదని అన్నారు. సనత్‌నగర్‌లో రష్యా సహాయంతో నెలకొల్పదలచిన మందుల ఫ్యాక్టరీ గురించి ప్రాథమిక నివేదిక రష్యానిపుణులనుండి రావడంతోనే నిర్మాణానికి ప్రాథమిక చర్యలను తీసుకుంటామని అన్నారు. ఈ ఫ్యాక్టరీకి దాదాపు రు 8 కోట్లు అవుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన నీటిసరఫరా కోసం తలపెట్టిన మంజీరా పథకాన్ని ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు.

బ్యాంకింగ్ సంస్థల కార్యకలాపాలఅదుపు

ఇంకా ఎక్కువ చేయవలసి రావచ్చునని శ్రీ నందా సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 23

బ్యాంకింగ్ సంస్థల కార్యకలాపాలను అదుపుచేయడానికి ఇంకా ఎక్కువ చర్యలను తీసుకొనే విషయం ఆలోచించవలసి ఉంటుందని ప్రణాళికా శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా పార్లమెంటరీ ప్రణాళిక పరిశీలకసంఘ సమావేశంలో సూచించారు.

తృతీయ ప్రణాళిక ముసాయిదాను చర్చించడానికి ఈ సంఘ సమావేశం జరిగింది.

"ఉత్పాదక కార్యక్రమాలకు బ్యాంకులు ఎక్కువగా ఉపయోగపడేటట్లు బ్యాంకు కార్యకలాపాలను నడిపించడమే ఈ విధంగా అదుపు చేయాలనడంలో ఉద్దేశ్యం. అంతేకాక బ్యాంకులు తమకున్న అవకాశాలను దుర్వినియోగ పరచడానికి, దోపిడీ సాగించడానికి వీలులేకుండాచూడాలి" అని శ్రీ నందా అన్నారు.

"బ్యాంకులను జాతీయం చేసే విషయంలో సభ్యులు వ్రాసిన అనేక ప్రశ్నలకు సమాధానంయిస్తూ బ్యాంకులను భౌతికంగా స్వాధీనపరచుకొన్నామా యాజమాన్యం ఎవరిది అని కాక అసలు బ్యాంకింగ్ విధానాన్ని సరిగా అదుపుచేయగలమా, లేదా అన్నది ప్రశ్న" అని శ్రీ నందా అన్నారు.

ఈవిషయంలో ప్రభుత్వం బ్యాంకు కార్యకలాపాలను, రిజర్వు బ్యాంకు అధికారాలను శ్రీ నందా ప్రస్తావించారు. అయితే అంతమాత్రంచేత బ్యాంకుల విషయంలో ఇక అదనంగా తీసుకోవలసిన చర్య ఏమీలేదని దీని అర్థంకాదు. అటువంటి చర్యలను తీసుకొనే విషయం ఆలోచించవలసిందే అని అన్నారు.

ధరలను అదుపులో వుంచడం అవసరమనీ, కనీసం అవి పెరుగకుండా నిలకడగావుండేలా చేయడం సాధ్యమనీ శ్రీ నందా అన్నారు.

వ్యవసాయేతర వృత్తులలోని వారి ఆదాయంపై పరిమితి విధించాలనేది కూడా ఆచరణ సాధ్యమేనన్నారు. ఈ విషయమై, ప్రత్యేకపన్నులు పెంచడానికిగల అవకాశాలను పరిశీలించాలన్నారు.

పన్నుల విషయమై ప్రస్తావిస్తూ బీద ప్రజలు కష్టాలపాలు కాకుండా చూడాలన్నారు.

ప్రణాళికా పెట్టుబడులను గురించి మాట్లాడుతూ, వాటిని తగ్గించే సమస్య లేదనీ, సాధ్యమయితే వాటిని పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.

లాభాలపై పన్ను విధించాలనే ప్రతిపాదనలపై ఇలా అన్నారు:

"ఇలా చేస్తే వచ్చే పరిణామాలను గురించి లోతుగా ఆలోచించాలి. లాభాలు వృధా కానీకూడదనేది వాస్తవం. దిగుమతులపై వచ్చే లాభాలలో కొంతభాగం ప్రభుత్వం రాబట్టడానికి వీలుంది. ఈ లాభాలు మరీ విపరీతంగావున్నాయి.—

తృతీయ ప్రణాళికా కాలంలో రైల్వేలనుండి ప్రణాళికకు 150 కోట్లు లభ్యం కావచ్చునన్నారు. తృతీయ ప్రణాళిక ముసాయిదాలో సోషలిస్టు తరహా సమాజస్థాపన అనే లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొనలేదని ప్రణాళికపై చర్చల్లో పాల్గొన్నవారిలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు. మొదటి రెండు ప్రణాళికల్లో సాధించిన కార్యాలను గురించి సరియైన అంచనా లేదనికూడా వీరన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

ఈ పదేళ్ళలో వివిధవర్గాల మధ్యావున్న ఆర్థిక వ్యత్యాసాలు తగ్గడానికి మారు హెచ్చాయి. అదేవిధంగా రాష్ట్రాల మధ్యగల వ్యత్యాసాలుకూడ పెరిగాయి. ప్రణాళికా పథకాల అమలువల్ల వచ్చే అదనపుఆదాయంలో చాలాభాగం వ్యాపార వర్గాలు, కంట్రాక్టర్లు, ఇతర దళారీల చేతుల్లోకే పోతున్నాయి.

ఖనిజాభివృద్ధి కార్పొరేషన్

రు. 50 లక్షల పెట్టుబడితో

హైద్రాబాదు, డిసెంబరు 23

రు. 50 లక్షల ప్రాథమిక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్‌ను త్వరలో ఏర్పరచనున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి తెలియజేశారు.

లఘుపరిశ్రమల కార్పొరేషన్‌ను కూడా రు.50 లక్షలపెట్టుబడితో ఏర్పరచదలచినట్లు వారు తెలియజేశారు.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న పరిశ్రమలలో పని చేయించడంద్వారా ఐ.ఎ.ఎస్. ఉద్యోగులకు కొందరికి పారిశ్రామిక సంస్థలు నడపటంలో తర్ఫీదు ఇవ్వదలచుకున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను క్రమక్రమంగా నెలకొల్పడం వలన ఈ పరిశ్రమలను నడపటానికి శిక్షణ పొందిన ఉద్యోగులు అవసరమని వీరు అన్నారు.

లావోస్ సమస్యపై జెనీవా ఒప్పందం దేశాలతో సభ

బ్రిటన్‌కు రష్యా ప్రతిపాదన

మాస్కో, డిసెంబరు 23

లావోస్ సమస్యను చర్చించడానికి 1954 జెనీవా సమావేశంలో పాల్గొన్న దేశాలతో ఒకసమావేశం ఏర్పర్చడంతో తోడ్పడవలసిందిగా బ్రిటన్‌ను రష్యా కోరిందని టాస్‌వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక కమీషన్ను పునరుద్ధరించాలని కూడా బ్రిటన్‌ను రష్యా కోరింది. ఈ ప్రతిపాదనలు పొందుపరచబడిన ఒక పత్రాన్ని సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి వాసిలీ కుజ్నెట్జోవ్ మాస్కోలోని బ్రిటిషు రాయబారికి నిన్న అందజేశారు.

కెనడా, పోలెండు సభ్యులుగా గల పై కమిషన్‌కు భారతదేశం అధ్యక్షత వహిస్తున్నది. 1958 వేసవికాలంలో ఈ కమిషన్ నిరవధికంగా వాయిదా పడింది.

భౌగోళిక సమగ్రతను ప్రశ్నించేవారికి శిక్ష

లోక్‌సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 23

భౌగోళిక సమగ్రతను ప్రశ్నించేవారికి శిక్ష విధించే బిల్లును నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 'క్రిమినల్ లా సవరణబిల్లు', అనే పేరుతోవున్న ఈ బిల్లు జమ్మూ - కాశ్మీర్ మినహా మిగిలిన దేశమంతటికీ వర్తిస్తుంది.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకె గయలో ఒకరోజు గడుపుతారు.

బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం తొలిదశ

1962 నాటికి పూర్తి అవుతుందని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 23

బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం నిర్మాణానికి సంబంధించిన వివరమైన నివేదికను సోవియట్ నిపుణులు ఈనెలాఖరుకు అందజేస్తారు. నిర్మాణ సామగ్రి సరఫరాకు, సాంకేతిక సహాయానికి సంబంధించిన కాంట్రాక్టులు సోవియట్ సంస్థలతో వచ్చే ఫిబ్రవరి నాటికి కుదుర్చుకొంటారు. ఈ సమాచారం లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల కాలంలో అందజేయబడింది.

1962 అక్టోబరు–డిసెంబరులనాటికి 10 లక్షల టన్నుల నూనెను శుద్ధిచేసే యంత్రం పనిప్రారంభిస్తుందని, 1963 ఏప్రిల్–జూన్‌లనాటికి మరొక 10 లక్షల టన్నుల నూనెను శుద్ధిచేసే యంత్రం పని ప్రారంభిస్తుందనీ ప్రభుత్వం తెలియజేసింది. 1963 అక్టోబరు–డిసెంబరులకల్లా కర్మాగారం 20 లక్షల టన్నుల నూనెను పూర్తిగా ఉత్పత్తి చేస్తుందని తెలియజేయబడింది.

మత సంస్థలు

కాంగ్రెస్‌పార్టీచే పరిశీలనా సంఘం నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

భారతదేశంలో కుల మత సంస్థలు పెరగడాన్ని పరిశీలించేందుకని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఏడుగురితో ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం దేశంలో భావైక్యతను సాధించడానికి మార్గాంతరాలను కనుగొంటుంది.

ఈ సంఘంలో డా॥ రామ్‌సుభాగ్ సింగ్, మహావీరత్యాగి, షా నవాజ్ ఖాన్, ఎ. ఎం. తరీఖ్, రామ్ సహాయ, గియానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్లు సభ్యులు.

దక్షిణ రొడీషియాలో ఉన్నత పదవులకు జాతిభేదం లేకుండా అందరూ అర్హులేనని ప్రభుత్వం ప్రకటించింది.

ప్రావిడెంటు నిధినుండి జీవితభీమా రుసుం

ప్రభుత్వోద్యోగులకు గల సౌకర్యం రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 23

ప్రావిడెంట్ నిధినుండి జీవితభీమా రుసుము కట్టే సౌకర్యాన్ని ప్రభుత్వోద్యోగులకు లేకుండా ఉపసంహరించుతూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ఈ నెల 7వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

పొదుపు ఎక్కువ ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ విధంగా చేసినట్లు శ్రీ మొరార్జీ అన్నారు.

ప్రావిడెంట్ నిధినుండి జీవిత భీమారుసుములు చెల్లించడానికి తీసుకోవలసిన లెక్కల మార్పిడి భారానికి తగిన ప్రయోజనం లభించదన్నారు.

శ్రీ తంగమణి (కమ్యూ): పారిశ్రామిక కార్మికులకు వర్తింపచేస్తున్న ఈ సౌకర్యం ప్రభుత్వోద్యోగులకు ఎందుకు తీసివేస్తున్నారు?

శ్రీ మొరార్జీ: ప్రభుత్వోద్యోగులకు, పారిశ్రామిక కార్మికులకు ఏమీ పోలికలేదు.

నాపే పట్టణం పాథెట్‌లావో వశం

బాంకాక్, డిసెంబరు 2

ఆగ్నేయ లావోస్‌లోని నా పట్టణాన్ని కమ్యూనిస్టు అనుకూల పాథెట్‌లావో బలాలు వశం చేసుకొన్నట్లు నేడిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఈ పట్టణాన్ని పునరాక్రమించుకొనడానికి విప్లవ ప్రతిఘాతుక సేనల నాయకుడు నోసవాన్ అదనపు బలాలను హుటాహుటిని తరలించినట్లు తెలుస్తున్నది.

వెలువడినవి!
విశాలాంధ్ర డైరీలు
పాకెట్ డైరీ 1.25 టేబుల్ డైరీ 2.50
(పోస్టేజి అదనం)
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర
చందా వివరములు
విడి ప్రతి 0.0-7 న. పై. ఆదివారం 0-13 న. పై.

	ఏజెంటు ద్వారా	పోస్టుద్వారా
సంవత్సరమునకు	28–00	30–00
ఆరు మాసములకు	14–00	15–00
మూడు మాసములకు	7–00	7–75
ఒక మాసమునకు	2–40	2–60

వెలువడింది!
ప్రపంచ కమ్యూనిస్టు, కార్మిక పార్టీల ప్రతినిధుల సమావేశ ప్రకటన
68 పేజీలు 0.40 న. పై.
(పోస్టేజి అదనం)
ప్రచురణ:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 2
పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాదు

రేడియో

సోమవారం, డిసెంబరు 26

శక 1882 పుష్య 5

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉదయం: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35 తిరుప్పావై ఎమ్. బాలమురళీకృష్ణ, 6-40 భక్తిరంజని (హై. కే.), 7-0 తె. వా; 7-15 హైదరాబాద్ ఎ వరె, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; మధ్యాహ్నము: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-0 లలిత సంగీతం, 1-50 తె. వా, సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 సంగీతోత్సవం (మ. కే.), 9-0 ఆం. వా, 9-15 ఆంధ్రదేశపు జానపదగేయాలు, 9-30 సంగీతోత్సవం (మ. కే), 11-0 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ [740 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్ అండాళ్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని, 7-0 తె. వా, 7-15 శాస్త్రీయ సంగీత్ అంగాదాన్ అప్పే; 7-30 షేక్ దావూద్: తబ్లా; 7-45 సంగీతశిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (హి. ప్ర.), 1-0 జె. అంజనేయులు. వీణ; 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె. వా, 2-0 శాస్త్రీయ సంగీత్ బడే గులాంఅలీఖాం, 2-10 ఉ. వా, 2-30 యంగ్ గార్డ్, సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 హిందీలో పిల్లల కార్యక్రమము 7-0 తె. వా, 7-30 సంగీతోత్సవం (మ. కే), 9-0 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 సంగీతోత్సవం (క. కే.), 11-0 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీ [6120 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్ అండాళ్ తిరుప్పావై కార్యక్రమ వివరణ.

30.86 మీ [9720 కిలోసై]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వరె, 2-0 జె. అంజనేయులు వీణ.

60.12 మీ [4990 కిలోసై]

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సంగీతోత్సవం (మ.కే), 9-15 ఆంధ్రదేశపు జానపద గేయాలు సమర్పణ: ఉపద్రష్ట కృష్ణమూర్తి, 9-30 హై. ఎ. వరె. 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

211.3 మీ [1420 కిలోసై]

ఉదయం: 6-55 సంకీర్తనం, 7-0 తె. వా, 7-15 వాద్యగోష్ఠి, 7-30 మద్రాసుఎవరె, 8-0 ఆం. వా.

211.3 మీ [1420 కిలోసై]

మధ్యాహ్నం. 12-0 కార్మికులకు (తమిళం), 1-0 కదంబం, 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం,

211.3 మీ [1420 కిలోసై]

సాయంత్రం. 5-30 పాశ్చాత్య సంగీతం; 5-55 స్థానిక ప్రకటనలు, (ఇంగ్లం); 6-0 ఆం. వా, 6-5 మ. ఎ. వరె; 6-15 కార్యక్రమ వివరణ [తమిళం], 6-20 సంగీతోత్సవం, 7-0 తె. వా; 7-15 సంగీతవాణి, 7-30 మద్రాస్ ఎ. వరె; 9-0 ఆం. వా, 9-15 గురుశిష్యులు (నాటిక) రచన [illegible] శాస్త్రి, 9-30 మద్రాసు ఎ వరె, 11-0 ప్రసార సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, డిసెంబరు 24

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం			
మేలిమి పొట్లా			185 0 0
మారు			184 8 0
వరహా			92 0 0
వెండి 100 తులములు			225 0 0
1 తులము			2 5 0
ధాన్యం			
24 నెంబరు			రు 31 0 0
వంకసన్నాలు			28 8 0
అక్కుళ్లు			28 0 0
కుసుమ (కొత్త)			28 0 0
బియ్యం			
24 నెంబరు			71 0 0
వంకసన్నాలు			68 0 0
17 నెంబరు			66 0 0
అక్కుళ్ళు (కొత్తవి)			54 0 0
కుసుమ			54 0 0
ఇతరాలు			
మినుములు 240 కి.			50 0 0
కందులు		38/-	40 0 0
నల్ల పెసలు [మాగాణి]			46 0 0
పచ్చ పెసలు 280		44/-	45 0 0
పచ్చ పెసలు (మెట్టవి)		46/-	47 0 0
శనగలు (దేశవాళీ)			51 8 0
,, (పంజాబు)			46 12 0
ధనియాలు (కొత్తవి) 26 కుంచాలు		40/-	42 0 0
ఉలవలు (కొత్తవి)			47 0 0
ఆముదాలు			52 8 0
పంచదార (ఉయ్యూరు)			118 2 6
కొబ్బరినూనె డబ్బా			46 8 0
వెల్లుల్లి	మణుగు	5 8 0	5 12 0
బెల్లం	,,	4 4 0	5 0 0
మిర్చి	,,	18/-	22 0 0
నీరుల్లి	,,	3 4 0	3 12 0
చింతపండు	,,	7 0 0	10 0 0
నువ్వులనూనె	,,		26 0 0
వేరుశనగపప్పు 177 కి			
[illegible]			30 8 0
కోరాడ			30 8 0
వేరుశనగ నూనె	మణుగు		22 14 0
నెయ్యి 160 తులాలు			25 8 0
కొబ్బరికాయలు 1000			170 0 0
పంచులు 100			154 0 0
[illegible]			146 8 0
తవుడు 2వ పట్టు			18 0 0
,, 3వ పట్టు			14 0 0
ఆస్ట్రేలియా గోధుమలు			37 8 0
దేశవాళీ గోధుమలు			31 0 0
కందిపప్పు		48 0 0	52 0 0
శనగపప్పు			49 0 0
మైదా (చిన్నకట్టు)			38 11 0

కాంగో సమస్యపై భారతదేశ వైఖరి

పునఃపరిశీలన జరగవచ్చునని కృష్ణమీనన్ ప్రకటన

న్యూయార్కు, డిసెంబరు 24

ఐరాస సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న భారతప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ శనివారం భారతదేశానికి బయల్దేరారు. ఆయన [illegible] విమానంపై లండన్ మీదుగా బయల్దేరారు.

కాంగోలో ఐరాస కార్యకలాపాల్లో భారతదేశం పాల్గొనడమనే విషయమై భారత ప్రభుత్వం పునః పరిశీలన జరపవచ్చునని ఆయన పత్రికలవారితో అన్నారు.

కాంగోలో భారతదేశం వుండడమా లేదా అన్నది సమస్య కాదని, కాంగోలో అసలు ఐరాస వుండడమా లేదా అన్నదే సమస్య అని ఆయన అన్నారు. కాంగోలోని ఐరాస కార్యకలాపాలపట్ల భారత ప్రభుత్వ పునఃపరిశీలన అనేది కాంగో పార్లమెంటును సమావేశపర్చే చర్యపైనా, రాజకీయ ఖైదీలను విడుదల చేసే సమస్యపైనా ఆధారపడివుంటుందన్నారు.

ద్వంద్వ పౌరసత్వ సంధి

ఇండోనేషియా - చైనాల మధ్య అంగీకారం

హాంకాంగ్, డిసెంబరు 24

చైనా-ఇండోనేషియా దేశాలమధ్య అయిదు సంవత్సరాలుగా వున్న ద్వంద్వ పౌరసత్వ సంధిని అమలుపర్చడానికై ఉభయదేశాలమధ్య కుదిరిన ఒప్పందాన్ని పెకింగ్‌లో ప్రకటించారు. ఈ సంధి నిన్నటినుండి అమలులోకి వచ్చిందని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ ఒప్పందం పత్రంలో ఇలా వుంది.

"తమ యిష్టప్రకారం తమ పౌరసత్వాన్ని ఎన్నుకునే విషయమై ప్రస్తుతం ద్వంద్వ పౌరసత్వంగల ప్రజలందరికీ వీలు కల్పించేందుకై అవసరమైన చర్యలు తీసుకొని అన్ని సౌకర్యాలూ కల్పించాలని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి."

1955 ఏప్రిల్‌లో కుదిరిన పౌరసత్వ ఒప్పందంలో, ఇండోనేషియాలోని చైనీయులు అటు ఇండోనేషియా పౌరసత్వాన్నిగాని లేదా చైనా పౌరసత్వాన్నిగాని రెంటిలో ఏదో ఒకదాన్ని ఎన్నుకోడానికి వీలు కల్పించారు.

గాని ఒక సంవత్సరకాలంగా ఇండోనేషియా ప్రభుత్వం ఇండోనేషియా గ్రామీణ ప్రాంతాలనుండి విదేశీయ వర్తకులను, ముఖ్యంగా చైనా వర్తకులను వెళ్ళగొట్టడంతో ఉభయ దేశాలమధ్య కొంతకాలంపాటు వివాదం చెలరేగింది. ఇప్పుడా వివాదం పరిష్కారమైంది.

కాస్టిక్ సోడా యంత్రాలు

బొంబాయి, డిసెంబరు 23

కాస్టిక్ సోడా పరిశ్రమను నిర్వహిస్తున్న పెట్టుబడిదారులు ఈ యంత్రాలను పూర్తిగా దిగుమతి చేసుకోకుండా వాటిలో కొన్ని భాగాలైనా దేశంలో తయారుచేసుకోవాలనీ, మిగతా భాగాలను మాత్రమే విదేశాలనుండి తెప్పించుకోవాలనీ పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా నేడు కాస్టిక్ సోడాపై గోష్ఠిని ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ గోష్ఠిలో కాస్టిక్ సోడా పరిశ్రమలో పనిచేస్తున్న సాంకేతిక నిపుణులూ, రసాయనిక ఇంజనీయర్లూ, పరిశ్రమకు సంబంధించిన యంత్రాలను మనదేశానికి దిగుమతిచేసే కంపెనీల ప్రతినిధులూ పాల్గొన్నారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు.

1958 లో మనదేశంలో 57,000 టన్నుల కాస్టిక్ సోడా ఉత్పత్తి అయింది. ఈ ఏడు ఇది లక్షటన్నులకు పెరుగుతుందని అంచనా. తృతీయ ప్రణాళికా కాలంలో మూడులక్షల టన్నులు ఉత్పత్తి చేయగలం. అప్పుడు విదేశ దిగుమతులపైన మనం ఆధారపడవలసిన పనిలేదు.

కాస్టిక్ సోడా పరిశ్రమ అభివృద్ధి వల్ల ఇతర పరిశ్రమలకేకాక అభివృద్ధి చెందడానికి అవకాశం కలిగింది.

ప్రస్తుతం కాస్టిక్ సోడా ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు 18. వచ్చేయేడాదిలోగా మరో 12 ఫ్యాక్టరీలు స్థాపించబడనున్నాయి. రోజుకు 50 టన్నుల సరకు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీని స్థాపించడానికి 125లక్షలరూపాయల యంత్రాలు అవసరం. ఈ యంత్రాలన్నీ దిగుమతి చేసుకొని మనకు కొరతగావున్న విదేశమారకం ఖర్చు చేయడంకన్నా కొన్ని భాగాలు దేశంలోనే తయారు చేయడం మంచిది.

అమెరికా ఋణం

ప్రైవేటు. ప్రభుత్వ రంగాలకు 24 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, డిసెంబరు 23

అమెరికావారి ఎగుమతి దిగుమతి బ్యాంకుద్వారా 24 కోట్ల రూపాయల అప్పు ఇవ్వడానికి అంగీకరించామని, దీనికి భారతదేశంలో ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో తృతీయ ప్రణాళికా కాలంలో వినియోగిస్తారని నేడు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ అప్పులను అమెరికానుండి పెద్ద పారిశ్రామిక యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి ఉపయోగిస్తారు. ప్రైవేట్ రంగంలో ఉపయోగించే భాగాన్ని చిన్న, మధ్యరకం వ్యాపారాలకు ఉపయోగిస్తారు.

1966 నుండి మొదలుపెట్టి 10 సంవత్సరాలలో ఈ అప్పులు తీర్చాలి.

భారత ప్రభుత్వానికి యీ బ్యాంకు ఇచ్చిన ఋణం ఇది రెండవది. మొదటిసారి 1958 లో ద్వితీయ ప్రణాళిక కోసం యీ బ్యాంకు 72 కోట్ల రూ. ఋణాన్ని మంజూరు చేసింది.

ఇంతేగాక భారత అంతర్జాతీయ విత్తసహాయ సంస్థ మరొక మూడు ప్రైవేటు సంస్థలకు యీ బ్యాంకు ఒక కోటి 96 లక్షల డాలర్లు అప్పు ఇవ్వడానికి అంగీకరించింది.

ఇప్పుడిచ్చిన యీ ఋణంతో ఇప్పటివరకు యీ బ్యాంకు భారతదేశానికి ఇచ్చిన మొత్తం అప్పు రూ. 1780 కోట్లు.

భారత ప్రభుత్వ కార్మిక విధానంపై విమర్శ

కలకత్తా, డిసెంబరు 24

భారత ప్రభుత్వం ఇటీవల అనుసరిస్తున్న కార్మికవిధానం భారతదేశంలో కార్మికవర్గవిద్వేషాన్ని రెచ్చగొట్టేదిగా తయారైందనీ, దాని ఫలితంగా "ప్రభుత్వానికి, దాని ఉద్యోగులకూ మధ్య అవిశ్వాసం ప్రబలిందనీ" హింద్ మజ్దూర్ సభ అధ్యక్షులు శ్రీ శిబనాథ్ సేన్, ఎం.ఎల్.ఎ. నేడిక్కడ చెప్పారు.

నాగానాయకునిపై కాల్పులు

లోక్‌సభలో ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 23

నాగానాయకుడు [illegible] ఇంఫాల్‌లో డిసెంబరు 19న [illegible] నాగా తిరుగుబాటుదార్లు కాల్పులు జరిపారని, అందువల్ల ఆయనకు కొద్దిపాటి గాయాలు తగిలాయని నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ చెప్పారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్త (కమ్యూ) [illegible] ఆ ప్రాంతంలో భారత సైన్యం, విదేశీ విలేకరులు కల్పిత విషయంపై 23 అడిగిన ప్రశ్నకు ప్రధాని జవాబిచ్చారు.

"అక్కడ కొద్దిపాటి ఘటనలు జరిగాయి, అయితే ఇప్పుడు యీ నాగా తిరుగుబాటుదార్లు విశేషంగా వున్న దిక్కుగా కూడా కాల్పులు జరిపే అవకాశం ఉన్నట్లు కనిపించడం లేదు. ఆ సంఘటనలో ఎవరో విద్యార్థి [illegible] ప్రభుత్వానికి కనుగొనడానికి వీలు లేదు" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ సందర్భంలో భారతదేశ సైన్యం [illegible] విదేశీ పత్రికల విలేకరులు ఆ ప్రాంతంలో పర్యటించడంవల్లనే లాభమేమిటని ప్రశ్నించగా, ఆ నాగా కొండ ప్రాంతాలకు విలేకరులు వెళ్ళడాన్ని తాను కోరడంలేదని, అందులో దాచవలసినదేమీ లేదని చెప్పారు.

"భారతప్రభుత్వం యీ ప్రాంతాలలోని విషయాలను దాచిపెడుతున్నదని కొన్ని దేశాలలో దుష్ప్రచారం జరుగుతున్నప్పటికీ, మనం యీ విలేకరులను అక్కడకు పోకుండా చేయలేదు [illegible] యీ ప్రాంతాలకు విలేకరులు వెళ్ళడానికి [illegible] అయితే వారికి మనం తగు సదుపాయాలు చేయలేని ప్రాంతాలకు మాత్రం వారు వెళ్ళలేరు" అని అన్నారు.

నెదర్లాండ్స్ మంత్రివర్గం రాజీనామా

హేగ్, డిసెంబర్ 23

నెదర్లాండ్స్ ప్రధాన మంత్రి డీక్వే నేడు అధికార ధర్మంగా తన రాజీనామా చేశారు.

ముక్కోటి ఆంధ్రులకు శుభసందేశం

బ్రహ్మాండమైన అఖిలభారత ఛాంపియన్‌షిప్ కుస్తీ పోటీలలో పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ గుంటూరునకు దేశములోని అన్ని రాష్ట్రములనుండి అద్వితీయమైన గొప్ప గొప్ప మల్లయోధులు వస్తున్నారు.

గుంటూరు - స్వరాజ్ మైదానంలో (మున్సిపల్ పార్కు)

1961, జనవరి 9 సోమవారం నుండి 1961, జనవరి 15 ఆదివారం వరకు వరుసగా ప్రతి దినమూ 7 రోజులు ఛాంపియన్‌షిప్ పోటీలు జరుపబడును.

ఇదివరలో మీరు చూచిన అంతర్జాతీయ ఫ్రీస్టయిల్ ప్రదర్శనపు కుస్తీలు లాంటివికావు - ఇప్పుడు ఈ కుస్తీలు చూచిన ప్రజలు భారతదేశ భీమబలులు- అకండ, జైరలుగానూ, కరీం బక్సు, కిషార్‌సింగ్, గులాం మొదలగు పేరెన్నికగన్న వస్తాదులు పోట్లాడిన రీతులను తిరిగి చూడగలుగు గొప్ప మహదవకాశము.

పంజాబ్, పాటియాలా, ఉత్తరప్రదేశ్, లక్నో, ఢిల్లీ, కొల్హాపూర్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, జబల్పూర్, బొంబాయి, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మదరాసు మరియు మన భారత సైనికదళము (మిలిటరీ) నుండి అద్వితీయమైన మల్లయోధులు దాదాపు 18 రాష్ట్రముల నుండి ఈ పోటీలలో పాల్గొనుచున్నారు

ఈ పోటీలలో గెలుపొందినవారిని ఇంగ్లండు, ఆఫ్ఘనిస్థాన్ పాకిస్తాన్, వగైరా తదితర దేశములనుండి రానున్న గొప్ప గొప్ప వస్తాదులతో ముఖ్యము మన గుంటూరు పట్టణమున యీ పోటీలలో ఛాంపియన్‌షిప్ పొందిన మల్లయోధులతో టెస్టు పోటీలు జరుపబడును టెస్టు పోటీలల్లో గెలుపొందిన భారతీయ మల్లయోధులు జపాన్ ముఖ్యపట్టణమైన టోకియోలో జరుపబడు 87 రాజ్యముల ప్రపంచ ఒలింపిక్ పోటీలకు పంపబడెదరు

ఈ పోటీ కుస్తీలన్నియూ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి సమక్షమున ప్రతిదినము మన గుంటూరు పట్టణమునందే జరుపబడును.

ఇటువంటి సదవకాశము పోగొట్టుకొనకండి.

VARIETYS

మొగుణ్ణి కొట్టి మొగసాల...

లావోస్ పరిస్థితిపై అమెరికా వైఖరి

వాషింగ్టన్, డిసెంబరు 23

లావోస్‌లోని పాథెట్ లావో దళాలకు ఆయుధాలను సప్లయి చేయడం ద్వారా ఇండో-చైనా సమస్యపై 1954లో జెనీవాలో కుదిరిన ఒప్పందాలను సోవియట్ ఉల్లంఘిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ నేడు ఆరోపించింది.

లావోస్ పరిస్థితిని చర్చించడానికి, సరికొత్త జెనీవా సభ జరగాలని సోవియట్ నేడు బ్రిటన్‌కు సూచిస్తూ వ్రాసిన లేఖను ప్రస్తావించి, 1954 నాటి జెనీవా సమావేశానికి ఉపాధ్యక్షులుగావున్న దేశం (రష్యా) లావోస్‌లో జోక్యం కల్పించుకొంటూ తాటస్థ్యంగా రావడం వింతగావుందని విదేశాంగశాఖ ఆరోపించింది.



సంపాదకవర్గం: [illegible] హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎ.కె.బి.కె, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్సు, విజయవాడ -2.